నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com
18వ వసంతంలోకి...




శుక్రవారం 10, జనవరి 2025 | 8 పేజీలు

**జగదభి రాముడు సీతమ్మ వారితో కలిసి, లక్ష్మణ సమేతంగా హంస వాహనంలో పావన గోదావరిలో విహరిస్తుంటే.. ఆహా ఏమి భాగ్యం అంటూ కనులారా వీక్షించి భక్తజనం తరించారు. భద్రగిరి సందడితో పులకించగా.... బాణాసంచా మెరుపులు, పండితుల వేద ఘోష నడుమ జల వివాహారం చేస్తున్న రామయ్య స్పర్శతో గోదారమ్మ కూడా భక్తితో ఉప్పొంగింది.. పాహి రామ చంద్ర ప్రభో అంటూ... దక్షిణ అయోధ్య క్షేత్రం తరించింది..**

హంస వాహనంలో సీతా లక్ష్మణ సమేతంగా భద్రాద్రి రామయ్య ఆ సీ నుడై గోదావరిలో వ్యవహరిస్తుంటే గౌతమి తల్లి పులకించింది.. కండ్లు మిర మిల్లు కొలిపే బాణాసంచా వెలుగులు ఒకవైపు రాశాధిరాజుగా హంస వాహనంలో కొలువుదీరిన వైకుంఠ రామయ్య కోటి వెలుగులను అందించిన క్షణాలను మరోవైపు భక్తులు ఆస్వాదిస్తూ భక్తి పరవశ్యంలో మునిగితేలారు. భక్తుల శ్రీరామ ఘోష,వేద పండితుల ఆశీర్వచనాలతో వైకుంఠ ఏకాదశి ఉత్సవాల్లో భాగంగా గురువారం తెప్పోత్సవం వైభవంగా సాగింది. గోదావరి తీరం భక్తి భావంతో ఉప్పొంగింది.గోదావరి తీరములో విహరింపజేసేందుకని శ్రీ సీతారామచంద్ర స్వామి వారిని రాజాధిరాజా వాహనంపై ఆలయం నుంచి ఊరేగింపుగా తీసుకు వెళుతుండగా...భక్తుల కోలాటం సాంస్కృతిక ప్రదర్శనతో జేజేలు పలికారు. హంస వాహనంపై వి హరించే ముందు స్వామి వారికి దేవస్థానం ఈవో రమాదేవి గుమ్మడికాయతో దిష్టి తీశారు.

## భక్తితో..

భద్రాచలం, సూర్య (మేజర్ న్యూస్)

# ఉప్పొంగిన భద్రాద్రి

- గోదావరిలో వేడుకగా రాములోరి తెప్పోత్సవం...
- జల విహారంతో పులకించిన గౌతమి తీరం...
- వీక్షించి తరించిన భక్త జనం..
- హంస వాహనంపై విహరించిన భద్రాద్రి రాముడు



వివరాలు 2లో..











### అక్యూ పంచర్.. కేరళ వైద్యం పేరిట
# రోగులకు బురిడీ

**ఆకస్మికంగా తనిఖీ చేసిన డిఎంహెచ్ఓ**

**ట్రంక్ రోడ్డులో క్లినిక్ సీజ్**

ఖమ్మం టౌన్, సూర్య న్యూస్ : జిల్లాలో నకిలీ వైద్యం పేరిట అక్యూ పంచుర్ అని, కేరళ వైద్యం అని, హెర్బల్ క్లినిక్ అని అర్హత లేని వారు రిజిస్ట్రేషన్ లేకుండా ఖమ్మం నగరంలో బోర్డులు పెట్టకుండా వైద్యం పేరిట పేద ప్రజల ఆరోగ్యంతో చెలగాటం ఆడుతున్నారని ప్రజలు వారి ఉచ్చులో పడి ప్రాణాలు కోల్పోతున్నారని జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ బి.కళావతి బాయి చెప్పారు. గురువారం ఖమ్మం ట్రంక్ రోడ్డు నందు గల అక్యూ పంక్చర్ క్లినిక్ ను ఆమె ఆకస్మికంగా తనిఖీ చేశారు. అక్కడ పని చేస్తున్న డాక్టర్ గా చెప్పబడుతున్న వై.నరేష్ కుమార్ అనే వ్యక్తికీ అర్హతలు లేవని, అతను ఎక్కడ రిజిస్ట్రేషన్ చేయలేదని, అతనికి వైద్యం చేయవచ్చని ఏ సర్టిఫికెట్ లేదని గ్రహించి అతనిని హెచ్చరించారు.

2లో



## ఏసీబీ వలలోఇల్లందు మైనార్టీ గురుకుల కళాశాల ప్రిన్సిపల్ కృష్ణ, అటెండర్ రామకృష్ణ

ఇల్లందు సూర్య (మేజర్ న్యూస్)- ఆశకు అంతులేదనడానికి ఇది ఒక చక్కని ఉదాహరణ. లక్షల రూపాయలను జీతం గా తీసుకుంటూ కూడా కేవలం రూ 2వేలకు కక్కుర్తి పడి ఏసీబీ వలలో చిక్కారు ఇద్దరు ప్రబుద్ధులు. ఇక వివరాల్లోకి వెళితే ఇల్లందు మైనారిటీ గురుకుల కళాశాలలో ప్రిన్సిపాల్ గా పనిచేస్తున్న కృష్ణ తన వద్ద అవుట్ సోర్సింగ్ తెలుగు అధ్యాపకురాలుగా పనిచేస్తున్న సంధ్యారాణి జీతం చేయడానికి తోలత రూ.10 వేలు లంచం అడగడం జరిగింది. అయితే అంత డబ్బు తన వద్ద లేదని ముందుగా రూ 2వేలు ఇస్తానని సంధ్యారాణి ఒప్పుకుంది. తనకు రావలసిన జీతం లో సగభాగం లంచంగా అడిగినందుకు ఆమె ఎంతో కుమిలిపోయింది. ఈ పరిస్థితుల్లో ఎవరో సలహా ఇవ్వగా తనకు జరుగుతున్న అన్యాయాన్ని గురించి ఏసీబీ అధికారులను ఆశ్రయించి విషయం చెప్పింది. అనంతరం పకడ్బందీగా వ్యూహం పన్నిన ఏసీబీ అధికారులు గురువారం కళాశాలకు చేరుకున్నారు. చెప్పిన విధంగానే సంధ్యారాణి ప్రిన్సిపల్ కృష్ణకు రూ 2వేలను ఇవ్వడానికి వెళ్లగా పక్కనే ఉన్న అటెండర్ రామకృష్ణ కు ఇవ్వమని చెప్పడంతో ఆమె ఇవ్వబోతుండగా ఏసీబీ అధికారులు రెడ్ హ్యాండెడ్ గా పట్టుకున్నారు. అనంతరం టీచర్ వద్ద రెండు వేలు తీసుకుంటూ పట్టుబడ్డ ప్రిన్సిపాల్, అటెండర్ ను డియస్పి రమేష్ బృందం అరెస్టు చేశారు.



2లో

# అధికారుల కనుసన్నల్లోనే ఇసుక అక్రమ రవాణా..?

**చీకటి పడితే చాలు వాగుల్లో పదుల సంఖ్యలో ఇసుక ట్రాక్టర్లు హవా**

**రెవెన్యూ కార్యాలయం, పోలీస్ స్టేషన్‌కు కూత వేటు దూరంలోనే ఇసుక దందా**

**వాగులో యథేచ్ఛగా పగులు కుప్పలు రాత్రులు రవాణా**

**చీకటి వ్యాపారానికి కొంతమంది అధికారులకు భారీగా ముడుపులు**

చంద్రుగొండ, సూర్య (మేజర్ న్యూస్)- భూగర్భ గనుల శాఖ అనుమతించిన ప్రాంతాల్లో మాత్రమే ఇసుక రీచ్‌లు తవ్వాలి. కానీ చంద్రుగొండ మండల పరిధిలో ఇసుక రీచ్ లేకున్నా కొన్ని నెలలుగా మండల కేంద్రానికి ఆనుకొని ఉన్న ఎదుల్ల వాగు నుంచి యథేచ్ఛగా తవ్వకాలు జరుపుతూ పదుల సంఖ్యలో ట్రాక్టర్లలో రాత్రి పగలు అక్రమ రవాణా సాగిస్తున్నారు. ఎదుళ్ళ వాగుకు కూత వేటు దూరంలో రెవిన్యూ కార్యాలయం పోలీస్ స్టేషన్ ఉన్నప్పటికీ అక్రమ ఇసుక తవ్వకాలు సాగుతున్నాయి. ఈ దందా కొన్ని నెలలుగా సాగుతున్నా అధికారులు ఏరోజు కూడా వాగు పరిసరాల్లోకి వెళ్లి దాడులు చేయలేదనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఈ ఇసుక దందాకు రాత్రుల సమయంలో కొంతమంది అధికారుల అండదండలు పుష్కలంగా ఉండటంతో రాత్రి సమయాల్లో వాగుల్లో పదుల సంఖ్యలో ట్రాక్టర్లు యదేచ్ఛగా ఇసుక దందా చేస్తూ లక్షలు గడిస్తున్నారు.

# భక్తితో..ఉప్పొంగిన భద్రాద్రి

మొదటి పేజీ తరువాయి



రామనామ సంకీర్తనలు భక్తుల కొలహాలం మధ్య స్వామి వారి తెప్పోత్సవం కనుల పండగ గా జరిగింది. ప్రత్యేక పూజలు అనంతరం సాయంత్రము 6 గంటలకు గోదావరి జలాల్లో స్వామివారి విహారం మొదలైనప్పటి నుంచి తెప్పోత్సవం పూర్తియ్యే అంత వరకు బాణాసంచా మోతలు జిగేల్ జిగేల్ మంటూ కాంతులు... హంస వాహనంపై విద్యుత్ వెలుగుల నడుమ స్వామి వారు ఐదుసార్లు గోదావరి నదిలో విహారించారు. ఈ సమయంలో నది తీరం రామ నామ జయ జయ ద్వా నాలతో మార్మోగింది....

## నేడే ఉత్తర ద్వార దర్శనం

శ్రీ సీతారామచంద్ర స్వామి వారు శుక్రవారం తెల్లవారు. ఝామున భక్తులకు ఉత్తర ద్వారంలో దర్శనమివ్వనున్నారు.. ఏడాదిలో ఒక్కసారి మాత్రమే స్వామి వారు ఇలా ఉత్తర ద్వారంలో భక్తులకు కనిపిస్తారు. ఆ మహత్తర దృశ్యాన్ని చూసేందుకు భక్తులు ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. వైకుంఠ ఏకాదశి రోజున ఉత్తర ద్వారంలో స్వామివారిని దర్శించుకున్న వారికి సకల పాపాలు తొలగిపోతాయనేది భక్తుల ప్రగాఢ నమ్మకం. పవిత్ర గోదావరి నదిలో గురువారం తెప్పోత్సవం వేడుకలను తి లకించిన భక్తులు భద్రాచలంలోని దేవస్థానంలో ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన వసతి గృహాల్లో బాస చేశారు. వేడుకను తిలకించేందుకు ఉత్తర ద్వారం ఎదురుగా ఉన్న నిధుల స్టేడియంలోనే పలువురు భక్తులు విషయాలు తీరారు..

## భక్తులకు మెరుగైన సౌకర్యాలు కలెక్టర్...

ముక్కోటి ఉత్సవాలకు వచ్చే భక్తులకు అన్ని రకాల సౌకర్యాలు కల్పించామని కలెక్టర్ జితేష్ వి పాటిల్ తెలిపారు.. తెప్పోత్సవం ప్రారంభానికి ముందు గోదావరి తీరంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ అన్ని శాఖల అధికారులు సమన్వయముతో పనిచేయడం తో నే తెప్పోత్సవం విజయవంతంగా జరిగిందన్నారు.. భారీ సంఖ్యలోవేల మంది భక్తులు వస్తారని అంచనాలతో అన్ని రకాల ఏర్పాట్లు చేసేమన్నారు.. గోదావరి తీరంలో తగిన సౌకర్యాలు కల్పించడం తో.. భక్తులు సౌలభ్యంగా వేడుకను వీక్షించారని తెలిపారు..

## గిరిజన సంస్కృతి సంప్రదాయాలకు ప్రాధాన్యత...

భద్రాద్రి పుణ్యక్షేత్రం లో జరిగిన ముక్కోటి ఏకాదశి తిలకించడానికి వచ్చిన భక్త జనం అల్లదంగా ఆనందంగా పర్యాటకులు గడిపేందుకు భద్రాచలం గోదావరి నది తీర%శీ% ముస్తాబయింది.గోదావరి నది తీరం వద్ద గుడారాలను గిరిజన సాంస్కృతి సంప్రదాయాలను గిరిజనుల వంటకాలను కరకట్ట ఏరియాలో విడిది గృహాలు సైతం ఏర్పాటు చేసి గిరిజనుల సంప్రదాయాలు ఉట్టిపడేలా స్టాల్స్ సైతం సుందరంగా ఏ ఓర్పాటు చేశారు. ముక్కోటి ఏకాదశిఅధ్యాయన ఉత్సవాల్లో భాగంగా ఏజెన్సీ గిరిజనుల సాంస్కృతిక, సంప్రదాయాలకు ప్రాధాన్యత కల్పించిన కలెక్టర్ జితేష్ వి పాటిల్ ను గిరిజన సంఘాలు అభినందన లు తెలిపారు.ఎదురు కర్రలతో రాత్రి వేల వెలుగు కోసం సోలార్ లైటింగ్ సౌకర్యాన్ని సైతం సిద్ధం చేశారు.. పర్యాటకులకు, మరుగుదొడ్లు స్నాన%శీ% గదులు సైతం చెక్కల రేకులతో ఏర్పాటు చేసి కలెక్టర్ మార్క్ చూపించారు.ఈ కార్యక్రమములో, గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిసతీమణి మాధురి,దేవాదాయ శాఖ కమిషనర్ శ్రీధర్ బాబు, జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్, జిల్లా ఎస్పీ రోహిత్ రాజ్, భద్రాచలం ఏఎస్పీ విక్రాంత్,భద్రాచలం ఆర్డీవో కే,దామోదర్ రావు,దేవస్థానం ఈవో రమాదేవి పలువురు పాల్గొన్నారు.

# అధికారుల కనుసన్నల్లోనే ఇసుక అక్రమ రవాణా..?

మొదటి పేజీ తరువాయి



దీంతో వీరి వ్యాపారం మూడు పూలు ఆరు కాయలు చందాగా కొనసాగుతుంది. ఇసుక ట్రాక్టర్ల యజమానులు కూడా ప్రతినెల సహకరిస్తున్న అధికారులకు భారీగానే ముడుపులు ముట్ట చెబుతున్నారని బహిరంగంగానే ఆరోపణలు వినిపిస్తున్నాయి. అప్పుడప్పుడు మైనింగ్ శాఖ అధికారులు వచ్చి దాడులు నిర్వహించి ట్రాక్టర్లను పట్టుకొని ఫైన్లు వేస్తున్నారు తప్ప మండలంలో ఉన్న అధికారులు మాత్రం తమకేమీ పట్టనట్లు వ్యవహరించడం పలు అనుమానాలకు తావు ఇస్తుంది.

## జరిమానాలకు భయపడని ఇసుక మాఫియా

ఇసుక అక్రమ రవాణా చేస్తున్న ట్రాక్టరును పట్టుకుంటే కేవలం రూ.10వేలు జరిమానా విధించి పట్టుకున్న ఇసుక లోడుతో సహా అధికారులు వదిలేస్తున్నారు. దీంతో ట్రాక్టరు ఇసుకను రూ.5వేలకు విక్రయించి రూ.5వేల జరిమానాతో మాఫియా బయట పడుతోంది. రెండవసారి పట్టుకుంటే రూ.20వేలు జరిమానా వేయడం అనేది ఒకటి అర మాత్రమే జరుగుతున్నాయి. మూడవ సారి ట్రాక్టర్‌ను సీజ్ చేసి డ్రైవరుపై కేసుపెట్టి కోర్టుకు పంపించకుండా మొదటి తప్పుగానే కేసులు కట్టడం కూడా పలు అనుమానాలకు తావిస్తోంది. రెవెన్యూ, పోలీస్ శాఖ అధికారులు ఎక్కడా ఇసుక అక్రమ రవాణాపై దాడులు చేపట్టడంగానీ, నియంత్రణ చర్యలు తీసుకోవడం లేదనే విమర్శలున్నాయి. కేవలం సివిల్ ఎస్ఈబీ అధికారులు మాత్రమే పట్టుకుంటున్నారు. దీంతో మండలంలో ఉన్న అధికారులకు అటువైపు కన్నీటి చూడకపోవడం తో వారికి ఏ స్థాయిలో ముడుపులు అందుతున్నాయో అర్థం చేసుకోవచ్చని ప్రజలు బహిరంగంగానే చర్చించుకుంటున్నారు. ఇప్పటికైనా జిల్లా ఉన్నతాధికారులు స్పందించి అక్రమ ఇసుక రవాణాను అడ్డుకట్ట వేసి ఇసుక అక్రమ రవాణాకు పాల్పడుతున్న వారిపై కేసులు నమోదు చేయాలని మండల ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

## అక్రమ రవాణాకు పాల్పడితే బైండోవర్ కేసులు నమోదు చేస్తాం : తహశీల్దార్ సంధ్యారాణి



చంద్రుగొండ మండలంలో ఎలాంటి ఇసుక రీచ్ లు లేవు అలాగే ప్రభుత్వ కట్టడాలకు కూడా ఇసుక తోలకాలకు అనుమతులు ఇవ్వడం లేదని తహశీల్దార్ సంధ్యారాణి వివరం ఇచ్చారు. ఒకవేళ ఎవరైనా అక్రమ ఇసుక రవాణా చేస్తే అట్టి వారిపై బైండోవర్ కేసు నమోదు చేయడంతో పాటు ట్రాక్టర్లను సీజ్ చేసి ఓనర్ పై, అలాగే డ్రైవర్ పై కూడా కేసులు నమోదు చేస్తాం. ఎవరైనా అక్రమ ఇసుకకు పాల్పడుతున్నట్లు సమాచారం తెలిస్తే వెంటనే రెవిన్యూ అధికారులకు సమాచారం ఇవ్వాలని కోరారు.

# అక్యూ పంచర్.. కేరళ వైద్యం పేరిట రోగులకు బురిడీ







మొదటి పేజీ తరువాయి

అక్కడ ఉన్న రోగులను పరిశీలించి ఎందుకు ఇక్కడకు వచ్చారు అని అడిగితే నరాలను నొక్కి చికిత్స చేస్తాడని చెపితే వచ్చాము అని తెలిపారు. ఇదే వైద్యంతో మడ్డి శ్రీనివాస్(53)సంవత్సరాల, పాతలింగాల కామేపల్లి మండలం లో వ్యక్తి చనిపోయాడని కంప్లైంట్ను సబ్ ఇన్స్పెక్టర్ కు ఇచ్చారని పేర్కొన్నారు. ఇతను తమిళనాడు రాష్ట్రంలో పుట్టి తెలంగాణ లో అనేక జిల్లాలో ప్రజలను మోసం చేస్తున్నట్టు గ్రహించి హెచ్చరించి స్థానిక పోలీస్ స్టేషన్ సబ్ ఇన్స్పెక్టర్ ను అతని పై క్రిమినల్ కేసు బుక్ చేయాలని కోరారు అనంతరం అట్టి క్లినిక్ ని సీజ్ చేయించారు. అలాగే ఎన్టీఆర్ సర్కిల్ లో గల కేరళ వైద్యం పేరిట ఉన్న క్లినిక్ ని తనిఖీ చేసి అర్హత, లేని వైద్యం చేస్తూ ప్రజల ఆరోగ్యం ఫణంగా పెట్టి దోచుకొంటున్నట్లు గ్రహించి సీజ్ చేయించారు. అనంతరం జిల్లా ఆసుపత్రి నందు గల ఎన్ సి డి క్లినిక్ సందర్శించి అసంక్రమణ వ్యాదుల చికిత్సల గురించి ఆరా తీశారు . ప్రభుత్వ ఆసుపత్రి కి నిరు పేదలు వస్తారని వారిని పరీక్షించి సరైన మందులు ఇచ్చి చికిత్సలు అందించాలని తెలిపారు. మందుల స్టోర్, ల్యాబ్ ను పరిశీలించి, కేటాయించిన స్టాఫ్ నర్సులు ఇక్కడే పని చేసే విదంగా చూడాలని సూపరింటెండెంట్ డాక్టర్ కిరణ్ తో డిఎంహెచ్ఓ చెప్పారు. అనంతరం సెంట్రల్ మెడిసిన్ స్టోర్ ను పరిశీలించి ఈ -ఔషది ఎప్పటికప్పుడు అప్ డేట్ జరగాలని ప్రతి ఆరోగ్య కేంద్రానికి సరిపడా మందులను ఎప్పటికప్పుడు తెలుసుకొని పంపించాలని, మనం ఇచ్చే మందులు పేద రోగులకు అందించి వారి ఆరోగ్య పరి రక్షణకు కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమాలలో డాక్టర్ చందు నాయక్, డాక్టర్ డి.రామారావు, డెమో సాంబశివ రెడ్డి, డీపీవో దుర్గ, సత్యనారాయణ పాల్గొన్నారు.

# బేటీ పడావో"కు ఆద్యురాలు ఫాతిమా షేక్

## ఉత్తమ ఉర్దూ టీచర్‌గా రుబీనాకు జ్ఞాపిక అందజేత

## జిల్లా మైనారిటీ అధ్యక్షులు ఎండి యాకూబ్ పాషా



**లక్ష్మీదేవిపల్లి,సూర్య(మేజర్ న్యూస్)-** కేంద్ర ప్రభుత్వం అమలుచేస్తున్న "బేటి పడావో బేటీ బచావో" పథకానికి ఆద్యురాలు ఫాతిమా షేక్ అని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మైనారిటీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు ఎండి. యాకూబ్ పాషా కొనియాడారు. భారతదేశపు మొట్టమొదటి ముస్లిం అధ్యాపకురాలైన ఫాతిమా షేక్ 194 జయంతిని పురస్కరించుకొని గురువారం లక్ష్మీదేవిపల్లి మండలంలో గల ప్రాథమిక ఉర్దూ పాఠశాల ఉపాధ్యాయురాలు ఎండి. రుబీనా బేగంను ఈ ఏడాది ఉత్తమ ఉపాధ్యాయురాలిగా ఎన్నుకుని ఘనంగా సన్మానించి, జ్ఞాపికను బహుకరించారు. ఈ సందర్భంగా ఎండి. యాకూబ్ పాషా మాట్లాడుతూ ఫాతిమా షేక్ టీచర్ ట్రైనింగ్ తీసుకొని గ్రామాలలోకి వెళ్ళి , బాలికలకు విద్యను అందించడానికి తల్లిదండ్రులకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించి కులమతాలకతీతంగా బాలికా విద్యను ప్రోత్సహించటం జరిగిందన్నారు. జ్యోతిబా పూలే, సావిత్రీబాయ్ పూలే దంపతులను సొంత కుటుంబం ఇంటి నుండి బహిష్కరించినప్పుడు ఫాతిమా షేక్ తన ఇంట్లో ఆశ్రయం కల్పించి, తన గృహాన్ని పాఠశాలగా తీర్చిదిద్ది పాఠాలు బోదించటమే కాకుండా, ఎందరో విద్యావంతులను తయారుచేశారన్నారు. బేటి పడావోకు ఆద్యురాలైన ఫాతిమా షేక్ చేసిన సేవలను మరుగున పడేసి, జ్యోతిభా పూలే, సావిత్రిబాయ్ పూలే దంపతులను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు గుర్తించి ఫాతిమా షేక్ ను విస్మరించడం విడ్డూరంగా ఉందన్నారు. ముస్లింలకు భారతదేశంలో ఆధునిక విద్య అందించడానికి పునాదులు వేసి, సంఘ సంస్కర్తగా ఫాతిమా షేక్ పని చేశారన్నారు. ఇప్పటికైనా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సావిత్రీబాయ్ పూలే జన్మదినాన్ని అధికారికంగా నిర్వహిస్తున్న విధంగానే ఫాతిమా షేక్ జన్మదినాన్ని కూడా అధికారికంగా ప్రభుత్వ, ప్రయివేట్ పాఠశాలలు, ప్రభుత్వ కార్యాలయాలలో నిర్వహించాలని కోరారు . ఈ కార్యక్రమంలో పాఠశాల జిల్లా మైనారిటీ నాయకులు హుస్సేన్ ఖాన్, సలీం, షకీల్, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# కేవస్ పి క్యాంపు కాలనీ లో అగ్ని మాపక మాక్ డ్రిల్



**పాల్వంచ,సూర్య (మేజర్ న్యూస్)-** పాల్వంచలో కేటీపీ ఎస్ -5, 6 దశలకు సంభందించిన కేవస్ పి క్యాంపు కాలనీ లో చీఫ్ ఇంజనీర్ ఎం. ప్రభాకర్ రావు ఆదేశాల మేరకు గురువారం అగ్ని మాపక మాక్ డ్రిల్ నిర్వహించారు. కేటీపీ ఎస్ 5,6 దశల డి ఈ సేఫ్టీ సమ్మయ్య పర్యవేక్షణలో నిర్వహించిన "ఫైర్ డ్రిల్" ను ఫైర్ ఆఫీసర్ యెడ్ల. శ్రీనివాసులు ఆధ్వర్యంలో వారి టీం లీడింగ్ ఫైర్ మెన్ లు, ఫైర్ టెండర్ డ్రైవర్ లు, ఫైర్ మెన్లు అగ్ని ప్రమాదాలు, నివారణ పరికరాల పనితీరు, ప్రమాదం జరిగినప్పుడు స్పందించే తీరును కాలనీ మహిళకు చక్కగా అవగాహన కల్పించారు.రాబోవు వేసవి కాలంలో అధిక టెంపరేచర్ ల కారణంగా అగ్ని ప్రమాదాలు జరిగే అవకాశం ఎక్కువ కావున ముఖ్యంగా గృహిణులు అప్రమత్తంగా ఉంటూ ఎల్ పిజి సిలిండర్, స్టవ్ వినియోగించే సమయంలో జరిగే ప్రమాదాల నివారణ పై అవగాహన కలిగించారు.ఈ కార్యక్రమంలో సేఫ్టీ ఏడి ఈ లు నాగయ్య, శేష సాయి, సేఫ్టీ ఏఈ లు నాగరాజు, మహేష్, సివిల్ ఏఈ మౌనిక, ఫైర్ సిబ్బంది, అలాగే కాలనీ వెల్ఫేర్ కమిటీ ప్రెసిడెంట్ రమాకాంత్, వెల్ఫేర్ ఆఫీసర్ భాగం. రాధా కృష్ణ, కాలనీ మహిళలు పాల్గొన్నారు.

# ఏఐటీయూసీ ఆధ్వర్యంలో ఇల్లందు జీఎం కార్యాలయం ముట్టడి







### కాంట్రాక్టు కార్మికుల సమస్యలను పరిష్కరించాలంటూ జీఎంకు వినతిపత్రం

**ఇల్లందు, సూర్య(మేజర్ న్యూస్)–** ఏఐటియుసి అనుబంధ సింగరేణి కాలరీస్ కాంట్రాక్టు వర్కర్స్ యునీయన్ ఆధ్వర్యంలో గురువారం నాడు స్థానిక జీఎం కార్యాలయం ముందు కార్మికులు ధర్నా నిర్వహించారు తొలుత సమస్యలతొ కూడిన వినతిపత్రం జనరల్ మేనేజర్ వీసం కృష్ణయ్య కు అందజేశారు. అనంతరం ధర్నా ఉద్దేశించి బ్రాంచ్ కార్యదర్శి యండి నజీర్ అహ్మద్ మాట్లాడుతూ సింగరేణి కాంట్రాక్ట్ కార్మికులకు జీవో నెంబర్ 22 ప్రకారం వేతనాలను పెంచాలని,ఈఎస్ఐ ను అమలు చేయాలని, సంక్రాంతి పండుగ నేపథ్యంలో తక్షణమే వేతనాలు చెల్లించాలని తదితర సమస్యల పరిష్కారించాలని గతంలో సమస్యల పరిష్కరం కొసం సింగరేణి యాజమాన్యం 2022లో నిరవధిక సమ్మె సందర్భంగా చేసుకున్న ఒప్పందంలోని పెండింగ్ అంశాలను తక్షణమే అమలు చేయాలని డిమాండ్ చేశారు. గత 6 నెలల నుండి ఈఎస్ఐ కి చెల్లించవలసిన డబ్బులను తక్షణమే జమ చేసి కాంట్రాక్ట్ కార్మికులందరికీ ఈఎస్ఐ కార్డులను ఇవ్వాలని,కాంట్రాక్ట్ కార్మికులందరికీ సీఎంపిఎఫ్ పాస్ పుస్తకాలు ఇవ్వాలని, సంక్రాంతి పండగ సమీపిస్తున్న నేపథ్యంలో తక్షణమే వేతనాలను చెల్లించాలని డిమాండ్ చేశారు.కాంట్రాక్ట్ కార్మికులు చేస్తున్న పని ఆధారంగా స్కిల్డ్, సెమిస్కిల్డ్, హైలీ స్కిల్డ్ వేతనాలను చెల్లించాలని తదితర సమస్యల వారు డిమాండ్ చేసారు.ఈ కార్యక్రమంలో ఎఐటియుసి డివిజన్ అధ్యక్షులు జంగంపల్లి మోజెస్,ఎం.శ్రీనివాస్,పండు, లక్ష్మణ్, రాజలింగం, భావ్ సింగ్, తరుణ్, సురేష్, జగన్, ప్రణయ్,రాము, భువనేష్, సర్వయ్య, రవి, నీల ప్రసాద్ ,రాజ్ కుమార్ ,సుధీర్ ,గంగా, జమున, లీలావతి, కనకతార, ఎల్లమ్మ, సైదా తదితరులు పాల్గొన్నారు.

# పేద వృద్ధులకు దుప్పట్ల పంపిణీ



**ఇల్లందు, సూర్య (మేజర్న్యూస్)–** చలికి తట్టుకోలేక ఇబ్బందులు పడుతున్న పేద వృద్ధులకు ఇల్లందు నియోజకవర్గం లోని బొమ్మనపల్లి గ్రామ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో దుప్పట్ల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం గిరిజన ఉపాధ్యాయ సంఘం రాష్ట్ర కార్యదర్శి వీ. హతిరామ్ నాయక్ మాట్లాడుతూ, గ్రామంలో ని పేదలకు ఎలాంటి ఇబ్బందులు ఎదురైన అసోసియేషన్ ద్వారా వారికి చేయూతనందిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో వెల్ఫేర్ అసోసియేషన్ జిల్లా ప్రధాన కార్యదర్శి బి రమేష్ బాబు, గ్రామ సంక్షేమ సంఘం నాయకులు జి.రవి, వి ప్రభాకర్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# కే.ఎల్.ఆర్ ఇంజనీరింగ్ కళాశాలకు అటానమస్ హెూదా గుర్తిపు



**పాల్వంచ,సూర్య (మేజర్ న్యూస్ )** – పాల్వంచలోగల కె.ఎల్. ఆర్ ఇంజనీరింగ్ కళాశాలకు యూనివర్సిటీ గ్రాంట్స్ కమీషన్ అటానమస్ హెూదా గుర్తింపును రాబోయ ఐదు విద్యా సంవత్సరములకు ప్రధానం చేసినట్లు గా ఛైర్ పర్సన్ కాటి రెడ్డి నాగమణి తెలియజేశారు. ఉమ్మడి ఖమ్మం జిల్లాలో ఆటానమస్ హెూదా, నషనల్ బోర్డ్ ఆఫ్ అక్రిడిటేషన్ (ఎన్ఈఏ ) పొందిన ఏకైక విద్యాసంస్థ అని తెలియచేయుటకు, బహుళజాతి కంపెనీలలో ఉద్యోగావకాశాలు పొందటానికి, దానికి అనుయామాలమైన సిలబస్ బోధించడానికి, ఈ ఆటానమస్ 'హెూదా ఎంతో ఉపయోగకరమని, ఈ గుర్తింపు కె.ఎల్.ఆర్ విద్యా సంస్థలకు ఒక మైలు రాయి అని, విద్యాదాత స్వర్గీయ డా. కె.లక్ష్మారెడ్డి కి నిజమైన నివాళి అని అయన కుమారుడు డైరెక్టర్ కె సిద్ధార్థ రెడ్డి అన్నారు. ఈ గుర్తింపు పొందడంలో అధ్యాపక బృందం కృషిని కొనియాడుతూ విద్యారులకు, తల్లిదండ్రులకు ప్రిన్సిపాల్ డా. కె. రాజేంద్ర ప్రసాద్ ధన్య వాదాలు తెలిపారు.ఈ విజయోత్సవంలో డైరెక్టర్లు, హెచ్. ఓ.డి లు, అధ్యాసకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# సింగరేణి జిఎం ఆఫీస్ ముందు ధర్నా నిర్వహించిన సోలార్ కార్మికులు






**ఇల్లందు టౌన్,సూర్య (మేజర్ న్యూస్)–** స్థానిక ఇల్లందు సోలార్ ప్లాంట్ లో పనిచేస్తున్న కార్మికులకు కనీస వేతనాలు చట్టబద్ధ హక్కులు కల్పించాలని కోరుతూ గురువారం సీఐటీయూ, టియుసీఐ సంఘాల ఆధ్వర్యంలో సోలార్ పవర్ ప్లాంట్ కార్మికులు సింగరేణి జిఎం కార్యాలయం ఎదుట రెండు గంటల పాటు ధర్నా నిర్వహించారు. అనంతరం రెండు సంఘాల ఆధ్వర్యంలో ప్రతినిధులు సింగరేణి జిఎం వీసం కృష్ణయ్యకు కి వినతి పత్రం అంద చేశారు. ఈ సందర్భంగా సింగరేణి కాంట్రాక్ట్ కార్మిక సంఘం సిఐటియు రాష్ట్ర కార్యదర్శి బి మధు, జిల్లా నాయకులు అబ్దుల్ నబీ, టి యు సి ఐ అనుబంధ సంఘ రాష్ట్ర అధ్యక్షులు షేక్ యాకోబు షావలి మండల వెంకటేశ్వర్లు సింగరేణి డీజీఎం పర్సనల్ మోహన్ రావు బిహెచ్ఇఎల్ సూపర్వైజర్ క్రాంతి మధ్య చర్చలు జరిగాయి. ఈ చర్చల్లో సోలార్ కార్మిక సంఘ ప్రతినిధులు మాట్లాడుతూ సింగరేణి యాజమాన్యం ఎంతో ప్రతిష్టాత్మకంగా సోలార్ పవర్ ప్లాంట్లను నిర్మాణం చేసిందని, ఈ సోలార్ ప్లాంట్ లో పనిచేస్తున్న కార్మికులకు కనీస వేతనాలు, చట్టబద్ధహక్కులు అమలు చేయకుండా రాష్ట్ర ప్రభుత్వ పరిధిలో ఉన్న ఫ్యాక్టరీల చట్టాన్ని అమలుచేయడాన్ని నిరసిస్తూ గురువారం ఇల్లందు జిఎం కార్యాలయం ముందు ధర్నా నిర్వహించినట్లు వారు తెలిపారు. సోలార్ కార్మికులకు సింగరేణిలో కాంట్రాక్టు కార్మికులకు ఇస్తున్న వేతన జీవో ప్రకారం సోలార్ కార్మికులకు ఇవ్వాలని యూనియన్ నాయకులు డిమాండ్ చేశారు, లాభాలలో వాటా స్పెషల్ ఇన్సెంటివ్ రూ 5వేలు సోలార్ కార్మికులకు ఇవ్వాలన్నారు. సెక్యూరిటీ గార్డులకు మూడు షిఫ్టుల డ్యూటీ కేటాయించాలన్నారు. సోలార్లో మల్టీపర్పస్ విధానాన్ని రద్దుచేసి క్యాటగిరి వారిగా పనులు కేటాయించాలన్నారు. సోలార్ ప్లాంట్ లో మ్యాన్ పవర్ తగ్గటం వలన దొంగతనాలు జరుగుతున్నాయని దానికి తగ్గట్టుగా సెక్యూరిటీ గార్డుల సంఖ్య పెంచాలని కోరారు. 2023,2024 సంవత్సరానికి సంబంధించి బోనస్ ఇవ్వాలని కోరగా పర్సనల్ మేనేజర్ మోహన్ రావు గతంలో ఉన్న కాంట్రాక్టర్ ను రద్దుచేసి కొత్తగా సెంట్రల్ జీవో అమలు తదితర హక్కులు అమలు చేసే విధంగా టెండర్ కోడ్లో పెట్టి టెండర్ పిలవాలని బిహెచ్ఇఎల్ సూపర్వైజర్ కి తెలిపారు. దీంతో సోలార్ సూపర్వైజర్ స్పందిస్తూ ఈ విషయం కార్పొరేట్ పై అధికారుల చేతిలోఉన్నందున కొంత సమయం ఇవ్వాలని కోరడం వలన ధర్నా విరమించడం జరిగిందని యూనియన్ నాయకులు తెలిపారు.ఈ కార్యక్రమంలో సోలార్ యూనియన్ ఇరుసంఘాల కార్మిక నాయకులు, సిఐటియు జిల్లా నాయకులు తాళ్లూరి కృష్ణ, సంజీవ్ రామకృష్ణ, ప్రేమ్ సింగ్, రాజు, శ్యాం బాబు, దల్సింగ్, గనేశ్, బాలు తదితరులు పాల్గొన్నారు.

# చిలకలగండి హుండీ ఆదాయం లెక్కింపు



**అశ్వారావుపేట, సూర్య, (మేజర్న్యూస్)–** మండల పరిధిలోని వినాయకపురంలో వేంచేసి ఉన్న శ్రీ చిలకలగండి ముత్యాలమ్మ అమ్మవారి ఆలయంలో గురువారం హుండీ ఆదాయాన్ని లెక్కించడం జరిగింది. దేవాదాయ ధర్మాదాయ శాఖ కొత్తగూడెం డివిజన్ పరిశీలకులు పి బెయిల్సింగ్ పర్యవేక్షణలో ఆలయానికి ది.23.09.2024 నుండి ది.09.01.2025 వరకూ భక్తులు నుండి ఆలయానికి కానుకల రూపంలో వచ్చిన ఆదాయాన్ని లెక్కించారు. కాగా హుండీ ఆదాయం రూ.1,81,558లు వచ్చినట్లు పరిశీలకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ మేనేజర్ బి సూర్య ప్రకాష్రావు, దేవాలయ చైర్మన్ ఎన్ శ్రీనివాసరావు, కమిటి సభ్యులు ఇళ్ళ నాగేంద్ర, ఇళ్ళ నిర్మల, గ్రామ పెద్దలు, అర్చక సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# కూనంనేని చిత్రపటానికి పాలాభిషేకం

### 'కార్పొరేషన్' ఏర్పాటుతో నియోజకవర్గం అభివృద్ధి సాధిస్తుంది : పల్లపోతు సాయి

**కొత్తగూడెంఅర్బన్,సూర్య (మేజర్న్యూస్)–** పాల్వంచ, కొత్తగూడెం పట్టణాలు, సుజాతనగర్ మండలంలోని ఏడు గ్రామపంచాయ తీలతో కార్పొరేషన్ ఏర్పాటులో ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు కృషిని ప్రతి ఒక్కరు అభినందించాల్సిందేనని, కార్పొరేషన్ ఏర్పాటుతో అభివృద్ధిలో తడబడుతున్న కొత్తగూడెం ప్రాంతం మరింత అభివృద్ధి సాదిస్తుందని యునైటెడ్ మర్చంట్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి పల్లపోతు సాయి అన్నారు. గురువారం పట్టణంలోని పెద్దబజారులో మర్చంట్ అసోసియేషన్, ఏఐటీయూసీ అనుబంధ హమాలీ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో కూనంనేని సాంబశివరావు చిత్ర పటానికి పాలాభిషేకం చేసి అభినందనలు తెలిపారు.ఈ సందర్బంగా సాయి మాట్లాడుతూ కార్పొరేషన్ ఏర్పాటు కొత్తగూడెం ప్రాంత ప్రజలకు, వ్యాపారులకు ఊహించని కానుకని, అభివృద్ధి కాముకుడు కూనంనేని ముందుగాని అలోచించి కార్పొరేషన్ సాధించిపెట్టాడని తెలిపారు. అనతికాలంలో కొత్తగూడెం ప్రాంతం నగరాలకు ధీటుగా అభివృద్ధి



సాదిస్తుందని ధీమా వ్యక్తం చేశారు. త్వరలో విమానాశ్రయం, హరిత హెటల్ అందుబాటులోకి రానున్నాయని ఇది మరింత అభివృద్ధికి దోహదపడుతుందని తెలిపారు. కార్యక్రమంలో చారుగుండ్ల మురళి, ప్రేమ్ కుమార్ కాండేల్వాల్, దామోదర్ దాస్ అతసీనియా, మనీష్ అగ్రవాల్, పల్లపోతు శ్రీనివాస్, కాపుగంటి శ్రీనివాస్, పోరెడ్డి శ్రీనివాసరెడ్డి, తరాల రాజు, మొగలి తదితరులు పాల్గొన్నారు.

# ద్విచక్ర వాహనం అతివేగంతో నియంత్రణ కోల్పోయి ప్రమాదం

### ఇద్దరు యువకులకు గాయాలు

### 108 ద్వారా కొత్తగూడెం ఆస్పత్రికి తరలింపు



**జూలూరుపాడు, సూర్య(మేజర్ న్యూస్) –** మండలంలోని పడమట నరసాపురం డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల సమీపంలో గురువారం రోడ్డు ప్రమాదం సంభవించింది. ఈ ప్రమాదంలో ఇద్దరు యువకులకు తీవ్ర గాయాలయ్యాయి. ప్రమాద ఘటనలో ఖమ్మం జిల్లా పందిళ్ళపల్లికి చెందిన గఫూర్ కుడి చేయి విరిగింది. కుసుమంచి కి చెందిన తరుణ్ కు ముఖంపై గాయమైంది. గాయపడిన యువకులు,స్థానికులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. ఖమ్మం జిల్లా కుసుమంచి మండలానికి చెందిన తాము కొత్తగూడెంలో డిప్లమా పరీక్ష రాస్తేందుకు ద్విచక్ర వాహనంపై వస్తున్నామని, ముందు వెళ్లే వాహనాన్ని ఓవర్ టేక్ చేసె క్రమంలో అదుపుతప్పి పడిపోయామని తెలిపారు. ప్రమాదం సంభవించిన వెంటనే స్థానిక నరసాపురం గ్రామానికి చెందిన యువకులు స్పందించి 108 కు సమాచారం అందించి గాయపడిన వ్యక్తులను జూలూరుపాడు ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకువచ్చామని తెలిపారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యులు డాక్టర్ వెంకటేశ్వర్లు ప్రథమ చికిత్స చేసి మెరుగైన వైద్యం కోసం కొత్తగూడెం వెళ్లాలని సూచించారు. మెరుగైన వైద్యం కోసం గాయపడిన యువకులను 108 అంబులెన్స్ ద్వారా కొత్తగూడెం ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. పోలీసులు గాయపడిన యువకుల వివరాలను నమోదు చేసుకున్నారు.

## అయ్యప్పల ఇరుముడి కార్యక్రమానికి హాజరైన హతిరామ్ నాయక్



**ఇల్లందు, సూర్య (మేజర్ న్యూస్)–** టేకులపల్లి మండలంలోని సేవాలల్ మహారాజ్ మేరమ్మ తల్లి గుడి దగ్గర అయ్యప్ప స్వాముల ఇరుముడి కార్యక్రమం గురు స్వామి గుండా నరసింహారావు ఆధ్వర్యంలో గురువారం జరిగింది. ఈ కార్యక్రమంలో గిరిజన ఉద్యోగుల సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు టీఎస్ టీటీఎఫ్ రాష్ట్ర సహ అధ్యక్షులు వీ.హాథిరామ్ నాయక్ హాజరై ఇరుముడి కార్యక్రమం లో పాల్గొని, అయ్యప్ప స్వాముల ఆశీర్వాదం పొందడం జరిగింది. అనంతరం ఆయన అయ్యప్ప స్వాములను పూల మాలలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో సేవలల్ గుడి సాధువు బానోత్ గణేష్, రాంజీ స్వామి రమణ స్వామి గుగులత్ చందర్ సార్, స్వాతి, పార్వతీ తదితరులు పాల్గొన్నారు.

## మండలంలోని పలు కార్యక్రమాలలో పాల్గొన్న మాజీ ఎంఎల్ ఏ మెచ్చా నాగేశ్వరరావు



**దమ్మపేట, సూర్య (మేజర్ న్యూస్) –** మండల పరిధిలోని పలు గ్రామలలో జరిగిన కార్యక్రమాలలో బి ఆర్ ఎస్ మాజీ ఎం ఎల్ ఏ మెచ్చా నాగేశ్వరరావు గురువారం పాల్గొన్నారు. ఈ సందర్భంగా మండల కేంద్రం లోని బి ఆర్ ఎస్ నాయకుడు యార్లగడ్డ శ్రీనివాసరావు తండ్రి యార్లగడ్డ సుబ్బారావు దశ దిన ఖర్మ లో పాల్గొని మృతుడి చిత్ర పటానికి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం మండల పరిధిలోని మల్కారం గ్రామమలో జరిగిన ఓనీలు, పంచల వేడుకలో పాల్గొని చిన్నారులను అయన ఆశీర్వాదించారు. ఈ కార్యక్రమం లో బి ఆర్ ఎస్ మండల నాయకులు, పామాయిల్ రైతు సంఘం నాయకులు అంకత ఉమామహేశ్వరరావు, ఆర్యవైశ్య జిల్లా నాయకులు ధారా యుగంధర్, మండల నాయకులు జలగం వాసు బాబు, మాజీ సర్పంచ్ కొనసోతు రూప్ సింగ్, పార్టీ మండల కార్యదర్శి దొడ్డా రమేష్,మండల ఉపాధ్యక్షులు గాజుబోయిన ఏసుబాబు,రావూరి వీరయ్య, మాజీ సర్పంచ్ ఉయ్యాల చిన వెంకటేశ్వరరావు, మైనారిటీ నాయకులు అబ్దుల్ జిన్నా, ఎమ్మార్పీఎస్ నాయకులు తీరువిధుల జేమ్స్, రూప రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

## అంగన్వాడీ కేంద్రంలో జన్మదిన వేడుకలు



**గుండాల, సూర్య (మేజర్ న్యూస్)–** గుండాల మండల కేంద్రంలోని అంగన్వాడీ కేంద్రంలో గుండాల గ్రామానికి చెందిన నిట్ట అనిల్ కుమార్, శరణ్య దంపతుల కుమారుడైన అన్విత్ రాజ్ జన్మదిన వేడుకలను గురువారం ఘనంగా నిర్వహించారు. అంగన్వాడి కేంద్రంలోని పిల్లలతో పాటు పిల్లల తల్లిదండ్రులు అంగన్వాడి టీచర్ జవ్వాజి పద్మ, నిట్ట అనిల్ కుమార్, నిట్ట శరణ్య తదితరులు పాల్గొన్నారు. అంగన్వాడి కేంద్రంలో జన్మదిన వేడుకలు నిర్వహించడం ఇదే మొదటిసారి కావడంతో చిన్నారులు ఆనందాన్ని వ్యక్తపరిచారు.

## భద్రాద్రి కొత్తగూడెం జిల్లా భార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలు



**కొత్తగూడెం టౌన్,సూర్య (మేజర్ న్యూస్) –** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కోర్టు భవన ప్రాంగణంలో ముగ్గుల పోటీలు ఎంతో ఉత్సాహంగా జరిగినది. మహిళా న్యాయవాదులు,న్యాయ శాఖ మహిళా సిబ్బంది ఉత్సాహంగా పాల్గొని సంక్రాంతి కోలహాలాన్ని వారం రోజుల ముందే ప్రతిబింబించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కోర్టులో ముగ్గుల పోటీల విజేతలను ప్రకటించిన భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రధాన న్యాయమూర్తి పాటిల్ వసంత్ జిల్లా లీగల్ సర్వీసెస్ ఆథారిటీ సెక్రటరీ గొల్లపూడి భానుమతి, న్యాయమూర్తులు బత్తుల రామారావు, ఏ.సుచరిత, కే సాయి శ్రీ, కొత్తగూడెం బార్ అసోసియేషన్ అధ్యక్షుడు లక్కినేని సత్యనారాయణ, ఉపాధ్యక్షుడు తోట మల్లేశ్వరరావు, దూదిపాల రవికుమార్, ఎస్ ప్రవీణ్ కుమార్, అత్తలూరి మనోరమ, జీకే అన్నపూర్ణ, ఎస్. భానుప్రియ,మీనా కుమారి, సీనియర్,జూనియర్ కోర్ట్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ సంక్షేమ ఫలాలు ప్రజలకు చేరాలి









**అన్నపురెడ్డిపల్లి, సూర్య (మేజర్ న్యూస్) –** ప్రజా పాలనలో భాగంగా కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెడుతున్న సంక్షేమ ఫలాలు అర్హులైన లబ్ధిదారులకు చేరా వేయటమే, లక్ష్యమని కాంగ్రెస్ పార్టీ మండల యువజన అధ్యక్షులు వేముల నరేష్ బాబు పేర్కొన్నారు. గురువారం మండల కేంద్రంలో రూ 5 కోట్ల వ్యయంతో నిర్మిస్తున్న సెంట్రల్ లైటింగ్ పనులకు ఎమ్మెల్యే జారే ఆదినారాయణ భూమి పూజ చేసి పనులు ప్రారంభించారు. ఆరోగ్య సమస్యలతో పలు వైద్యశాలలో చికిత్స తీసుకున్న బాధితులకు సీఎంఆర్ఎఫ్ చెక్కులను ఆయన అందజేశారు. అనంతరం ఎమ్మెల్యే ఆదేశానుసారం మండల యువజన అధ్యక్షులు వేముల నరేష్ బాబు, మండల అధ్యక్షులు వనమా గాంధీ, జిల్లా నాయకులు వేముల రమణా తో కలిసి సీఎంఆర్ఎఫ్ చెక్కులను పలు గ్రామాల్లో ఇంటింటికి వెళ్లి బాధితులకు అందజేశారు. ఈ సందర్భంగా యువజన అధ్యక్షులు మాట్లాడుతూ ఎమ్మెల్యే జారే ఆదినారాయణ సమక్షంలో మండలంలో అభివృద్ధి శరవేగంగా జరుగుతుందని, ప్రజలకు విద్యా, వైద్యం, మౌలిక వసతులు ఏర్పాటు చేయడమే ఆయన ధ్యేయమని, ఆయన ఆదేశానుసారం ప్రతి గ్రామంలో ఆరోగ్య సమస్యలతో బాధపడుతున్న వారికి చికిత్స తో పాటు ప్రభుత్వం ద్వారా ఆర్థిక సహాయం చేయడం యువజన నాయకుడిగా నా ముఖ్య ధ్యేయమన్నారు. ప్రభుత్వం అందిస్తున్న సీఎంఆర్ఎఫ్ చెక్కుల ద్వారా బాధితులు ఆర్థిక లబ్ధి పొందుతున్నారన్నారు. మండలంలోని యువజన కార్యకర్తలకు అన్నివేళలా అందుబాటులో ఉంటూ వారి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్నానన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు నేరెళ్ల లాలయ్య, బాణావత్ బీముడు, మడివి నాగేంద్రబాబు, మైనార్టీ నాయకులు షేక్ గఫార్,షేక్ బాజీ బాబా,, కార్యకర్తలు, అభిమానులు, తదితరులు పాల్గొన్నారు.

## అగ్గర్ ఆశయ సాధనకై పోరాడుదాం







### అగ్గర్ సంతాప సభలో సిపిఐ (ఎంఎల్ )న్యూ డెమోక్రసీ నాయకుల పిలుపు

**గుండాల, సూర్య (మేజర్ న్యూస్)–** సిపిఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ గుండాల మండల నాయకులు కామ్రేడ్ అజ్గర్ పేద ప్రజల సమస్యలపై నిరంతరం పోరాడుతూ అనారోగ్యంతో మృతి చెందాడని ఆయన మృతి ఈ ప్రాంత ప్రజలకు సిపిఎంఎల్ న్యూడెమోక్రసీ పార్టీ కి తీరని లోటని అగ్గర్ ఆశయ సాధనకై పోరాడుదాం అని సిపిఐ (ఎంఎల్) రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు ఆవునూరి మధు, గౌని ఐలయ్యలు పిలుపునిచ్చారు. గురువారం మండల కేంద్రంలో ఆ పార్టీ శ్రేణులతో భారీ ప్రదర్శన నిర్వహించి అగ్గర్ స్థూపావిష్కరణ చేశారు. అనంతరం యాసారపు వెంకన్న అధ్యక్షతన జరిగిన సంతాప సభలో వారు మాట్లాడుతూ 1991 నుండి విప్లవోద్యమంలో పనిచేసిన అజ్గర్ మరణం ఈ విప్లవోద్యమానికి తీరని లోటని అన్నారు. అజ్గర్ శత్రువుల దాడులు, అక్రమ కేసులు, నిర్బంధాలను ఎదుర్కొని ఈ విప్లవోద్యమంలో పనిచేశాడని, ఆయన త్యాగం మరువలేనిదని వారు కొనియాడారు.భూమి బుక్తి ఈ దేశ విముక్తి కోసం బాటన్న,లింగన్న బాటలో ప్రయాణించిన వ్యక్తి అజ్గర్ అని అజ్ఞాతదళాలకు కొరియర్ గా వ్యవహరిస్తూ పార్టీరహస్యాలను తన కడుపులో దాచుకొని చిరునవ్వు నే చిరునామగా మార్చుకొని శత్రువులను సైతం మిత్రులుగా మార్చుకొని ప్రయాణించిన వ్యక్తి అని వారన్నారు. రాజ్యం పోలీస్ నిర్బంధాలను తట్టుకొని నిలబడ్డ వ్యక్తి ఎందరో అమరవీరులు తన కండ్ల ముందే మరణిస్తుంటే గుండె ధైర్యంతో తన సహచరులని ముందుకు నడిపిస్తూ విప్లవోద్యమంలో పనిచేశాడని అన్నారు.కుటుంబం ఆర్థికంగా అనేక ఇబ్బందులు ఎదుర్కొన్న తన చిరునవ్వుతో అనేక సమస్యలను పరిష్కరించుకుంటూ విప్లవ ఉద్యమాలకు అండగా నిలబడ్డాడని అన్నారు. చంద్ర పుల్లారెడ్డి నాయకత్వం ఏర్పడిన ప్రతిఘటన పోరాట లైనులో తను నమ్మిన సిద్ధాంతం కోసం మరణించేవరకు పని చేశాడని వారు అన్నారు. పాలేరుల జీతాల పెంపుకై తునికాకు రేట్ల పెంపుకై కూలి రేట్ల పెంపుకై అనేక పోరాటాలు రైతుకూలీ సంఘం తరపున చేసి ప్రజల మన్నలను పొందిన వ్యక్తి అని పార్టీ ఇచ్చిన పిలుపుని అందుకుని నీతి నిజాయితీతో కట్టుబడి పని చేసి పలువురికి ఆదర్శంగా నిలిచాడని అన్నారు.బాటన్న బాటలో, లింగన్న మాటలతో, అమరుడు ముక్తార్ పాష బంధుత్వంతో ఈ విప్లవోద్యమంలో ఆయన అడుగు పెట్టాడని అజ్గర్ మరణం ఈ విప్లవోద్యమానికి తీరని లోటు అని వారు అన్నారు.ఈ కార్యక్రమానికి ముందుగా జెండా ఆవిష్కరణను సీనియర్ నాయకులు పెంటన్న ఆవిష్కరించగా, అజ్గర్ కు రెండు నిమిషాలు సంతాపం ప్రకటించి మౌనం పాటించారు.ఈ కార్యక్రమంలో కుటుంబ సభ్యులతో పాటు సిపిఐ(ఎంఎల్ )న్యూడెమోక్రసీ రాష్ట్ర నాయకులు బందారి ఐలయ్య, జిల్లా సహాయ కార్యదర్శి గౌని నాగేశ్వరరావు, జిల్లా నాయకులు ఆల్ ఇండియా ట్రైబల్ ఫోరం (ఏఐటిఎఫ్) జాతీయ కన్వీనర్ మాజీ ఎంపీపీ ముక్తి సత్యం,కోరం సీతారాములు,అరేం నరేష్,పర్శిక రవి,పూనెం రంగయ్య, బచ్చల సారయ్య, ఇసం మంగన్న, మాజీ జడ్పిటిసి వాగబోయిన రామక్క, ఈసం క్రిష్ణన్న, మానాల ఉపేందర్, బానోతు లాలు, అరుణోదయ సాంస్కృతిక సమాఖ్య జిల్లా కార్యదర్శి చిరంజీవి, మల్యాలమల్లేష్, పాయం ఎల్లన్న, తాటి రమేష్, కల్తీ నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.

## గుండెపోటు విశ్రాంత పీఈటి సతీమణి సత్యవతి అకాల మరణం : పలువురు సంతాపం







**జూలూరుపాడు, సూర్య(మేజర్ న్యూస్) –** విశ్రాంత పీఈటి సున్నం రామకృష్ణ చారి సతీమణి సత్యవతి(73)గుండెపోటుతో అకాల మరణం చెందారు.బుధవారం అర్ధరాత్రి ఆమెకు అకస్మాత్తుగా ఛాతి నొప్పి రావడంతో కొత్తగూడెం ఆస్పత్రికి తరలించే క్రమంలో మార్గం మధ్యలోనే కన్నుమూశారు. రామకృష్ణ చారి సతీమణి సత్యవతి మరణించిన సమాచారం తెలిసిన పలువురు ప్రముఖులు జూలూరుపాడు లోని వారి నివాసానికి వెళ్ళి ఆమె భౌతిక కాయానికి పూలమాల వేసి నివాళులర్పించారు. జూలూరుపాడు మండల ప్రజలకు సుపరిచితులైన రామకృష్ణ చారిని పరామర్శించారు. ఆమె పార్థివదేహాన్ని అంత్యక్రియలు నిమిత్తం దుమ్ముగూడెం మండలం నరసాపురం కు తరలించారు.

### సత్యవతి మృతికి సంతాపం తెలిపిన కాంగ్రెస్ నాయకులు

గుండెపోటుతో మరణించిన సున్నం సత్యవతి పార్థివ దేహాన్ని జిల్లా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు లేళ్ల వెంకటరెడ్డి,మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు సందర్శించారు.ఆమె పార్థివదేహానికి పూలమాలవేసి నివాళు లర్పించారు.అనంతరం వెంకట రెడ్డి విశ్రాంత పీఈటి రామకృష్ణ చారిని పరామర్శించారు.ఈ కార్యక్రమంలో జూలూరుపాడు కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు యల్లంకి చిన్న నాగేశ్వరావు,నర్వనేని పుల్లారావు,ఉద్యమకారుడు వేల్పుల నర్సింహారావు, కొండెం జోగారావు, పురస్తపురం శ్రీను, దాసరి నాగయ్య పాల్గొన్నారు.

# నేడే వైకుంఠ ఏకాదశి పర్వదినంభక్తులకు ఉత్తర ద్వార దర్శన ప్రాప్తి



**వైరాసూర్యమేజర్ న్యూస్ః-**

వైరా పట్టణంలో శ్రీ కోదండ రామాలయం మండలంలోని గొల్లపూడి శ్రీ పులికొండ లక్ష్మి నరసింహస్వామి దేవాలయంలో వైరాలోని శ్రీ హరిహర సుత అయ్యప్ప క్షేత్రం లో అభయాంజనేయ స్వామి వెంకటేశ్వర స్వామి పాటుగా మండల లోని అన్ని కోదండ రామాలయం దేవాలయాల్లో నేడు తెల్లవారుజామున మూడు గంటల నుండి స్వామివారికి పంచామృతాలతో పంచసూక్త సప్న తిరుమంజనం అభిషేకం ఉదయం ఐదు గంటలకు విశేష పుణ్యప్రద వైకుంఠ ఉత్తర ద్వారా దర్శనం శ్రీ వైకుంఠనాధుని శ్రీ లక్ష్మీ నారాయణ స్వామి పవళించిన రీతిగా శేష పాన్పుపై మరియు గరుడవాహన కొలువు ఉత్తర ద్వారం ద్వారా దర్శించుకుని మోక్ష ప్రాప్తి మరియు రామాలయాల్లో తీర్థ ప్రసాదం స్వీకరిస్తారు విశిష్టత ఏమిటంటే ముక్కోటి ఏకాదశి వైష్ణవులు మోక్షాద్ ఏకాదశి అని పిలవబడే ఈ పవిత్రమైన రోజున విష్ణు భక్తులైన వైష్ణవులు విష్ణు యొక్క దివ్య నివాసమైన వైకుంఠునికి ప్రవేశం ద్వారా విస్తృతంగా తెరిచి ఉంటుందని నమ్ముతారు ఈ శుభ సందర్భాన్ని పురస్కరించుకొని ప్రపంచవ్యాప్తంగా అన్ని విష్ణు దేవాలయాల్లో ఆచారాలు మరియు వేడుకలు నిశితంగా నిర్వహించబడతాయి వీటిలో వేదాలు నాళా ఈర దివ్య ప్రబంధం మరియు శ్రీ వైకుంఠ గమ్ ద్వ పవిత్ర గ్రంధాల నుండి ప్రత్యేక ప్రార్థనలు ఉన్నాయి ధనుర్మాసం మొత్తం ఉపవాసం ఉంటారు శ్రీ వైష్ణవి సాంప్రదాయాలకు అనుగుణంగా నిగ్రహాన్ని పాటిస్తారు మరియు ఆహార పరిమితులను పాటిస్తారు విష్ణుపురాణం ప్రకారం ఏకాదశి రోజున ఉపవాసం పాటించటం అనేది హిందూ క్యాలెండర్ సంవత్సరంలో మిగిలిన 23 ఏకాదశి ఉపవాసం ఉండటంతో సమానం అయితే వైష్ణవ సాంప్రదాయంలో ప్రతి ఏకాదశి నాడు శుక్లపక్షం మరియు కృష్ణపక్షం రెండింటిలోనూ ఉపవాసం తప్పనిసరి అని భక్తులు నమ్ముతారు ఏకాదశి ఉపవాసం చేయటం ఇతర మతపరమైన ఆచారాల కంటే పవిత్రమైనదిగా పరిగణించబడతాయి ఈ పవిత్రమైన రోజున పక్షంలో పక్షం రోజులు 11 రోజుపూర్తి ఉపవాసం పాటించాలి మరుసటి రోజు ద్వాదశి 12వ రోజు భోజనం పోషకమైంది వైకుంఠ ఏకాదశి ఉపవాసం దాని అనుచరులకు గొప్ప ప్రాముఖ్యత కలిగి ఉంది ఎందుకంటే వారు ఒక రోజంతా ఉపవాసం మరియు శ్రద్ధతో ఉంటారు వైకుంఠ ఏకాదశి వైకుంఠంలో 11 రోజున కూడా పిలుస్తారు ఇది హిందూ సాంప్రదాయాల్లో అపారమైన ప్రాముఖ్యతను కలిగి ఉంది ఈ సందర్భాన్ని వైష్ణవులు విశిష్టమైన ఏకాదశిగా జరుపుకుంటారు ఇది మోక్షా ద ఏకాదశి లేదా పుత్రాది ఏకాదశి తో సమానంగా ఉంటుంది వైకుంఠ ఏకాదశి యొక్క ఆచారం ధనము సౌ రా మాసం యొక్క వృత్తి చెందుతున్న చంద్రపక్షంలో సకాలంలో జరుపుకుంటారు

# సూర్య నూతన క్యాలెండర్‌ను ఆవిష్కరించిన ఎమ్మెల్యే మట్ట



**సత్తుపల్లి మేజర్ సూర్య న్యూస్:**

స్థానిక ఎమ్మెల్యే కార్యాలయంలో గురువారం నాడు నేటి దినపత్రిక సూర్య పేపర్ నూతన సంవత్సర క్యాలెండర్ను సత్తుపల్లి నియోజకవర్గ ఆర్సి ఇన్చార్జ్ షేక్ మునీర్ ఆధ్వర్యంలో సత్తుపల్లి నియోజకవర్గం ఎమ్మెల్యే డాక్టర్ మట్ట రాగమయి దయానంద్ చేతుల మీదుగా ఆవిష్కరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సత్తుపల్లి ఏఎంసీ చైర్మన్ దోమ ఆనంద్ సత్తుపల్లి మున్సిపల్ వైస్ చైర్మన్ తోట సుజలా రాణి సత్తుపల్లి పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఇంకా గాదే చెన్నారావు కాంగ్రెస్ సీనియర్ నాయకులు చల్లగుల నరసింహా రావు కమల్ పాషా, జెమిని సతీష్, దిలీప్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# వాటర్ ప్లాంట్‌ను ప్రారంభించిన ఎమ్మెల్యే మట్టా రాగమయి దయానంద్



**సత్తుపల్లి మేజర్ సూర్య న్యూస్:**

స్థానిక ద్వారకపురి కాలనీ రోడ్ నెంబర్ 07 లో IO మినరల్ వాటర్‌వాటర్ ప్లాంట్ ను సత్తు పల్లి నియోజకవర్గం ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయా నంద్ ప్రారంభించినరు. ఈ కార్యక్రమం లో సత్తుపల్లి ఏఎంసి చైర్మన్ దోమ ఆనంద్,సత్తుపల్లి మున్సిపల్ వైస్ చైర్మన్ తోట సుజాల రాణి, పట్టణ కౌన్సిలర్స్,సత్తుపల్లి పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గాదె చెన్నారావు, కాంగ్రెస్ సీనియర్ నాయకులు చల్లగుళ్ల నరసింహ రావు, చల్లగుళ్ల కృష్ణ రావు, కమల్ పాషా మరియు సత్తుపల్లి పట్టణ, మండలం కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, మహిళా, యూత్ కాంగ్రెస్ నాయకులు, కాలనీ వాసులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ తీర్థం పుచ్చుకున్న బిఆర్ఎస్ నాయకులు

## - కాంగ్రెస్ కండువా కప్పి ఆహ్వానించిన మట్టా దయానంద్



**పెనుబల్లి సూర్య మేజర్ న్యూస్....**

వియ్యం బంజర్ గ్రామ బిఆర్ఎస్ నాయకులు కాంగ్రెస్ గూటికి చేరారు. బిఆర్ఎస్ పెనుబల్లి మండల ప్రధాన కార్యదర్శి భూక్య ప్రసాద్, వియ్యం బంజర్ గ్రామ మాజీ సర్పంచ్ భుఖ్య పంతులి, 30 మంది పైగా తన అనుచరులతో కాంగ్రెస్ పార్టీలో చేరారు. గురువారం సత్తుపల్లి లోని కాంగ్రెస్ నేత మట్ట దయానంద్ సమక్షంలో కాంగ్రెస్ పార్టీ కండువాలు కప్పుకున్నారు. రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు మట్టా దయానంద్ కాంగ్రెస్ కండువా కప్పి సాదరంగా వారిని పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా డాక్టర్ మట్ట దయానంద్ మాట్లాడుతూ... కాంగ్రెస్ పార్టీ మరింత బలోపేతానికి కృషి చేయాలని రాబోవు స్థానిక ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థిని గెలిపించే విధంగా కార్యకర్తలు నాయకులు పనిచేయాలని సూచించారు. గ్రామంలోని స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకుల అంగీకారంతో కాంగ్రెస్ పార్టీలోకి చేరికలు ఉంటాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు సోమరాజు సీతారామారావు, కీసర శ్రీనివాస్ రెడ్డి, మాజీ ఎంపీటీసీ వంగ ఝాన్సీ, వంగా దామోదర్, వంగ నిరంజన్, మిట్టపల్లి కిరణ్ కుమార్, మేకతొట్టి కాంతయ్య, గోగినేని రమేష్, సత్యం, భుఖ్య పుల్లయ్య, తదితరులు పాల్గొన్నారు.

# సూర్య పత్రిక క్యాలెండర్ ఆవిష్కరించిన డాక్టర్ మట్టా దయానంద్



**పెనుబల్లి సూర్య మేజర్ న్యూస్..**

నేటి దినపత్రిక సూర్య 2025 సంవత్సరం క్యాలండర్ ని రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ ఆవిష్కరించారు. సూర్య దినపత్రిక సత్తుపల్లి ఆర్సి ఇంచార్జ్ షేక్ మునీర్ ఆధ్వర్యంలో సత్తుపల్లి లోని ఎమ్మెల్యే మట్ట రాగమయి దయానంద్ కార్యాలయంలో గురువారం పెనుబల్లి మండల కాంగ్రెస్ పార్టీ నాయకుల సమక్షంలో డాక్టర్ మట్ట దయానంద్ ఆవిష్కరించారు. నిజాయితీ నిబద్ధత కలిగి ప్రజా సమస్యలను వార్తలతో ప్రభుత్వం, అధికారుల దృష్టికి చేర్చి ప్రజల మన్ననలు పొందుతున్న పత్రిక నేటి దిన పత్రిక సూర్య అని పలువురు ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో పెనుబల్లి మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు సోమరాజు సీతారామారావు, కేసరి శ్రీనివాస్ రెడ్డి, మేకతొట్టి కాంతయ్య, గోగినేని రమేష్, వంగా దామోదర్, మిట్టపల్లి కిరణ్ కుమార్, సత్యం, వంగ నిరంజన్, వంగా ఝాన్సీ, భూక్యా ప్రసాద్, భూక్య పంతులి, తదితరులు పాల్గొన్నారు.

# విదేశాలకు పంపుతానంటూ లక్షల రూపాయల వసూలు




**ఎర్రుపాలెం,సూర్య మేజర్ న్యూస్ :-**

విదేశాలకు పంపిస్తామని చెప్పి లక్షల రూపాయల వసూలు చేసి తమను మోసం చేశాడంటూ మండలంలోని బుచ్చిరెడ్డిపాలెం గ్రామానికి చెందిన లక్కిరెడ్డి పుల్లారెడ్డి పై ఇరువురు బాధితులు స్థానిక పోలీస్ స్టేషన్లో గురువారం ఫిర్యాదు చేశారు. ఫిర్యాదుదారుల వివరాల ప్రకారం ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం, గంపలగూడెం మండలం, చింతలనర్వ గ్రామానికి చెందిన యనమద్ది రవితేజ అనే వ్యక్తి తనకు పరిచయమైన పుల్లారెడ్డి తనను మాల్టా దేశం తీసుకువెళ్లి ఉద్యోగం ఇప్పిస్తానని నమ్మబలకడంతో 2023 ఏప్రిల్ నుండి పలుదపాలుగా 4 లక్షల 85 వేల రూపాయలు ఆన్లైన్ ట్రాన్సాక్షన్ ద్వారా పంపానని కానీ అప్పటినుండి ఇప్పటివరకు అతను తనతో వాట్సప్ కాల్ లో మాత్రమే మాట్లాడుతూ మభ్యపెడుతూ వచ్చాడని అన్నాడు. అదేవిధంగా గంపలగూడెం మండలం సత్యాల పాడు గ్రామానికి చెందిన వంగల శ్రీనివాసరావు కూడా తనకు పరిచయమైన పుల్లారెడ్డి తనను మాల్టా దేశం తీసుకువెళ్లి జాబు ఇప్పిస్తానని నమ్మకంగా చెప్పడంతో మూడు లక్షల 75 వేల రూపాయలు ఆన్లైన్ ట్రాన్సాక్షన్ ద్వారా తనకు పంపించానని తనను సెప్టెంబర్ 2023లో విసిట్ వీసా మీద అల్బీనియా వరకు పంపించాడని అక్కడకు వెళ్లిన తర్వాత అతను చేసిన మోసం తెలుసుకొని కొన్ని రోజుల్లోనే ఇండియాకు తిరిగి వచ్చానని వచ్చిన వెంటనే మళ్లీ పుల్లారెడ్డి నీకెందుకు నేను ఎట్టి పరిస్థితుల్లో నిన్ను మాల్టా పంపిస్తాను అని చెప్పడంతో నమ్ముతూ వచ్చానని మూడు రోజుల క్రితం పుల్లారెడ్డి తన సొంత గ్రామం బుచ్చిరెడ్డిపాలెం వచ్చాడని తెలుసుకొని బాధితులం వెళ్లి నిలదీయడంతో మూడు రోజుల్లో మీ అమౌంటు మీకు ఇచ్చేస్తానని చెప్పడంతో గురువారం వారి ఇంటికి వెళ్ళగా అక్కడ అతను లేకపోగా మీరు నాకు డబ్బులు ఇచ్చినట్లు ఎటువంటి ఆధారాలు లేవు మీకు చేతనైంది చేసుకోండి అని కుటుంబ సభ్యులతో అన్నట్లు వారు చెప్పడంతో న్యాయం కోసం ఎర్రుపాలెం పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయడం జరిగిందని తెలిపారు.

# నోట్ బుక్స్ పంపిణీ చేసిన మట్ట దయానంద్ విజయ్ కుమార్



**సత్తుపల్లి మేజర్ సూర్య న్యూస్:**

స్థానిక పాత సెంటర్ లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మరియు యు పిbఎస్ లో కీ "శే "లు మట్టా ఆరోగ్యమ్మ వర్ధంతి సందర్భంగా వారి జ్ఞాపకాలు స్మరించుకుంటూ విద్యార్థిని,విద్యార్థులకు వారి అమ్మగారి జ్ఞాపకార్థం నోట్ బుక్స్ రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయ్ కుమార్ పంపిణీ చేసినరు. అనంతరం పాఠశాల విద్యార్థులకు ఉపయోగపడే విధముగా 500000/- రూపాయలు పాఠశాల పేరు మీద ఫిక్స్డ్ డిపాజిట్ చేస్తానని ప్రకటించారు. ఈ కార్యక్రమంలో సత్తుపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ దోమ ఆనంద్ బాబు, సత్తుపల్లి పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు గాదె చెన్నకేశవరావు,సీనియర్ కాంగ్రెస్ నాయకులు చల్లగుల్ల నరసింహారావు,దొడ్డా శ్రీనివాసరావు, మైనార్టీ నాయకులు ఫయాజ్,మానుకోట ప్రసాద్,వి జయ సారధి రెడ్డి, పట్టణ కాంగ్రెస్ నాయకులు,కార్యకర్తలు, పాల్గొన్నారు.

# గోదావరి జలాలతో సస్యశ్యామలం ....

**-రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత, జౌళి శాఖామాత్యులు తుమ్మల నాగేశ్వర రావు**
**-రాబోయే సంవత్సర కాలంలో సత్తుపల్లి, వైరా కు గోదావరి జలాలు**
**-రైతు అభ్యున్నతికి పటిష్ట కార్యాచరణ అమలు, -రాబోయే ఖరీఫ్ పంట నుంచి పంటల భీమా పథకం అమలు**
**-తల్లాడ మండలం నూతనకల్ లో ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘ కార్యాలయ భవనం, గోదాంను ప్రారంభించిన మంత్రి తుమ్మల**





**ఖమ్మం (సూర్య బ్యూరో):**
గోదావరి జలాలతో ఖమ్మం జిల్లాను సస్యశ్యామలం చేయబోతున్నామని, ఆ దిశగా సీతారామ ఎత్తిపోతల పథకం పనులు వేగవంతంగా జరుగుతున్నాయని రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత, జౌళి శాఖామాత్యులు తుమ్మల నాగేశ్వర రావు అన్నారు. గురువారం మంత్రి, సత్తుపల్లి ఎమ్మెల్యే మట్టా రాగమయి దయానంద్ తో కలిసి తల్లాడ మండలం నూతనకల్ గ్రామంలో నాబార్డు నిధులతో నిర్మించిన ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘ కార్యాలయ భవనం, గోదాంను ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ, తల్లాడ మండలంతో తనకు చాలా రోజులుగా అనుబంధం ఉందని తెలిపారు. రైతు ప్రాధాన్యతగా ప్రభుత్వం పని చేస్తుందని అన్నారు. సాగర్ పై లిఫ్టు పెట్టి చివరి భూముల వరకు సాగునీరు తీసుకుని వచ్చామని, చెక్ డ్యాం లు నిర్మించామని, తన చిరకాల కోరిక అయిన గోదావరి జలాలు కూడా రైతుల పొలాలకు త్వరలో రాబోతున్నాయని మంత్రి తెలిపారు. గోదావరి జలాలు ఖమ్మం జిల్లాకు రావాలని తాను ఆకాంక్షించానని, కృష్ణా జలాలు రాని పరిస్థితుల్లో కూడా గోదావరి నీటితో ఖమ్మం జిల్లాలో సాగునీరు అందాలని, ఈ ప్రాంతం పచ్చగా ఉండాలని ఆలోచించి ఎత్తిపోతల ద్వారా ఖమ్మం జిల్లాకు గోదావరిని తీసుకు వస్తున్నామని, ఇటీవలే పెండింగ్ పనులు పూర్తి చేస్తానని ముఖ్యమంత్రి మాట ఇచ్చారని అన్నారు. రాబోయే సంవత్సరంలో కృష్ణ జలాలు రావడం ఆలస్యమైనప్పటికీ, గోదావరి నీటితో రైతులకు సకాలంలో సాగునీరు అందిస్తామని మంత్రి తెలిపారు. ఉమ్మడి ఖమ్మం జిల్లాలోని పది నియోజకవర్గాల పరిధిలో సాగునీటికి సంపూర్ణ భరోసా అందించేలా సీతారామ ప్రాజెక్టు పనులు జరుగుతున్నాయని అన్నారు. రాబోయే సంవత్సరానికి సత్తుపల్లి, వైరా నియోజక వర్గాలకు గోదావరి జలాలు చేరుతాయని మంత్రి తెలిపారు. ఆర్థికపరమైన ఇబ్బందులు ఉన్నప్పటికీ రైతుల సంక్షేమానికి ప్రాధాన్యత ఇస్తూ మొదటి సంవత్సరంలో రెండు లక్షల వరకు రుణాలు ఉన్న రైతులు ఖాతాలలో జమ చేశామని అన్నారు. ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల ద్వారా రుణాలు తీసుకుని మాఫీ కానీ అర్హులైన రైతులు ఉంటే వివరాలు అందించాలని, వాటికి కూడా రుణమాఫీ చేస్తామని అన్నారు. రైతును ఆదుకోవాలనే ఉద్దేశంతో 12 వేల రైతు భరోసా నిధులు రైతు ఖాతాలలో జమ చేసేందుకు నిర్ణయం తీసుకున్నామని, రాబోయే రోజులలో మంచి పంటలు పండి రాష్ట్ర ఆదాయం పెరిగితే రైతులకు ఇచ్చిన మాటను నిలుపుకుంటామని అన్నారు. వివిధ కారణాలతో రైతు మరణిస్తే ఆ కుటుంబానికి వారం రోజులలో 5 లక్షలు చేరే విధంగా రైతు బీమా పథకాన్ని కొనసాగిస్తున్నామని అన్నారు. రాబోయే ఖరీఫ్ పంట నుంచి ప్రతి పంటకు బీమా పథకాన్ని అమలు చేసేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని అన్నారు. దిగుమతి తగ్గితే, పంట రాని పక్షంలో ఆ లోటును రైతుకు బీమా కంపెనీల ద్వారా భర్తీ చేసే విధంగా పంటల బీమా పథకాన్ని రూపొందిస్తున్నామని అన్నారు. రైతులు వరి పంట మాత్రమే కాకుండా ప్రత్యామ్నాయ పంటలు వైపు దృష్టి సారించాలని, ఆయిల్ పామ్, జాజి, వక్క వంటి పంటలు సాగు చేయాలని అన్నారు. ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ద్వారా అవసరమైన మౌళిక వసతులు, గోదాం, పనిముట్లు, తదితరఅందించే ఒదుకు తమ ప్రభుత్వం సిద్ధంగా ఉందని అన్నారు. ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాలను పెంచుకునేందుకు ప్రభుత్వం వెసులుబాటు కల్పించిందని, పరిపాలన పరంగా రైతులకు వెసలుబాటు ఉండే విధంగా నూతన సహకార సంఘా లను ఏర్పాటు చేయాలని అన్నారు.



కార్యక్ర మంలో సత్తుపల్లి ఎమ్మెల్యే మట్టా రాగమయి దయానంద్ మాట్లాడుతూ, రైతుల సంక్షేవ ంమే పరమావధిగా మంత్రి తుమ్మల నాగేశ్వర రావు నాయకత్వంలో రాష్ట్ర వ్యవసాయ శాఖ పని చేస్తున్నదని, 2 లక్షల వరకు రైతుల రుణమాఫీ ప్రక్రియ పూర్తయిందని, సాంకేతిక కారణాలతో రుణమాఫీ కాని రైతులకు త్వరలో వస్తాయని, వరి పంటకు మద్దతు ధరతో పాటు, సన్న రకం ధాన్యానికి క్వింటాల్ కు 500 రూపాయల బోనస్ రైతులకు అందడం పట్ల చాలా సంతోషంగా ఉన్నారని తెలిపారు.

సీతారామ ఎత్తిపోతల పథకంలో భాగంగా సత్తుపల్లి పరిధిలో యాతాలకుంట వద్ద టన్నెల్ నిర్మాణం ఆగిపోయిందని, ఈ ప్రాజెక్టుపై మంత్రి ప్రత్యేక చొరవ తీసుకొని పనులు పున ప్రారంభించారని అన్నారు. వైరా నియోజకవర్గానికి ప్రత్యామ్నాయ కాలువ నిర్మించారని తెలిపారు. మలేషియా నుంచి పామాయిల్ సాగు ఆధునిక పద్ధతులను పరిశీలించి ఇక్కడ మన రైతులచే అమలు చేస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో డిసిసిబి చైర్మన్ దొండపాటి వెంకటేశ్వర రావు, డీసీఎంఎస్ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు, జిల్లా సహకార అధికారి గంగాధర్, డిసిసిబి సిఇఓ వెంకట ఆదిత్య, పిఏసీఎస్ గంగదేవిపాడు చైర్మన్ తూము వీరభద్రరావు, డైరెక్టర్లు, అధికారులు, పాల్గొన్నారు.

# నైపుణ్యత గల ఉపాధ్యాయులను తయారు చేయాలి....



**-రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత, జౌళి శాఖామాత్యులు తుమ్మల నాగేశ్వర రావు**
**-తొలి ఏడాది 11 వేలకు పైగా ఉపాధ్యాయుల భర్తీ**
**-ఖమ్మం 7వ డివిజన్ టేకులపల్లిలో పర్యటించి డైట్ అడ్మినిస్ట్రేటివ్ భవన ఆధునీకరణ, అదనపు సదుపాయాల పనులకు శంకుస్థాపన చేసిన మంత్రి తుమ్మల**





**ఖమ్మం (సూర్య బ్యూరో):**
ఖమ్మం జిల్లాలోని డైట్ కళాశాల ద్వారా నైపుణ్యత గల ఉపాధ్యాయులను తయారు చేసి సమాజానికి అందించాలని రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత, జౌళి శాఖామాత్యులు తుమ్మల నాగేశ్వర రావు అన్నారు. గురువారం మంత్రి, ఖమ్మం నగరపాలక సంస్థ పరిధిలోని ఏడవ డివిజన్ టేకులపల్లిలో పర్యటించి స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా. పి. శ్రీజతో కలిసి డైట్ అడ్మినిస్ట్రేటివ్ భవన ఆధునీకరణ, అదనపు సదుపాయాల ఏర్పాటు పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ, 70 సంవత్సరాలలో అనేక కార్యక్రమాలు చేపట్టినప్పటికీ ఆశించిన స్థాయిలో విద్యను అభివృద్ధి చేయలేక పోయామని అన్నారు. సమాజంలో ఉపాధ్యాయ వృత్తి చాలా కీలకమైందని, దీనివల్ల అద్భుతమైన మార్పులు సాధ్యమవుతాయని మంత్రి తెలిపారు. జీవితంలో ఎదిగి ఒక స్థాయిలో ఉన్న ప్రతి వ్యక్తికి ఏదో ఒక దశలో ఒక ఉపాధ్యాయుడు మార్గం చూపే ఉంటారని మంత్రి అన్నారు. మనం ప్రస్తుతం మంత్రులుగా, ఉన్నతాధికారులుగా ఉండటానికి మన గురువులు మూలమని అన్నారు. ప్రస్తుత డైట్ కళాశాలల్లో శిక్షణ పొందుతున్న విద్యార్థులు భవిష్యత్తులో గొప్ప టీచర్లుగా తయారు కావాలని మంత్రి పిలుపునిచ్చారు. నైపుణ్యత ఉన్న ఉపాధ్యాయుల కొరత ఉండటం వల్ల విద్యా ప్రాముఖ్యత, ప్రమాణాలు తగ్గుతున్నాయని అన్నారు. భవిష్యత్తులో పిల్లలకు పూర్తి పరిజ్ఞానంతో సంపూర్ణ విద్య అందించేలా డైట్ కళాశాల నుంచి ఉపాధ్యాయులు బయటకు రావాలని అన్నారు. ప్రజా ప్రభుత్వం ఏర్పడిన మొదటి సంవత్సరంలోనే 11 వేలకు పైగా ఉపాధ్యాయ ఖాళీలను భర్తీ చేశామని, ప్రతి సంవత్సరం ఖాళీ అవుతున్న టీచర్ పోస్టులను ఎప్పటికప్పుడు భర్తీ చేస్తామని అన్నారు. డైట్ కళాశాల కాంపౌండ్ గ్రీనరీ తో పరిశుభ్రంగా ఆహ్లాదకరంగా ఉండే విధంగా తయారు చేయాలని అన్నారు. డైట్ కళాశాలలో ఎటువంటి మొక్కలు నాటాలో ప్రిన్సిపాల్, సంబంధిత అధికారులు సమన్వయం చేసుకుని విద్యార్థుల సహకారంతో గ్రీనరీ పెంచాలని అన్నారు. ప్రజాప్రతినిధులు, ఉద్యోగులు ప్రజల శ్రేయస్సు కొరకు సమన్వయంతో పని చేయాలని అన్నారు. కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా. పి. శ్రీజ మాట్లాడుతూ, ప్రస్తుత యువతలో ఉపాధ్యాయ వృత్తి పట్ల ఆసక్తి వ్యక్తం చేసే వారి సంఖ్య తగ్గుతుందని, ఖమ్మం డైట్ కళాశాల నుంచి అద్భుతమైన ఉపాధ్యాయులు తయారు అయ్యారని తెలిపారు. ఉపాధ్యాయ వృత్తిని ప్రోత్సహించాలంటే నాణ్యమైన ఉపాధ్యాయులను తయారు చేయాల్సిన అవసరం ఉంటుందని, ఇందులో భాగంగా డైట్ కళాశాల పరిపాలన భవన ఆధునీకరణ పనులకు శంకుస్థాపన చేసుకోవడం చాలా మంచి పరిణామం అని అన్నారు.

ఖమ్మం డైట్ కళాశాల వద్ద ఏర్పాటు చేసే సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ లో అనేక వసతులు ఉంటాయని, వీటిని ఉపయోగించుకోవాలని, డైట్ కళాశాలలో విద్యార్థుల సంఖ్య పెరగాలని, ఇక్కడ మౌళిక వసతులను వీలైనంత త్వరగా అందించేందుకు చర్యలు తీసుకుంటామని, డైట్ కళాశాల నుంచి సమాజానికి నాణ్యమైన ఉపాధ్యాయులు బయటికి రావాలని, భవిష్యత్తు తరాల పిల్లలను ఉత్తమమైన పౌరులుగా తీర్చిదిద్దాలని అదనపు కలెక్టర్ సూచించారు. ఈ కార్యక్రమంలో మునిసిపల్ కార్పొరేషన్ మేయర్ పునుకొల్లు నీరజ, డైట్ కళాశాల ప్రిన్సిపాల్ ఎస్. సత్యనారాయణ, డి.ఈ.ఓ. సోమ శేఖరశర్మ, ఖమ్మం ఆర్డీవో నర్సింహారావు, పబ్లిక్ హెల్త్ ఇఇ రంజిత్, మునిసిపల్ ఇఇ కృష్ణలాల్, ఖమ్మం అర్బన్ తహసీల్దార్ రవికుమార్, అధికారులు, కార్పొరేటర్లు, ప్రజా ప్రతినిధులు, పాల్గొన్నారు.

# గురుకుల డిగ్రీ కళాశాల అధ్యాపకునికి డాక్టరేట్...

**– అధ్యాపకుని అభినందించిన ప్రిన్స్ పాల్, అధ్యాపక బృందం..**



**అన్నపురెడ్డిపల్లి సూర్య (మేజర్ న్యూస్)–**
మండల కేంద్రంలోని మహాత్మ జ్యోతిబాపూలే వెనుకబడిన తరగతుల సంక్షేమ గురుకుల డిగ్రీ కళాశాల అధ్యాపకునికి డాక్టరేట్ పొందినట్లు గురుకుల కళాశాల ప్రత్యేక అధికారి– ప్రిన్స్ పాల్ షేక్ బురన్ తెలియజేశారు. ఆయనను గురువారం గురుకుల కళాశాలలో సన్మాన కార్యక్రమం నిర్వహించి అధ్యాపకుల బృందం అభినందించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ కళాశాలలో కంప్యూటర్ సైన్స్ విభాగంలో అధ్యాపకునిగా విధులు నిర్వహిస్తున్న నల్లంటి వెంకటేశ్వరరావుకు ఆదికవి నన్నయ యూనివర్సిటీ నుండి పీహెచ్డీ (డాక్టరేట్) పొందినారని తెలిపారు. ఆయన ప్రొఫెసర్ పల్లిపాము వెంకటేశ్వరరావు మార్గదర్శకంలో 'మెలినోమా డిటెక్షన్ ఫ్రమ్ ది డార్మోస్కోపిక్ ఇమేజెస్ యూజింగ్ బైనరీ స్పైకింగ్ న్యూరల్ నెట్వర్క్' అనే అంశంపై సమర్పించిన వ్యాసానికి డాక్టరేట్ లభించిందన్నారు. కళాశాల అధ్యాపకునికి డాక్టరేట్ లభించడం కళాశాలకే గర్వకారణం అన్నారు. నల్లంటి వెంకటేశ్వరరావు ఖమ్మం జిల్లా సత్తుపల్లి మండలం బేతపల్లి గ్రామానికి చెందిన వీరయ్య– జానకమ్మ దంపతుల రెండో సంతానంగా జన్మించారు. కూలి కుటుంబం నుంచి వచ్చి చిన్నప్పటినుండి ఆర్థిక పరిస్థితులను ప్రతికూలంగా ఉన్నప్పటికీ తన పట్టుదలతో కష్టపడి తల్లిదండ్రుల ఆశీస్సులతో విద్యను అభ్యసించారు. ఆయన పదవ తరగతి ఏపీఆర్ఎస్ ఎన్కూరు పాఠశాల, ఇంటర్మీడియట్ ఏపీఆర్జేసీ కృష్ణ సాగర్ లో పూర్తి చేశారు. బీటెక్ ను విజయవాడలోని పివిపి సిద్ధార్థ ఇనిస్ట్యూట్ ఆఫ్ టెక్నాలజీ, ఎంటెక్ను గుంటూరులోని ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయంలో పూర్తి చేశారు. ఇలా చిన్నప్పటినుండే కష్టపడి చదువుతూ అంచులంచుగా ఎదుగుతూ ఈరోజు పీహెచ్డీ పట్టుభద్రు లుగా నిలిచి అందరికీ ఆదర్శప్రాయుడుగా నిలిచాడన్నారు. అనంతరం నల్లంటి వెంకటేశ్వరరావు మాట్లాడుతూ పీహెచ్డీ పట్టుభద్రుల ుగా విజయం సాధించడానికి తల్లిదండ్రుల త్యాగం, కుటుంబ సభ్యుల సహకారం, స్నేహితుల ప్రోత్సాహం, తన మార్గదర్శకుడు ప్రొఫెసర్ పల్లిపాము వెంకటేశ్వరరావు మార్గ నిర్దేశం ముఖ్యమైన పాత్ర పోషిం చిందని తెలిపారు. తను సాధించిన విజయం ప్రతి పేద విద్యార్థికి స్ఫూర్తిగా నిలుస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల ఏటీపీ రాంబాబు డిప్యూటీ వార్డెన్ రాము, అధ్యాపక బృందం, సిబ్బంది పాల్గొన్నారు.

# మున్సిపల్ చైర్మన్ దమ్మాలపాటిని సన్మానించిన పారిశుధ్య కార్మికులు



**ఇల్లందు టౌన్,సూర్య (మేజర్ న్యూస్)–**
ఈ నెల చివరన పదవీ విరమణ చేయబోతున్న ఇల్లందు మున్సిపల్ చైర్మన్ దమ్మలపాటి వెంకటేశ్వరరావు ను ఇల్లందు మునిసిపల్ పారిశుద్ధ కార్మికులు గురువారం మున్సిపల్ కార్యాలయ సమావేశ మందిరంలో మున్సిపల్ సంఘ శానిటేషన్ ప్రతినిధులు నాయిని కృష్ణ, సంజీవ్ సిహెచ్ కుమార్ బోయపోతుల వెంకన్న, భూలక్ష్మి భారతి, ఉమాలు చైర్మన్ శాలువా కప్పి దండ వేసి స్వీట్ తినిపించి ఘనంగా సన్మానిం చారు.అనంతరం వారు మాట్లాడుతూ గత 30 సంవత్సరాల మున్సి పాలిటీ పాలకవర్గంలో పొందని హక్కులు సదుపాయాలు ఈ పాలకవర్గ కాలంలో మున్సిపల్ చైర్మన్ దమ్మాలపాటి వెంకటేశ్వ రరావు ఆధ్వర్యం లో మా శానిటేషన్ కార్మికులు పొందారన్నారు. 26 జనవరి, ఆగస్టు 15న ఇల్లందు మున్సిపాలిటీలో కలెక్టర్ చేతుల మీదుగా బెస్ట్ అవార్డులు తీసుకున్నామన్నారు. పనికి సంబంధించి రాజీ లేకుండా వెంటబడి పని చేయించాడని తెలిపారు.కార్మికుల హక్కులు సౌకర్యాలు కూడా అమలు చేశారని అన్నారు. హెల్త్ క్యాంపులు, బట్టలు, కొబ్బరినూనె,చెప్పులు, కరోనా కష్ట సమయంలో మాపనికి గుర్తింపుగా ఇల్లందు పట్టణ ప్రజలందరూ కూడా మాసేవలను గుర్తించి ఈపాలకవర్గం హయాంలో మమ్మలను ప్రోత్సహించి ఈ ఐదు సంవత్సరాల కాలంలో వారు మాపట్ల వ్యవహరించిన తీరుకు కృత జ్ఞతలు తెలియజేస్తున్నామని అన్నా రు. జనవరిలో పదవీకాలం ముగియడంతో చైర్మన్ ను సన్మానించామని అన్నారు. ఇలాంటి చైర్మన్ ను మాకు లభించడం సంతోషాన్ని కలిగించిందన్నారు. ఈ కార్య క్రమంలో, కౌన్సిలర్స్ వారా రవి, అంకపాక నవీన్ మున్సిపల్ కార్మికులు సంధ్య, వరలక్ష్మి, బండారు లక్ష్మి, నాగమణి, వీరస్వామి, నాగరాజు, గొల్లమంద రాములు,అనిల్, ఉప్పరి కృష్ణ, శ్రీధర్ రవి, పాల్గొన్నారు.

# పర్యాటక ప్రాంతంగా ఖమ్మం ఖిల్లా అభివృద్ధి....

**–జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్**

**–ఖిల్లా పైకి వెళ్లే రోప్ వే మార్గం, జాఫర్ బావి పునరుద్ధరణ పనులు, సుందరీకరణ చేసే ప్రాంతాలను సందర్శించిన కలెక్టర్**





**ఖమ్మం (సూర్య బ్యూరో):**
ఖమ్మం ఖిల్లా పైకి వెళ్లేందుకు ఏర్పాటు చేయనున్న రోప్ వే, జాఫర్ బావి అభివృద్ధి తో ఖమ్మం పర్యాటక ప్రాంతంగా మారుతుందని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు. గురువారం ఖమ్మం ఖిల్లా ప్రాంతం పర్యాటక ప్రదేశంగా తీర్చిదిద్దడంలో భాగంగా జాఫర్ బావి పునరుద్ధరణతో పాటు, పర్యాటకులు సురక్షితంగా ఆహ్లాదకర వాతావరణంలో ఖిల్లా పైకి వెళ్లి సందర్శించే విధంగా రోప్ వే ఏర్పాటుకు కలెక్టర్ ఖిల్లా మెట్ల మార్గం ద్వారా అధికారులతో కలిసి ఖిల్లా పైకి వెళ్లి క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఖమ్మం ఖిల్లాకు రోప్ వే ఏర్పాటుకు అనువుగా ఉండే మార్గం, ఎక్విప్మెంట్, ఖమ్మం ఖిల్లాకు రావడానికి రోడ్డు అనుకూలత, పార్కింగ్, టాయిలెట్స్ ఏర్పాటుపై పరిసరాలను తిరిగి కలెక్టర్ అధికారులకు పలు సూచనలు చేశారు.అంతకుముందు జాఫర్ బావిని, బావి వైపు జరుగుతున్న అభివృద్ధి పనులను అదనపు కలెక్టర్ డా. శ్రీజతో కలిసి కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ పరిశీలించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ ఖిల్లాపై పర్యాటకు లకు ఆహ్లాదం కలిగే విధంగా సౌకర్యాలు ఏర్పాటు చేస్తామని తెలిపారు. మంత్రుల ఆదేశాల మేరకు ప్రజలకు అనుకూలంగా, ఖిల్లాకు పూర్వ వైభవం వచ్చే విధంగా తీర్చిదిద్దుతామని అన్నారు. సందర్శకులు ఖిల్లాకు ఎక్కడా కూడా ఇబ్బందులు కలగకుండా వచ్చేలా ఏర్పాట్లతో పాటు ప్రత్యేక హంగులతో లైటింగ్, అనువైన పార్కింగ్ పనులు ప్రారంభిస్తామని వివరించారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్ వెంట జిల్లా పర్యాటక శాఖ అధికారి సుమన్ చక్రవర్తి, అర్బన్ తహసీల్దారు రవికుమార్, మున్సిపల్ కార్పోరేషన్ అధికారులు తదితరులు ఉన్నారు.



# నిరుపేద విద్యార్థినిలకు సైకిల్లు పంపిణీ..



**అన్నపురెడ్డిపల్లి, సూర్య (మేజర్ న్యూస్)–**
మండల పరిధిలోని ఎర్రగుంట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలోని నిరుపేద విద్యార్థినిలకు రోటరీ క్లబ్ ఆఫ్ కొత్తగూడెం ఆధ్వర్యంలో సైకల్లో పంపిణీ చేసినట్లు మండల విద్యావనరుల శాఖ అధికారి, పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఉండేటి ఆనంద్ కుమార్ తెలిపారు. రోటరీ క్లబ్ అధ్యక్షులు పేరం సుజాత పాఠశాలలో గురువారం విద్యార్థినులకు సైకిళ్లను అందజేశారు. ఈ సందర్భంగా ఎంఈఓ మాట్లాడుతూ పాఠశాలలో నిరుపేద, ప్రతిభ, దూర ప్రాంత 5 మంది విద్యార్థినిలను ఎంపిక చేశామని తెలిపారు. అనంతరం రోటరీ క్లబ్ అధ్యక్షురాలు మాట్లాడుతూ పేద విద్యార్థులకు చదువులకు ఆటంకం కలగకుండా, సమయానికి సైకిల్ ద్వారా పాఠశాలకు చేరటానికి రోటరీ క్లబ్ ద్వారా సైకిల్ పంపిణీ చేశామని, అందించిన సైకిల్ ద్వారా పాఠశాలకు వెళ్లి చక్కటి చదువులు చదివి తల్లిదండ్రులు, గ్రామాలకు ఆదర్శవంతులుగా నిలవాలని ఆకాంక్షించారు. అనంతరం రోటరీ క్లబ్ వారు పాఠశాలలో వంట పనివారికి అదనపు జీవనాధారం ఉపయోగపడేలా 2 కట్టు మిషన్లను అందించారు. ఇటీవల నిర్వహించిన సీఎం కప్ ఆటల పోటీల్లో విజేతలైన విద్యార్థులకు పాఠశాల వ్యాయామ ఉపాధ్యాయులు ఎల్ జయరాం బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో రోటరీ క్లబ్ సభ్యులు వి అబ్రహం, ఏ పాపయ్య, పి సురేష్, వీ శేషగిరిరావు, ఉపాధ్యాయులు, విద్యార్థిని, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

# వాలీబాల్ క్రీడా పోటీలను ప్రారంభించిన ఎమ్మెల్యే కోరం కనకయ్య.





**ఇల్లందు టౌన్, సూర్య (మేజర్ న్యూస్)–**
ఇల్లందు మండలం ఒడ్డుగూడెం గ్రామపంచాయతీ పరిధిలోని నెహ్రూ నగర్ లో గురువారం వాలీబాల్ పోటీలను ఇల్లందు శాసనసభ్యులు కోరం కనకయ్య ప్రారంభించారు. ఈ సందర్భంగా శాసన సభ్యులు కోరం కనకయ్య మాట్లాడుతూ క్రీడలు యువకులలో మంచి సత్సంబంధాలను పెంపొందిస్తుందని, ఉత్సాహాన్ని ఉల్లాసాన్ని నింపుతుందని శారీరిక దృఢత్వంతో పాటు మంచి ఆరోగ్యాన్ని పొందవచ్చునని తెలిపారు. ఒడ్డుగూడెం గ్రామ పంచాయతీ ప్రముఖులు వివిధ రకాల ఆటల పోటీలను బాల బాలికలకు నిర్వహించేందుకు ముందుకు రావాలని ఆయన కోరారు. వాలీబాల్ పోటీలు నిర్వహించిన నిర్వాహకులకు ఆయన అభినందనలు తెలిపారు. ఈ పోటీల కార్యక్రమంలో ఇల్లందు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ రాంబాబు, ఇల్లందు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పులి సైదులు, ఇల్లందు వైస్ మాజీ ఎంపీపీ మండల రాము, ఎంపీటీసీ పూణం సురేందర్, వొడ్డు గూడెం మాజీ సర్పంచ్ భాగ్యమ్మ, ఇల్లందు వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ తాటి భిక్షం, సరోజినీ తదితరులు పాల్గొన్నారు.

# భూక్యా వీరభద్రంను అభినందించిన తాండ్ర పెద్ద బ్రహ్మాం

**–పార్టీ అభివృద్ధికి విరాళం అందజేత**



**వైరాసూర్యమేజర్ న్యూస్::**
ఇంటింటి సిపిఐ(ఎం) కార్యక్రమంలో భాగంగా వైరా మున్సిపాలిటీ సిపిఐ (ఎం) సీనియర్ నాయకులు, వైరా మేజర్ పంచాయతీ మాజీ ఉప సర్పంచ్ తాండ్ర పెద్ద బ్రహ్మాం సిపిఐ(ఎం) వైరా డివిజన్ కార్యదర్శి భూక్యా వీరభద్రంకు స్వీట్ తినిపించి అభినందనలు తెలిపారు. అనంతరం ఇంటింటి సిపిఐ(ఎం) కార్యక్రమంలో భాగంగా తాండ్ర పెద్ద బ్రహ్మాం, అనసూర్యమ్మ దంపతులు 1000 రూపాయలు విరాళం అందజేసి పార్టీ అభివృద్ధిని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు సుంకర సుధాకర్, వైరా పట్టణ కమిటీ సభ్యులు గుడిమెట్ల రజిత, కొంగర సుధాకర్, గుడిమెట్ల మోహన్ రావు, భూక్యా విజయ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా అమరజీవి పూర్ణకంటి దేవయ్య సంస్మరణ సభ



**వైరాసూర్యమేజర్ న్యూస్ః-**

వైరా మున్సిపాలిటీ పరిధిలోని గండగలపాడు గ్రామంలో ఇటీవల మరణించిన పార్టీ సీనియర్ నాయకులు అమరజీవి పూర్ణకంటి దేవయ్య సంస్మరణ సభను సిపిఐ(ఎం) పార్టీ గ్రామ శాఖ కార్యదర్శి గుమ్మ నరసింహారావు అధ్యక్షతన గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా పూర్ణకంటి దేవయ్య చిత్రపటానికి పార్టీ సీనియర్ నాయకులు వాసిరెడ్డి విద్యాసాగర్ రావు పూలదండ వేసి నివాళులు అర్పించారు. అనంతరం జరిగిన సంస్కరణ సభలో సీనియర్ నాయకులు మల్లెంపాటి వీరభద్ర రావు, జిల్లా కమిటీ సభ్యులు సుంకర సుధాకర్, పట్టణ కార్యదర్శి చింతనిప్పు చలపతిరావు, వైరా డివిజన్ కార్యదర్శివర్గ సభ్యులు మచ్చా మణి మాట్లాడుతూ జీవితాంతం నిబద్ధతతో పనిచేసే గొప్పతనం కమ్యూనిస్టు పార్టీ సిద్ధాంతానికి ఉందన్నారు. తుదిశ్వాస విడిచే వరకూ వరకు పార్టీ పట్ల విశ్వాసంతో పూర్ణకంటి దేవయ్య ఉన్నారని, పార్టీ ఇచ్చిన పిలుపులో భాగస్వామ్యం అవుతూ చివరి వరకు దేవయ్య పనిచేశారని, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న నిరంకుశ ప్రజావ్యతిరేక విధానాలకు నిరసనగా విస్తృతంగా ప్రజా ఉద్యమాలను నిర్మించడం ద్వారా దేవయకు నిజమైన నివాళులు అర్పించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ(ఎం) నాయకులు మల్లెంపాటి రామారావు, కొంగర సుధాకర్, పారుపల్లి కృష్ణారావు, మల మాగంటి తిరుమలరావు, కామినేని రవి, మల్లెంపాటి ప్రసాదరావు, వెంకటరామయ్య, బొడ్డు నారాయణ, పూర్ణకంటి రామారావు, పూర్ణకంటి ఏసుదాస్, కిన్నెర మోతయ్య, దేవబత్తిని నరసింహారావు, పాపకంటి రాంబాబు, పల్లెబోయిన కృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

# అఖిల భారత యాదవ మహాసభ క్యాలెండర్ ఆవిష్కరణ



**ఖమ్మం, సూర్య (మేజర్ న్యూస్):**

అఖిల భారత యాదవ మహాసభ ఖమ్మం జిల్లా కార్యాలయంలో తెలంగాణ రాష్ట్ర అఖిలభారత యాదవ మహాసభ క్యాలెండర్ ను ఖమ్మం జిల్లా అఖిల భారత యాదవ మహాసభ జిల్లా గౌరవ అధ్యక్షులు మేకల మల్లి బాబు యాదవ్, జిల్లా అధ్యక్షులు చిలకల వెంకట నరసయ్య, జిల్లా యాదవ యువజన అధ్యక్షులు చిత్తారు సింహాద్రి యాదవ్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మల్లిబాబు యాదవ్ మాట్లాడుతూ, ఇటీవల తెలంగాణ రాష్ట్ర కార్యవర్గ సమావేశం జరిగిందని, యాదవులకు జనాభా ప్రాతిపదికన రాజకీయ పరంగా నష్టం జరుగుతూ ఉందని, మన ఐక్యతతో ప్రభుత్వాలకు పార్టీలకు మన సత్తా చూపించాల్సిన అవసరం ఉందని తీర్మానం చేశారని, దానికి అనుగుణంగా జిల్లాల వ్యాప్తంగా తెలంగాణలోఅఖిల భారత యాదవ మహాసభ ఆధ్వర్యంలో ధర్నాలు ఆందోళన కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని,ఖమ్మం జిల్లాలో కూడా భవిష్యత్తులో అలాంటి కార్యక్రమాలు చేపట్టవలసిన అవసరం ఉందని తెలిపారు. వక్తలు మాట్లాడుతూ యాదవులకు, యాదవుల సమస్యలపై గత ప్రభుత్వం చేపట్టిన కార్యక్రమాలను కొనసాగించాలని, లేనిపక్షంలో అఖిల భారత యాదవ మహాసభ ఆధ్వర్యంలో యాదవులంతా ఏకత్రాటి పై నిలిచి పార్టీలు వర్గాలకతీతంగా, ఉద్యమించాల్సిన అవసరం ఉందని, తక్షణమే ఎన్సీడీసీ పథకాన్ని పునరుద్ధరించాలని, ఎన్.ఎల్.ఎం.పథకంలో బ్యాంక్ గ్యారంటీ లేకుండా మంజూరు చేయాలని, ప్రమాదవశాత్తు మరణించిన గొర్రెల పెంపకం దారులకు 10 లక్షలు ఎక్స్గ్రేషియా ప్రకటించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో దుబాకుల శ్రీనివాస్ చేతుల నాగేశ్వరరావు, బొల్లి కొమరయ్య కనక బండి విజయలక్ష్మి , తొడేటి లింగరాజు మేకల నాగేశ్వరరావు మొరిమేకల కోటయ్య, సత్తి వెంకన్న బండార్ ప్రభాకర్, మలుపుల గణేష్ ఫంకు మురళి, రాగం కోటేష్, తుప్పతి రవికుమార్, మరియు పాల్గొన్నారు.

# గిరిజన గురుకుల విద్యాసంస్థలలో ఔట్ సోర్సింగ్ నియామకాల అక్రమాలపై విచారణ జరిపించాలి

## -ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి టి. ప్రవీణ్



**ఖమ్మం, సూర్య (మేజర్ న్యూస్):**

భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ జిల్లా ముఖ్య కార్యకర్తల సమావేశం నగర కేంద్రంలోని సుందరయ్య భవనంలో జిల్లా ఉపాధ్యక్షులు సాయి శేషు అధ్యక్షతన నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా కార్యదర్శి టి. ప్రవీణ్ మాట్లాడుతూ,రాష్ట్ర వ్యాప్తంగా గిరిజన గురుకులాలలో అవసరం లేకున్నా, అవసరం ఉందనే పేరుతో ఔట్ సోర్సింగ్ ఏజెన్సీల ద్వారా కాకుండా గిరిజన సంక్షేమశాఖ ముఖ్య కార్యదర్శి పెషి ద్వారా 40 ఔట్ సోర్సింగ్ ఉద్యోగాలను సృష్టించి అక్రమంగా నియమించారని,ఇందులో పెద్ద ఎత్తున అక్రమాలకు పాల్పడి కోట్లాది రూపాయల డబ్బులు చేతులు మారాయని విమర్శించారు.ఈ అక్రమాలపై సమగ్రమైన విచారణకు ఆదేశించాలని భారత విద్యార్థి ఫెడరేషన్(ఎస్ఎఫ్ఐ) డిమాండ్ చేస్తుందన్నారు.గిరిజన సంక్షేమ విద్యాసంస్థలలో ఔట్ సోర్సింగ్ పేరుతో ఏలాంటి నోటిఫికేషన్ ఇవ్వకుండా ఉద్యోగాలు భర్తీ చేశారని, గుట్టు చప్పుడు కాకుండా రాష్ట్ర వ్యాప్తంగా 40 ఔట్ సోర్సింగ్ ఉద్యోగాలను మంజూరు చేస్తూ ఆర్.సి.నెం:ఏ1/1217/2024 నవంబర్14వ తేదీన గిరిజన సంక్షేమ శాఖ కార్యదర్శి పేరుతో నియమాకాలను చేశారని ఆరోపించారు.సాధారణంగా ప్రభుత్వ మార్గదర్శకాలు ప్రకారం ఏదైనా ఒకశాఖలో ఔట్ సోర్సింగ్ లేదా కాంట్రాక్టు నియమాకాలను జరపాలంటే అనుమతి పొందిన ఏజెన్సీ ద్వారా చేస్తారు కానీ ఈ ప్రోసిజర్ పాటించకుండా గురుకుల శాఖ ద్వారా నియామకాలు జరపడం అంటేనే అనేక అనుమానాలు ఉన్నాయన్నారు. ఒక్కోక పోస్టుకు 2లక్షల నుండి5లక్షల రూపాయల అవినీతికి పాల్పడ్డారని ఆరోపణలు ఉన్నాయన్నారు. ఈ అవినీతి, అక్రమాలకు అన్ని గిరిజన శాఖలో కొంత మంది అధికారులు ప్రమేయం ఉంది. వీరికి అశాఖ ముఖ్యకార్యదర్శి బందువు ద్వారా శాఖధికారులపై ఒత్తిడి చేసి ఇదంతా చేసారనే ఆరోపణలు ఉన్నాయనారు.క్రింద స్థాయిలో విద్యాసంస్థల ప్రిన్సిపాల్స్ కూడా ఏజెన్సీల ద్వారా నియామకాలు జరపకుండా ,ప్రత్యక్షంగా నింపితే వారికి వేతనాలు యే ఖాతా నుండి చెల్లింపు చేయాలో తెలియక అయోమయ స్థితిలో ఉన్నారన్నారు. ప్రిన్సిపాల్స్ ఈ ఉద్యోగాలు పోందిన వారిని జాయిన్ చేసుకోవాలని ఒత్తిడి చేస్తున్నారని వాపోతున్నారు.ఉమ్మడి నల్గొండ జిల్లాలో ఎమ్మెల్యేలు సిఫార్సు చేశారనే పేరుతో 5పోస్టులు మంజూరు చేయడాన్ని బట్టి చూస్తే దీనిలో రాజకీయ నాయకులు ప్రమేయం, కోట్లాది రూపాయల అవినీతి జరిగినట్లు తెటతెల్లం అవుతుందన్నారు ఈ అంశంపై రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే స్పందించి గిరిజన శాఖలో గురుకులాలలో జరిగిన అవినీతి, అక్రమాలపై విచారణకు ఆదేశించి, దోషులు ఎంతటివారైనా కఠినంగా శిక్షించాలని కోరారు. లేనియెడల రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళనలకు పూనుకుంటామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు రాజు నగర నాయకులు వినోద్, మనోజ్, త్రినాథ్, సాయి తదితరులు పాల్గొన్నారు.

# సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు పంపిణీ



**మధిర, సూర్య మేజర్ న్యూస్:**

మధిర నియోజకవర్గంలో రాష్ట్ర డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క చొరవతో పలువురికి మంజూరైన ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను గురువారం స్థానిక కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో అందజేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క నేతృత్వంలోని రాష్ట్ర ప్రభుత్వం బడుగు, బలహీన వర్గాల సంక్షేమం, ఆరోగ్యం పట్ల పూర్తి భరోసా కల్పిస్తోందని అన్నారు. ప్రాణాపాయ స్థితిలో ఉన్న నిరుపేదలకు ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా చికిత్సకు తగిన ఆర్థిక సాయం అందిస్తోందని పేర్కొన్నారు. సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా రాష్ట్రవ్యాప్తంగా ఎందరో నిరుపేదల ప్రాణాలు నిలబడుతున్నాయని అన్నారు. రాష్ట్రంలో వైద్యం, విద్యకు తెలంగాణ ప్రభుత్వం పెద్దపీట వేస్తున్నారని అన్నారు.ఈ కార్యక్రమంలో మధిర మండల ఎస్సీ సెల్ అధ్యక్షుడు దారా బాలరాజు, మండల యువజన కాంగ్రెస్ నాయకులు అద్దంకి రవికుమార్ పట్టణ మైనార్టీ సెల్ అధ్యక్షుడు షేక్ జహంగీర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు నిడమనూరి వంశీకృష్ణ, ఆదిమూలం శ్రీనివాసరావు,రామారావు మైలవరపు చక్రి ఆత్కూరు గ్రామ శాఖ అధ్యక్షుడు బొల్లె పోగు సత్యానందం కోట రవిచంద్ర భూపాల్ తదితరులు పాల్గొన్నారు

# గురుకుల బాలికల పాఠశాలలో ప్యానల్ ఇన్స్పెక్షన్..



**బోనకల్, సూర్య (మేజర్ న్యూస్):**

మండల కేంద్రమైన బోనకల్ లోని తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల బాలికల పాఠశాలలో విద్యార్థులకు బోధించే విధానంపై గురువారం మండల విద్యాశాఖ అధికారి దామాల పుల్లయ్య, పలు పాఠశాలల ఉపాధ్యాయులు ప్యానల్ ఇన్స్పెక్షన్ నిర్వహించారు. పాఠశాలలోని విద్యా బోధన పద్ధతులు, పాఠశాలకు సంబంధించిన రికార్డులను వారు పరిశీలించారు. అనంతరం మధ్యాహ్న భోజనాన్ని, పరిసరాల పరిశుభ్రత, వ్యక్తిగత పరిశుభ్రత పై దృష్టిని సారించి, విద్యార్థులకు నాణ్యమైన భోజనాన్ని అందించాలని వారు సూచించారు. ప్రతి పాఠశాలలలో ఫ్యానల్ ఇన్స్పెక్షన్ నిర్వహించి, ఆయా పాఠశాలల వసతులపై వారికి అవగాహన కలిగే అవకాశం ఉందన్నారు. ప్యానల్ ఇన్స్పెక్షన్ రిపోర్టును జిల్లా విద్యాశాఖ అధికారులకు పంపినట్లు ఎంఈఓ దామాల పుల్లయ్య తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

# పలు కుటుంబాల పరామర్శ

## – జిల్లా పరిషత్ మాజీ చైర్మన్ లింగాల కమల్ రాజు





**మధిర, సూర్య మేజర్ న్యూస్:**

మధిర పట్టణ పరిధిలోని జిలుగుమాడు గ్రామంలో ఇటీవల అస్వస్థకు గురైన పలు కుటుంబాలను జిల్లా పరిషత్ మాజీ చైర్మన్ లింగాల కమల్ రాజ్ గురువారం పరామర్శించారు. పరామర్శించిన వారిలో వీరంశెట్టి సీతారామయ్య యన్నం కోటేశ్వరరావు తండ్రి యెన్నం వెంకట్రావు, చిన్నం కృష్ణకుమారి మరియు కొండా. ఈ కార్యక్రమంలో మధిర మార్కెట్ మాజీ చైర్మన్ చిత్తారు నాగేశ్వరరావు, పట్టణ కార్యదర్శి అరిగే శ్రీనివాసరావు, మున్సిపల్ కౌన్సిలర్ యెన్నంశెట్టి అప్పారావు, మండల కార్యదర్శి బొగ్గుల భాస్కర్ రెడ్డి, పట్టణ నాయకులు ఉమామహేశ్వర్ రెడ్డి, ఆళ్ల నాగబాబు, పరీషా శ్రీనివాసరావు, నాగులవంచ రామారావు, చీరాల రాంబాబు, ఖురేషి, మీరా, దోర్నాల కోటేశ్వరరావు,రంకేమల్ల నాగేశ్వరావు, గాలి నాగేశ్వర్రావు, వీరంశెట్టి కృష్ణ, కొంగల దేవదాసు మరియు బిఆర్ఎస్ పార్టీ ముఖ్య నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# అన్నం శ్రీనివాస్ సేవలు మరువలేనివి



**ఖమ్మం, సూర్య (మేజర్ న్యూస్):**
స్థానిక ఏ ఎస్ ఆర్ ప్రభుత్వ జూనియర్ కళాశాల శాంతినగర్ ఖమ్మం నందు ఇంటర్మీడియట్ చదువుతున్న విద్యార్థిని విద్యార్థులకు మోటివేషన్ క్లాస్ ను ప్రిన్సిపాల్ ఆర్ గోవిందరావు ఆధ్వర్యంలో ఏర్పాటు చేయడం జరిగింది . ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సేవా బాంధవుడు , అన్నం ఫౌండేషన్ చైర్మన్ అన్నం శ్రీనివాసరావు గౌరవ అతిథిగా విచ్చేశారు . ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన ఇంటర్ డీఐఈఓ రవిబాబు మాట్లాడుతూ, మానవతా విలువలు కనుమరుగవుతున్న నేటి సమాజంలో కులమతాలకు అతీతంగా ఎందరికో అన్నం ఫౌండేషన్ తరఫున సేవలు అందిస్తూ , ఎన్నో అనాధ శవాలకు తమ సొంత ఖర్చులతో అంత్యక్రియలు నిర్వహించి అనాధాశ్రమం నిర్వహిస్తూ ముందుకు వెళుతున్న అన్నం శ్రీనివాసరావు సేవలు ప్రభుత్వం గుర్తించి ఇంటర్మీడియట్ ద్వితీయ సంవత్సరం ఇంగ్లీష్ పుస్తకంలో వారి గురించి ముద్రించటం నిజంగా అభినందనీయం అని పేర్కొన్నారు.అన్నం శ్రీనివాసరావు మాట్లాడుతూ, చిన్నతనం నుంచి ఎన్నో కష్టాలను అధిగమిస్తూ తన తల్లిదండ్రుల ఆశీస్సులతో ఈ సమాజానికి ఎంతో కొంత సేవ చేయాలి అనే దృక్పథంతో ఇటువంటి సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని విద్యార్థులు తమ తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకుని వచ్చే విధంగా , సమాజం పట్ల అవగాహనతో మెలగాలని కోరారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ ఆర్ గోవిందరావు మాట్లాడుతూ కరోనా లాంటి క్లిష్ట పరిస్థితులలో అన్నం ఒక ఫ్రంట్ లైన్ వారియర్ గా నిలుచుని సాహసోపేతమైనటువంటి కార్యక్రమాలు ఎన్నో నిర్వహించి అందరికీ ఆదర్శంగా నిలిచారని వారి సేవలను కొనియాడారు.వారి సేవలను గుర్తించి కళాశాల తరుపున అన్నం శ్రీనివాసరావు ను ఘనంగా సన్మానించుకొనుట జరిగింది . ఈ కార్యక్రమంలో విశిష్ట అతిథిగా శాంతినగర్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు కృష్ణ కుమారి , ఇన్చార్జి డాన్ బోస్కో , కళాశాల అధ్యాపక అధ్యాపకేతర సిబ్బంది పాల్గొన్నారు .

# వీరనారీమణుల ఆధ్వర్యంలో ఘనంగా ఫాతిమా షేక్ జయంతి



**ఖమ్మం, సూర్య (మేజర్ న్యూస్):**
భారతదేశ తొలి ముస్లిం మహిళ ఉపాధ్యాయులు , ప్రముఖ సంఘ సంస్కర్త ఫాతిమా షేక్ , జయంతి కార్యక్రమాన్ని గురువారం వీరనారీమణుల ఆశయ సాధన సమితి ఆధ్వర్యంలో సమితి కార్యదర్శి స్పందన నేతృత్వంలో ఘనంగా నిర్వహించారు. తొలుత ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి , నివాళులు అర్పించారు. కేక్ కట్ చేసిన అనంతరం సమితి అధ్యక్షురాలు ఉపేంద్ర బాయి , ప్రధాన కార్యదర్శి జ్యోతి , ఉపాధ్యక్షురాలు త్రివేణి , గౌరవ సలహాదారులు సుశీల బాయి , ముఖ్య అతిథులు రావుల వెంకటేశ్వర్లు , బత్తిన శ్రీనివాస్ మాట్లాడుతూ ఫాతిమా షేక్ సేవలను కొనియాడారు. 1831లో మహారాష్ట్ర పూనే లో జన్మించిన ఫాతిమా షేక్ ఆనాడు పూలే దంపతులతో కలిసి మహిళల విద్య కోసం కృషి చేశారని పేర్కొన్నారు. పూలే దంపతులకు తన దగ్గరే ఆశ్రయం కల్పించి , సంఘ సంస్కరణ కార్యక్రమంలో చురుకుగా పాల్గొన్నారన్నారు.ఆమె ఆశలను ఆశయాలను కొనసాగించడమే నిజమైన నివాళి అని ఈ సందర్భంగా వక్తలు కొనియాడుతూ మహిళలు సావిత్రిబాయి పూలే తో పాటు ఫాతిమా షేక్ ఆశయాలను కొనసాగించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సమితి నాయకులు కవిత, ప్రమీల, భవాని, కృష్ణవేణి, సుజాత ,ఝాన్సీ, అనిత, సంధ్య, కల్పన, జాన్ బీ ,సుభద్ర ,అనురాధ, నాగేంద్ర, విజయ, పగిడిపల్లి నాగేశ్వరరావు, జావేద్ , రవీందర్ నాయక్ పాల్గొన్నారు.

# ఔదార్యం చాటుకున్న మాజీ ఎమ్మెల్యే సండ్ర

## – శ్రీనివాసును పరామర్శించిన సండ్ర



**కల్లూరు సూర్య మేజర్ న్యూస్ జనవరి 9 :**
పట్టణంలో సంకల్ప హాస్పిటల్ నందు గత 8 రోజులు నుంచి గుండె వ్యాధి తో బాధపడుతూ ఖమ్మం లో గల ప్రముఖ వైద్యులు వేము గంగరాజు అతనికి వైద్యం అందిస్తున్న విషయాన్ని చరవాణి ద్వారా తెలుసుకున్న మాజీ ఎమ్మెల్యే సండ్ర ఎప్పటికప్పుడు అతని ఆరోగ్య పరిస్థితిలు గురించి వైద్యుల ద్వారా ఎప్పటి కప్పుడు తెలుసుకొని వారికి సూచనలు సలహాలు ఇస్తూ ఆధ్వర్యంలో చాటుకున్నారు. మాజీ ఎమ్మెల్యే సండ్ర అన్నారుగూడెం గ్రామానికి చెందిన ఇస్సేపల్లి శ్రీనివాస్ జనవరి నాల్గవ తారీఖున ఆరోగ్యం బాగోలేక ఖమ్మం సంకల్ప హాస్పిటల్ యందు వైద్యం కొరకు హాస్పటల్లో వైద్యులు వేము గంగరాజు శ్రీనివాస్ సంప్రదించారు.అక్కడి వైద్యులు అన్ని పరీక్షలు చేసి గుండె వ్యాధి తో బాధపడుతున్న శ్రీనివాస్ ను వేణు వెంటనే ఆపరేషన్ చేయిస్తేనే ఫలితం ఉంటుంది లేదంటే పరిస్థితి చాలా విషమంగా ఉంటుందని వైద్యులు వెల్లడించారు అదే క్రమంలో వెంటనే వైద్యులు వేము గంగరాజు, డాక్టర్ సీతారాం ఆధ్వర్యంలో ఆపరేషన్ చేసి వారిని ప్రాణాపాయము నుంచి కాపాడినారు. ఈ విషయమై స్థానిక మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య అతని ఆరోగ్య పరిస్థితి వైద్యులతో అదే విధంగా శ్రీనివాస్ కుటుంబ సభ్యులతో చరవాణి ద్వారా ఆరోగ్య పరిస్థితి ఎప్పటి కప్పుడు తెలుసుకుంటూ అతను త్వరిత గతిన కోలుకోవాలని కుటుంబ సభ్యులకు మనో ధైర్యాన్ని నింపారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎస్ న్యూస్ ఛానల్ శ్రీనివాస్ కోలుకొని తొందరగా ఇంటికి వెళ్లాలని కుటుంబ సభ్యులకు అందరితో కలిసిమెలిసి ఉండాలి అని ఈ సందర్భంగా సండ్ర తెలియజేసినారు. దీనిని బట్టి మంచితనానికి మించింది లేదంటూ ప్రజలు సండ్రవెంకటవీరయ్య కు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

# వెలుగు ఏపీఎం గా 'కట్టా' బాధ్యతలు స్వీకరణ



**బోనకల్, సూర్య (మేజర్ న్యూస్):**
మండల ఐకెపి ఏపీఎంగా పనిచేసిన పద్మలత ఖమ్మం రూరల్ కు బదిలీ అయిన నేపద్యంలో ఆమె స్థానంలో గురువారం కట్టా సురేంద్ర బాబు నూతనంగా బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డ్వాక్రా సంఘాల బలోపేతానికి కృషి చేస్తానని అన్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలను డ్వాక్రా మహిళలకు వివరిస్తానని తెలిపారు. సంఘాలలో నగదు రికవరీ పై దృష్టి సారిస్తానని ఆయన పేర్కొన్నారు.

# బనిగండ్లపాడు ప్రభుత్వ జూనియర్ కళాశాల పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమావేశం



**ఎర్రుపాలెం, సూర్య మేజర్ న్యూస్ :-**
మండల పరిధిలోని బనిగండ్లపాడు ప్రభుత్వ జూనియర్ కళాశాలలో 1979 సంవత్సరం,1981 సంవత్సరం లో ఇంటర్మీడియట్ పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమావేశం బుధవారం నిర్వహించారు. 100 మంది పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు. ముందుగా విద్యా ప్రదాత ఖమ్మం జిల్లా తొలి మాజీమంత్రి సిద్ధారెడ్డి విగ్రహం వరకు ర్యాలీ గా వెళ్లి శీలం సిద్ధారెడ్డి విగ్రహానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. పాఠాలు నేర్పిన గురువులను ఘనంగా సన్మానించారు. పాత జ్ఞాపకాలను గుర్తు తెచ్చుకొని ఒకరినొకరు ఆలింగనం చేసుకున్నారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సమావేశంలో గురువులు పైడిపల్లి సత్యనారాయణ, శీలం సూరిబాబు రెడ్డి, కళ్యాణం కృష్ణయ్య,ముల్కలపల్లి. మోహన్ రావు,యస్.ప్రకాష్ , డాక్టర్ వివి.ఎల్ఎన్.శర్మ, డాక్టర్ సంధ్యారాణి, డాక్టర్ పెరుమాళ్ . పాపారావు, సముద్రాల లక్ష్మీపతిరావు లు మాట్లాడుతూ క్రమశిక్షణతో కూడిన విద్యను అలవర్చుకోవడం వల్ల జీవితంలో వివిధ రంగాల్లో ఉద్యోగాలు సాధించినందుకు... చదువు నేర్పిన గురువులకు మాకు ఎంతో సంతోషంగా ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు డి. సత్యనారాయణ రెడ్డి, వేమిరెడ్డి. జగన్మోహన్ రెడ్డి, యరమల. శ్రీనివాస్ రెడ్డి,జె.లక్ష్మణరావు, కోనా.బాబురావు, కే వెంకటేశ్వర్లు, ఎస్. రవికుమార్, ఏజె ప్రతాపరెడ్డి, కోనా.సుందరామయ్య, బొగ్గుల.రామచంద్రారెడ్డి,లక్కిరెడ్డి. అప్పిరెడ్డి, వేములపల్లి ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# దిద్దుపూడిలో ఘనంగా ముగ్గుల పోటీలు

## –బహుమతులు అందజేసిన మాజీ ఎమ్మెల్యే డాక్టర్ బానోత్ చంద్రావతి



**వైరాసూర్యమేజర్ న్యూస్::–**
వైరా మున్సిపాలిటీ పరిధిలోని 15వ వార్డులో సంక్రాంతి సందర్భంగా ముగ్గుల పోటీ నిర్వహించారు ఈ ముగ్గుల పోటీకి ముఖ్యఅతిథిగా వైరా నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే డాక్టర్ బానోత్ చంద్రావతి పాల్గొన్నారు ఈ సందర్భంగా చంద్రావతి మాట్లాడుతూ నూతన సంవత్సరం మొట్టమొదటి పండుగ సంక్రాంతిని ప్రతి ఒక్కరూ ఘనంగా జరుపుకోవాలని రైతులు పండించిన పంట ఇంటికి వచ్చే తరుణంలో ఆహ్లాదకరంగా జరుపుకునే ఈ పండుగను ఆస్వాదించాలని మనస్ఫూర్తిగా కోరుకున్నారు. వైరా నియోజకవర్గ ప్రజలందరికీ ముందుగా సంక్రాంతి శుభాకాంక్షలు తెలియజేశారు. అదేవిధంగా విజేతలకు బహుమతులు ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో ఈ కార్యక్రమంలో వార్డు కౌన్సిలర్ గుడిపూడి సురేష్ మాచర్ల నాగభూషణం, మాజీ సర్పంచ్ కొత్త వెంకటేశ్వర్లు, జిల్లా కోఆప్షన్ సభ్యులు లాల్ మహమ్మద్, లయన్స్ క్లబ్ ప్రతినిధులు పెనుగొండ ఉపేందర్ రావు, వెంకటేశ్వరరావు చింతోజు నాగేశ్వరావు, రామ్ గోపాల్ దాస్,బుచ్చి రామారావు, వాసిరెడ్డి భారతి, హనుమాయమ్మ, వాసవి, తదితరులు పాల్గొన్నారు

# నూతన ట్రాన్స్ఫార్మర్స్ ఏర్పాటు..



**కొణిజర్ల సూర్య (మేజర్ న్యూస్)..**
విద్యుత్ వినియోగం పెరగడం వలన దానిని అధిగమించేందుకు 8.5లక్షల రూపాయల వ్యయంతో 4సింగిల్ ఫెజ్ 25కెవిఎ ట్రాన్స్ఫార్మర్స్ లను గురు వారం ఏర్పాటు చేసారు.పెద్దగోపతి సబ్ స్టేషన్ పరిధిలోని ఆపరేషన్ సెక్షన్ లో గల అనంతారం,అన్నవరం,తో పాటు పెద్దమునగాల గ్రామాల్లో వున్న గృహములలో రోజు రోజు విద్యుత్ వినియోగం పెరగడం వలన ప్రస్తుతం వున్న 15 కెవిఏ ట్రాన్స్ఫార్మర్స్ లో అధిక లోడు పడకుండా వచ్చేది సమ్మర్ ను దృష్టిలో పెట్టుకొని ఈ నిర్ణయం తీసుకున్నట్లు డి ఈ ఆపరేషన్ ఖమ్మం నంబూరి.రామారావు దగ్గర ఉండి పరిశీలించారు.ఈ కార్యక్రమంలో ఏడీఈ తిలక్, ఎ ఈ రాయల .సురేష్,సిబ్బంది నరసింహారావు,పుల్లారావు రైతులు పాల్గొన్నారు.

# సఖి జాతీయ మహిళా మండలి ఆధ్వర్యంలో ఘనంగా సంక్రాంతి ముగ్గులు

**-నేషనల్ ఫౌండర్ అండ్ చైర్మన్ నరాల సత్యనారాయణ**
**-ముఖ్య అతిథులుగా హాజరైన**
**-1.56 వ డివిజన్ కార్పొరేటర్ పైడిపల్లి రోహిణి సత్యనారాయణ**
**-2.55 వ డివిజన్ కార్పొరేటర్ మోతవరపు శ్రావణి సుధాకర్**



**ఖమ్మం, సూర్య (మేజర్ న్యూస్):**
ఖమ్మం సెంట్రల్ ఆఫీసులో సంక్రాంతి పర్వదిన సందర్భంగా సఖి జాతీయ మహిళా మండలి ఆధ్వర్యంలో ఘనంగా సంక్రాంతి ముగ్గుల పోటీని నిర్వహించడం జరిగింది తెలుగువారి సాంప్రదాయాలైన సంక్రాంతి పండుగ సందర్భంగా మహిళలు ముగ్గులతో ఇంటిని అలంకరిస్తూ, బంధువులతో పిండి వంటలతో సందడి సందడి చేస్తూ ఉంటారు రైతులకు పంట చేతికి వచ్చి కుటుంబాలన్నీ చాలా సంతోషంగా ఉంటాయి. సంక్రాంతి, భోగి, కనుమ పండుగలు తెలుగువారికి ఎప్పటికీ విడిపోని పండుగలు. తెలుగువారి ఆచార సంప్రదాయాలకు ప్రతీక బంధువులతో, స్నేహితులతో, చుట్టాలతో, అల్లుళ్ళతో, ఆడబిడ్డలతో, ప్రతి ఇల్లు సంక్రాంతి పర్వదినాన కళకళలాడుతూ ఉంటుంది ఖమ్మం సఖి జాతీయ మహిళా మండలి సోదరీమణులు చూడ ముచ్చటగా ముగ్గులు వేస్తూ సంక్రాంతి పండుగను సఖి జాతీయ మహిళా మండలి సెంట్రల్ ఆఫీసులో ఘనంగా నిర్వహించడం జరిగింది. వారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను సంక్రాంతి ముగ్గుల పోటిలో మొదటి బహుమతిని సుబ్బకోటి రేణుక, రెండవ బహుమతిని దుగ్గిరాల కోటేశ్వరి, మూడవ బహుమతిని సున్నం దీప్తి, నాలుగవ బహుమతిని శ్రీలక్ష్మి, రమాదేవి గెలుచుకోవడం జరిగింది. పాల్గొన్న ప్రతి ఒక్కరికి కన్సోలేషన్ గిఫ్ట్స్ ఇవ్వడం జరిగింది.
ఈ కార్యక్రమంలో నేషనల్ కో చైర్ పర్సన్ అనికా గౌరీ, నేషనల్ ట్రెజరర్ రాయల సంధ్య, నేషనల్ కన్వీనర్ దండముడి గిరిజ, నేషనల్ ఇన్చార్జ్ షేక్ చాంద్ బి, ఖమ్మం జిల్లా ఇంచార్జ్ నేషనల్ ఆర్గనైజింగ్ సెక్రటరీ రణబోతుల ఉమా, నేషనల్ ఆర్గనైజింగ్ సెక్రటరీ దుగ్గిరాల కోటీశ్వరి, నేషనల్ సెక్రటరీ మహేశ్వర పు మాధవి, నేషనల్ జాయింట్ సెక్రటరీ ఊటుకూరు సింధు, నేషనల్ జాయింట్ సెక్రటరీ సున్నం దీప్తి, నేషనల్ కో కన్వీనర్ షేక్ సోనీ, నేషనల్ కమిటీ మెంబర్స్ మరియు ఖమ్మం జిల్లా ప్రోగ్రామ్ ఇన్చార్జెస్ సుబ్బకోటి రేణుక, శ్రీలక్ష్మి, సిరిపాల నాగమణి, కల్వకుంట్ల శాంతి, కేశవపట్నం రాజ్యలక్ష్మి, జీత్ సంగీత, చెరుకు రేణుక, కమల, స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ స్వరూప, స్టేట్ వైస్ ప్రెసిడెంట్ సుందరి, వేగినాటి ఉమాదేవి, సుబ్బకోటి సరోజిని పాల్గొన్నారు.

# మాదిగ జేపీసీ ఖమ్మం జిల్లా యూత్ అధ్యక్షుడు గా రాంబాబు నియామకం...



**కూసుమంచి సూర్య మేజర్ న్యూస్.**
మాదిగ జేఏసీ ఖమ్మం జిల్లా యూత్ అధ్యక్షుడిగా పాలేరు నియోజకవర్గం, ఖమ్మం రూరల్ మండలంకి చెందిన రాయల రాంబాబుని మాదిగ జేఏసీ ఫౌండర్, ప్రెసిడెంట్,తెలంగాణ రాష్ట్ర తొలి ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు డాక్టర్ పడమర్తి రవి నియామాక పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఖమ్మం జిల్లా మాదిగ జేఏసీ నూతన అధ్యక్షులు రాయల రాంబాబు మాట్లాడుతూ పదవి బాధ్యతలు ఇచ్చిన పీడమర్తి రవికి ధన్యవాదములు తెలిపారు.

# నిరుపేదల పాలిట ఓ వరం సీఎంఆర్ఎఫ్ పథకం



**బోనకల్, సూర్య (మేజర్ న్యూస్):**
నిరుపేదల పాలిట సీఎంఆర్ఎఫ్ పథకం ఓ వరం అని కాంగ్రెస్ పార్టీ నాయకులు సూర్యదేవర సుధాకర్ అన్నారు. బుధవారం మం డల పరిధిలోని నారాయణపురం గ్రామంలో వివిధ కారణాల వల్ల బాధపడుతున్న భాదితులు మిరియాల సీతయ్య కు రూ.42,000, కొమ్మినేని అనితకు రూ. 22,000 సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను ఆ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు బత్తినేని తిరుపతయ్యతో కలిసి అందించారు. ఈ సందర్భంగా సూర్యదేవర సుధాకర్ మాట్లాడుతూ పేద వాళ్ల వైద్యానికి ఆర్థిక సాయం అందించినందుకు సీఎంరేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం మల్లు భట్టివిక్రమార్కకు కృతజ్ఞతలు తెలిపారు. అనారోగ్యం, ప్రమాదాల బారిన పడి ఆసుపత్రులలో చికిత్స పొందుతున్న పేద, మధ్య తరగతి ప్రజలకు సీఎంఆర్ఎఫ్ పథకం ఆర్థికంగా భరోసా కల్పిస్తోందని తెలిపారు. అర్హులైన ప్రతి ఒక్కరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. బాధిత కుటుంబాలకు సీఎంఆర్ఎఫ్ చెక్కులు అదే విధంగా కృషిచేసిన టీపీసీసీ సభ్యులు శ్రీ పైడిపల్లి కిషోర్ కుమార్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు గాలి దుర్గారావు, మాజీ జెడ్పిటిసి మోదుగు సుధీర్ బాబు, నారాయణపురం గ్రామ క్లస్టర్ ఇంచార్జి చేబ్రోలు వెంకటేశ్వరరావు,నారాయణపురం కాంగ్రెస్ పార్టీ నాయకులు కరివేద సుధాకర్, ,గ్రామ యూత్ అధ్యక్షుడు బండి పవన్ లకు ప్రత్యేకకృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కోట శ్రీనివాసరావు, శ్రీరంగం సత్యనారాయణ, కుంటముక్కల ప్రభాకర్ రావు, కోట యువరాజు, కోట శరాబంది, కోట కిషోర్, కుంటముక్కల వెంకటేశ్వర్ రావు, నరసిం శెట్టి నరేష్, తదితరులు పాల్గొన్నారు.

# వీరనారి సావిత్రి బాయి పూలే మహిళా సంఘం ఆధ్వర్యంలో షేక్ ఫాతిమా జయంతి వేడుకలు

**ఖమ్మం, సూర్య (మేజర్ న్యూస్):**
వీరనారి సావిత్రిబాయి పూలే మహిళా సంఘం ఆధ్వర్యంలో ఖానాపురం హవేలీ వెంకటేశ్వర స్వామి ఆర్చ్ దగ్గర ఆఫీసు నందు షేక్ ఫాతిమా 194వ జయంతి సిహెచ్ సత్యవతి అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా వీరనారి సంఘం జిల్లా అధ్యక్షులు పి ఆర్ దేవి మాట్లాడుతూ, మహారాష్ట్రలోని పూణేలో 1831 జనవరి 9న షేక్ ఫాతిమా జన్మించారని ,భారతదేశంలోనే తొలి ముస్లిం ఉపాధ్యాయురాలుగా చరిత్రకెక్కింది కానీ ఫాతిమా గురించి ఎక్కడ ఎవరు కూడా ఈనాటి వరకు చెప్పలేదని ఆమె ఉనికి గుర్తించలేదని అన్నారు. సావిత్రిబాయి పూలేతో పాటు తను కూడా చదువుకొని ఎక్కడైతే చదివిందో అదే స్కూల్లో ముంబైలో ఉపాధ్యాయురాలుగా స్కూలు కరస్పాండెంట్ గా తను ఈ సమాజానికి సేవలు అందించారని కొనియాడారు. ముస్లిం అంటే ఇంటి నుంచి కూడా బయటకు రాని వారై ఉన్నప్పటికీ తను అన్న సహాయంతో విద్యనభ్యసించడమే కాకుండా సావిత్రిబాయి లాగా తను కూడా సమాజానికి సేవ చేయాలనే ఆనాడే నిశ్చయించుకుంది కనుక ఈరోజు చరిత్రకెక్కిందని అన్నారు .సావిత్రిబాయి ఫాతిమా షేక్ ఇద్దరూ కలిసి ఎడ్యుకేషనల్ ట్రైనింగ్ ఇన్స్టిట్యూట్ నో ప్రారంభించి చైతన్య ఫెర్రర్లో ప్రారంభించారని, బొంబాయిలో



1851లో రెండు స్కూల్స్ ను ప్రారంభించి,అణగారిన కులాలలో విద్యావ్యాప్తి కోసం పూలే దంపతులు షేక్ ఫాతిమాను నియమించారన్నారు. ప్రభుత్వం షేక్ ఫాతిమా జయంతిని రాష్ట్రవ్యాప్తంగానే కాకుండా దేశవ్యాప్తంగా చేయాలని ప్రభుత్వం గుర్తించాలని కోరారు. ఈ కార్యక్రమంలో వీరనారి సంఘం జిల్లా నాయకులు భూక్యామని తిప్పర్తి రమ్య ఇనపనూరి నాగలక్ష్మి కటకం లక్ష్మి కామన అనంతలక్ష్మి మండల్ భవాని చాట్ల సునీత లలిత లక్ష్మి ఉష కోటేశ్వరి వీరనారి సంఘం ప్రచార కార్యదర్శి బానోతు బాలాజీ షేక్ మస్తాన్ పెంటాబి హుమన్ రైట్స్ స్టేట్ అధ్యక్షులు మంచు కిరణ్ కుమార్ బిఎల్ఎఫ్ రాష్ట్ర నాయకులు పి రాంబాబు లక్ష్మణ్ మస్తాన్ తదితరులు పాల్గొన్నారు.

# సత్తుపల్లి లో 114 మంది బైండోవర్ : సత్తుపల్లి ఇన్స్పెక్టర్



**ఖమ్మం (సూర్య బ్యూరో):**
సంక్రాంతి పండుగ రానున్న నేపథ్యంలో కోడి పందాలను నివారించే దిశగా కఠిన చర్యలు చేపట్టామని సత్తుపల్లి ఇన్స్పెక్టర్ కరణ్ అన్నారు. పోలీస్ కమిషనర్ సునీల్ దత్ ఆదేశాల మేరకు కోడిపందేలను నియంత్రించేందుకు సత్తుపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలోని పేకాటరాయుళ్లు, కోడిపందెం కేసుల్లో ఉన్న పాత నిందితులను, కోడి కత్తులను తయారు చేసే, కోడి కత్తులు కట్టేవారిని మొత్తం 114 మందిని మెజిసేట్ ఎదుట హాజరపరిచి బైండోవర్ చేసినట్లు సత్తుపల్లి పట్టణం సీఐ కిరణ్ తెలిపారు. బుధవారం 54 మందిని గురువారం 63 మందిని సత్తుపల్లి పోలీస్ స్టేషన్ ప్రాంగణంలో సంక్రాంతి పండుగను ఉద్దేశించి వారికి కౌన్సిలింగ్ నిర్వహించి, కోడిపందేలు, పేకాట నిర్వహిస్తే చట్టపరమైన కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. కోడిపందేల నిర్వహించకుండా మండల, గ్రామస్థాయిలో నిఘా ఏర్పాటు చేసి నిలువరించేలా పకడ్బంధీగా ప్రణాళికలు రూపొందించి చర్యలు చేపట్టినట్లు తెలిపారు. పోలీస్ స్టేషన్ పరిధిలో కోడిపందేలు, జూదం నిర్వహణకు తోటలు, భూములు, గెస్ట్ హౌస్ లు ఇచ్చి ప్రోత్సహించే వారిపై కూడా కేసులు నమోదు చెస్తామని హెచ్చరించారు.

# కాంగ్రెస్ పార్టీ కండువా కప్పుకున్న నాయిబ్రాహ్మణ సంఘం నాయకులు

**ఖమ్మం, సూర్య (మేజర్ న్యూస్):**



తెలంగాణ రాష్ట్ర నాయిబ్రాహ్మణ సమైక్య సంక్షేమ సేవా కాంగ్రెస్ పార్టీ అనుబంధ సంఘం రాష్ట్ర అధ్యక్షులు గజ్జెల్లి వెంకన్న ఆధ్వర్యంలో ఆ సంఘం నాయకులు జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్, మాజీ ఎమ్మెల్సీ పొట్ల నాగేశ్వరరావు సమక్షంలో కాంగ్రెస్ పార్టీ కండువా కప్పుకొని పార్టీలో జాయిన్ అయ్యారు. ఈ సందర్భంగా వారిని పార్టీలోకి సాదరంగా ఆహ్వానించి అభినందనలు తెలిపారు .జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్ , మాజీ ఎమ్మెల్సీ పొట్ల నాగేశ్వరరావు ,నగర కాంగ్రెసు కమిటి కార్యనిర్వాహక అధ్యక్షులు నాగండ్ల దీపక్ చౌదరి లు కండువాలు కప్పి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు పువ్వాళ్ల దుర్గాప్రసాద్, పోట్ల నాగేశ్వరరావు లు మాట్లాడుతూ, దుబ్బకుల వెంకటప్పయ్య ను నాయిబ్రాహ్మణ సమైక్య సంక్షేమ సేవా కాంగ్రెస్ పార్టీ అనుబంధ సంఘం ఖమ్మం జిల్లా ప్రధాన కార్యదర్శి గా నియమించడం జరిగింది. ఇది తక్షణమే అమల్లోకి వస్తాయని తెలియజేశారు. అందరు కాంగ్రెస్ పార్టీ పటిష్టతకు కృషిచేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఓ బి సి జిల్లా ఉపాధ్యక్షులు బొమ్మిడి శ్రీనివాస్ యాదవ్, జిల్లా కాంగ్రెస్ నాయకులు షేక్ రషీద్ లు పాల్గొన్నారు. అదే విధంగా నాయి బ్రాహ్మణ నాయకులు కాంగ్రెస్ కండువాలు కప్పుకొని కాంగ్రెసు తీర్థం పుచ్చుకున్నారు యం. హరి, జే. రామారావు, ఆవుదుర్తి శేఖర్, యం.రమేష్, యం.రిషి, యం.రాజేష్, యం.సరోజ, జీ. లోకేష్, జీ, మల్లిక, ఆర్.చరణ్, వెళ్ళమండల్ పద్మ, దినకొండ స్వప్న, తురక హేమ, జంపాల నాగశ్రీ, బలబతుల పార్వతమ్మ, జంపాల సుధాకర్, నరసమ్మ, దాడిగల ఉపేంద్రమ్మ, వి. చంద్రవెంకటేశ్వరరావు, ఏన్కూరు మండలం దుబ్బాకుల వెంకటప్పయ్య, కొనిజర్ల మండలం గుడివిడ వెంకటేశ్వర్లు, చింతకాని మండలం సూత్రపు రాంబాబు, వైరా మండలం కేతవరపు నారాయణ, వివిధ మండలాల కార్యదర్శులు ఖమ్మం అర్బన్ జంపాల రామకృష్ణ, కూసుమంచి ఆళ్లగడప నాగభూషణం, తుముల నాగభూషణం తదితరులు పాల్గొన్నారు...

# ఘనంగా అమరజీవి కామ్రేడ్కాజారాధాకృష్ణమూర్తి 18వ వర్ధంతి సభ





వైరాసూర్యమేజర్ న్యూస్:-

వీర తెలంగాణ సాయుధ పోరాట యోధుడు అమరజీవి కామ్రేడ్ కాజా రాధాకృష్ణమూర్తి 18వ వర్ధంతి సభను వైరా మున్సిపాలిటీ పరిధిలోని 10వ వార్డు గండగలపాడు గ్రామంలో సిపిఐ(ఎం) గ్రామ శాఖ కార్యదర్శి గుమ్మా నరసింహారావు అధ్యక్షతన బుధవారం రాత్రి ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పార్టీ సీనియర్ నాయకులు మల్లెంపాటి రామారావు కాజా రాధాకృష్ణమూర్తి చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. సీనియర్ నాయకులు కిన్నెర మోతీ కాజా రాధాకృష్ణమూర్తి స్థూపం వద్ద పార్టీ జెండాను ఎగురవేశారు. అనంతరం జరిగిన వర్ధంతి సభలో సిపిఐ(ఎం) వైరా డివిజన్ కార్యదర్శి భూక్యా వీరభద్రం, జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు బొంతు రాంబాబు మాట్లాడుతూ తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంలో కాజా రాధాకృష్ణమూర్తి కొరియర్ గా, బోడేపూడి వెంకటేశ్వరావు ప్రధాన అనుచరుడిగా పని చేశారని కొనియాడారు. కాజా రాధాకృష్ణమూర్తి నిబద్ధత, గొప్పతనాన్ని గురించి, కమ్యూనిస్టు పార్టీ విలువలను, నేటి సామాజిక పరిస్థితులను, ముంచుకొస్తున్న మతోన్మాదం ప్రమాదాన్ని వివరించారు. ఈ కార్యక్ర మంలో సిపిఐ(ఎం) వైరా పట్టణ కార్యదర్శి చింతనిప్పు చలపతిరావు, వైరా డివిజన్ కార్యదర్శివర్గ సభ్యులు మచ్చా మణి, సీనియర్ నాయకులు మల్లెంపాటి వీరభద్రరావు, వైరా పట్టణ కమిటీ సభ్యులు కొంగర సుధాకర్, ఇమ్మడి సుదీర్, శాఖా కార్యదర్శి గుమ్మా నరసింహారావు, కామినేని రవి, పార్టీ సీనియర్ నాయకులు వాసిరెడ్డి విద్యా సాగర్ రావు, దెవబత్తిని నరసింహారావు, పుచ్చకాయల కృష్ణ ఇమ్మడి వీరభద్రం, పుచ్చకాయల వెంకటేశ్వర్లు కాజా కృష్ణ, సంక్రాంతి కృష్ణమూర్తి, దుద్దుకూరు వీరమ్మ, ఆర్.విజయ, పి.వెంకటేశ్వర్లు, తిరుపతిరావు, పాపకంటి రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

# పోలీసు సేవల ఫీడ్‌బ్యాక్ కోసం క్యూఆర్ కోడ్

## -క్యూఆర్ కోడ్ ఆఫ్ సిటిజెన్ పోస్టర్లను ప్రారంభించిన పోలీస్ కమిషనర్




ఖమ్మం సూర్య బ్యూరో పోలీసుల పనితీరు, పోలీసులపై ప్రజల్లో ఉన్న అభిప్రాయాలను తెలుసు కునేందుకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ పోలీసు శాఖ రూపొందించిన క్యూఆర్ కోడ్ ఆఫ్ సిటిజెన్ పోస్టర్లను పోలీస్ కమిషనర్ సునీల్ దత్ ప్రారంభించారు. డీజీపీ కార్యాలయం హైదరాబాదు నుండి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా పోలీస్ కమిషనర్లు, జిల్లాల ఎస్పీ లతో గురువాం ంజరిగిన సమావేశం డీజీపీ డాక్టర్ జితేందర్ క్యూఆర్ కోడ్ ఆఫ్ సిటిజెన్ పోస్టర్లను లాంఛనంగా ప్రారంభించారు. బాధితులు సమస్యలు విన్నవి ంచేందుకు పోలీస్‌స్టేషన్లకు వెళ్లిన అనంతరం పోలీసు సిబ్బంది వ్యవహరించిన తీరు, ఫిర్యాదులు మొదలు పాస్‌పోర్ట్ వెరిఫికేషన్, ఈ - చలాన్, ఎఫ్ ఐ ఆర్, ఇతర సేవల గురించి పోలీస్ సిబ్బందిపై ప్రజలకు ఉన్న అభిప్రాయాలను సేకరించేందుకు క్యూఆర్‌కోడ్ అందుబాటులో తీసుకొని రావడం జరిగిందని, ఈ పోస్టర్లు పోలీస్ కమిషనర్ కార్యాలయంతో పాటు అన్ని పోలీస్ స్టేషన్లు, సర్కిల్ ఇన్స్‌పెక్టర్, ఏసీపీ కార్యాలయల్లో స్పష్టంగా కనిపించేలా ఏర్పాటు చేస్తున్నట్లు పోలీస్ కమిషనర్ తెలిపారు. అన్ని పోలీస్ స్టేషన్లలో అందుబాటులో వుండే క్యూఆర్ కోడ్ ఆఫ్ సిటిజెన్ ప్రజలు సద్వినియోగం చేసుకోని సలహాలు , సూచనలు ఇవ్వాలని సూచించారు.కార్యక్రమంలో అడిషనల్ డీసీపీ అడ్మిన్ నరేష్ కుమార్, అడిషనల్ డీసీపీ లా&ఆర్డర్ ప్రసాద్ రావు, ట్రైనీ ఐపిఎస్ అధికారి రుత్విక్ సాయి పాల్గొన్నారు.

# పామాయిల్ సాగుకు ప్రాధాన్యత ఇవ్వాలి...

## -వ్యవసాయ శాఖ అధికారి వాణి...



**కూసుమంచి సూర్య మేజర్ న్యూస్..** ప్రస్తుతం సాగు చేస్తున్న పామాయిల్ సాగు ప్రాధాన్యత సంతరించుకుందని రైతులందరూ ఈ పంట సాగు చేయాలని మండల వ్యవసాయ శాఖ అధికారి రామడుగు వాణి కోరారు. గురువారం కిష్టాపురం గ్రామంలో పామాయిల్ పంట సాగుపై పలువురి రైతులకు అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రస్తుతం సాగు చేస్తున్న పంటల్లో పామ్ ఆయిల్ సాగు ప్రాధాన్యత సంతరించుకున్నదని, కావున రైతులందరూ ఈ పంట సాగు చేసేందుకు మొగ్గు చూపాలని కోరారు. నీటి వసతి బాగా ఉన్న ప్రాంతాలలో ఈ పంటను సాగు చేసుకోవచ్చని, ఒక ఎకరం వరి సాగు చేయడానికి సరిపడా నీటితో మూడు ఎకరాల పామాయిల్ పంటను సాగు చేయవచ్చు అని రైతులకు తెలిపారు . పామాయిల్ పంట వేసిన నాలుగో సంవత్సరం నుండి 20 ,25 సంవత్సరాల వరకు దిగుబడి ఇస్తుందని, మొక్కలు, డ్రిప్పు మొదలైనవి సబ్సిడీలో అందుబాటులో ఉన్నాయని రైతులకు తెలిపారు.ప్రస్తుతం సాగు చేస్తున్న వరి, పత్తి ,మిర్చి వంటి పంటలలో ఎదురవుతున్న కూలీల సమస్యను కూడా అధిగమించవచ్చని అన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారి ప్రియాంక మరియు రైతులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ జెండా... ఎవుసానికి అండ

## -రైతు ప్రభుత్వం రేవంత్ ప్రభుత్వం
## -ప్రతి కుంటకి,ప్రతి పంటకి ఇన్సూరెన్స్
## -కొత్త సహకార సంఘాలు ఏర్పాటు
## -ప్రారంభోత్సవ సభలో తుమ్మల







తల్లాడ సూర్య మేజర్ న్యూస్:-

రాష్ట్రంలోని రేవంత్ రెడ్డి ప్రభుత్వం రైతు ప్రభుత్వమని,కాంగ్రెస్ జెండా ఎవుసానికి అండ రాష్ట్ర వ్యవసాయ,సహకార,చేనేత శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర అన్నారు.గురువారం ఆయన తల్లాడ మండలంలో పర్యటించారు.మండల పరిధిలోని బిల్లుపాడు గ్రామంలో తనకు రాజకీయ సన్నిహితుడైన జక్కంపూడి కృష్ణమూర్తి విగ్రహ ఏర్పాటుకు భూమి పూజ చేశారు.అనంతరం గంగాదేవిపాడు గ్రామంలోని ప్రాథమిక సహకార సంఘం ఆధ్వర్యంలో నూతనంగా నిర్మించిన గోడౌను స్థానిక ఎమ్మెల్యే మట్టా రాగమయి దయానంద్ తో కలిసి ఆయన ప్రారంభి ంచాడు.అనంతరం సొసైటీ ఆవరణలో చైర్మన్ తూము వీరభద్రం అధ్యక్షతన ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ దొరల పాలన వద్దు ప్రజా పాలనే ముద్దు అని కాంగ్రెస్ పార్టీకి అండగా నిలిచి ప్రజా ప్రభుత్వాన్ని ఎన్నుకున్న ప్రజలందరికీ అండగా ఉంటామని హామీ ఇచ్చారు.గత సంవత్సరం జూలై 25న 2,91,191 కోట్లతో బడ్జెట్ను ప్రవేశపెడితే అందులో వ్యవసాయం దాని అనుబంధ రంగాలకు పెద్దపీట వేస్తూ బడ్జెట్లో 72 వేల కోట్ల రూపాయలకు పైగా నిధులను కేటాయించిందన్నారు.అన్నదాతలను ఆదుకోవడంలో మొదటి మెట్టుగా ఎన్నికైన మొదటి సంవత్సరంలోనే సుమారు 25 లక్షల కుటుంబాలకు 21 వేల కోట్ల రూపాయలను రుణమాఫీ చేసిందని,మరికొన్ని సాంకేతిక కారణాలతో ఆలస్య మయాయని వాటిని కూడా క్లియర్ చేస్తామని అన్నారు.42 లక్షల ఖాతాలు కాకుండా రానివి ఏమైనా ఉంటే,నిజమేనా అర్హులు అయితే వాటి వివరాలు పంపించాలన్నారు.సన్న రకం వరి ధాన్యానికి 500 రూపాయలు బోనస్ రాష్ట్ర ప్రభుత్వం ఇస్తుందని,దీంతో భూమి ఉన్న రైతు కౌలు రైతు అని తేడా లేకుండా నిజంగా వ్యవసాయం చేసే ప్రతి ఒక్క రైతుకు రైతు భరోసా కంటే ఎక్కువ లబ్ధి చేకూరిందని ఆయన అన్నారు.జనవరి 26 నుంచి పదివేల కోట్లతో రైతుల ఖాతాల్లో రైతు భరోసా నిధులను జమ చేస్తామని,రైతు బీమా కి 3000 కోట్లను ఇన్సూరెన్స్ కంపెనీలకు జమ చేశామన్నారు.ఇన్సూరెన్స్ కంపెనీలతో మాట్లాడి వచ్చే ఖరీఫ్ నుంచి రాష్ట్రంలోని ప్రతి కుంటకి,ప్రతి పంటకి ఇన్సూరెన్స్ ప్రభుత్వమే కట్టి దిగుబడి తగ్గిన ప్రతి పంటకి ప్రీమియం అందేలా ప్రయత్నం చేస్తున్నామని ఆయన తెలియజేశారు.అంతేగాకుండా కొత్త సహకార సంఘాలను ఏర్పాటు చేసి సహకార సంఘాల ద్వారా రైతులకు అవసరమైన గోడౌన్లు ఏర్పాటు తో పాటు వ్యవసాయానికి పనికి వచ్చే వ్యవసాయ పనిముట్లను సబ్సిడీ ద్వారా అందిస్తామని ఆయన తెలియజేశారు.తనకు రాజకీయ భవిష్యత్తును అందించిన ఖమ్మం జిల్లాకు కరువు అనే మాట తలెత్తకుండా ఏ నది నుంచి నీళ్లు రాకున్నా.. సీతారామ ప్రాజెక్టు ద్వారా గోదావరి నీళ్లు తెప్పించి రైతుల కాళ్లు కడిగి తన రుణం తీర్చుకుంటానని అన్నారు.తన రాజకీయ ప్రయాణంలో తల్లాడ మండలంతో తనకున్న అనుబంధాన్ని ఆయన గుర్తు చేశారు.ఖమ్మం జిల్లాకే కాకుండా ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రా అభివృద్ధి ప్రదాత తుమ్మల నాగేశ్వరరావు అని స్థానిక శాసన సభ్యురాలు డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ అన్నారు. గంగాదేవి పాడు గ్రామం లోని ప్రాథమిక సహకార సంఘం నూతన గోడౌన్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న ఆమె మాట్లాడుతూ నియోజకవర్గంలో ఏ గ్రామానికి వెళ్లిన తుమ్మల శిలాఫలకం లేని గ్రామం లేదని ఈ రోడ్డు చూసినా,ఏ కలవర్టును అడిగిన తుమ్మల పేరు కనిపిస్తుందని ఆమె అన్నారు. గత పది సంవత్సరాలలో రైతులకు ఉపయోగపడే ఎన్నో ప్రాజెక్టులు మరుగున పడ్డాయని అన్నారు.ప్రజల అండదండలతో ప్రజా ప్రభుత్వం ఏర్పడటం తుమ్మల వ్యవసాయ శాఖ మంత్రిగా రావడంతో ఆగిన ప్రాజెక్టులకు మోక్షం కలిగిందని ఆమె అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో నూతన శాసన సభ్యురాలుగా ఎన్నికైన తనకు జిల్లా మంత్రులు అండగా ఉంటూ, ప్రతి పనిలో సహకారం అందిస్తూ తనని ముందుకు నడిపిస్తున్నందుకు కృతజ్ఞతలు తెలియజేశారు. రాబోయే ఎన్నికల్లో ప్రజలందరూ కాంగ్రెస్ ప్రభుత్వానికి అండగా నిలవాలని ఆమె కోరారు. కర్షక రక్షకుడు తుమ్మల:- దుర్గాప్రసాద్ కర్షక రక్షకుడు,అపర భగీరథుడు అంటే తుమ్మల నాగేశ్వరరావు అని జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు దుర్గా ప్రసాద్ అన్నారు. మారుమూల గ్రామాలకు సైతం రోడ్లను నిర్మించిన ఘనత తుమ్మలకే దక్కుతుందని,తుమ్మల గెలిచాడు అంటే ఆ నియోజకవర్గ కష్టాలు తీరినట్టేనని అనే మాటలను చేతల్లో చూపించిన నాయకుడు తుమ్మల నాగేశ్వరావు అని అన్నారు.ఖమ్మం ప్రజల చిరకాల కోరిక రఘునాథపాలెం రైతుల కోసం మంచుకొండ ఎత్తిపోతల పథకం నిర్మించి అతి త్వరలోనే రఘునాథపాలెం రైతుల కష్టాలను తీరుస్తాడని ఆయన అన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం పంట పండించిన నిజమైన లబ్ధిదారులకు ఇస్తున్న బోనస్ ప్రతి రైతుకు లబ్ధి చేకూరుతుందని ఆయన గుర్తు చేశారు. త్వరలోనే భూమిలేని నిరుపేదలకు 12 వేల రూపాయలు కాంగ్రెస్ ప్రభుత్వం అందజేస్తుందని ఆయనఅన్నారు.ఈ కార్యక్రమంలో వారి వెంట జిల్లా,మండల అధికారులు,నాయకులు రైతులు ఉన్నారు.

# ఏన్కూర్ వ్యవసాయ మార్కెట్ వే బ్రిడ్జి కాటాలో తేడాలు

## -ఆందోళన చెందుతున్న పత్తి రైతులు.

**ఏన్కూర్ సూర్య మేజర్ న్యూస్:**

మండల కేంద్రంలోని వ్యవసాయ మార్కెట్ లో వే బ్రిడ్జి కాటా తూకంలో తేడా వచ్చాయంటూ రైతుల ఆందోళన చెందుతున్నారు.మండల పరిధిలోని గార్ల ఒడ్డు గ్రామానికి చెందిన ఓ వ్యక్తి టాటా ఏసీలో పత్తి తీసుకొని వెళ్ళాడు. మార్కెట్లోని ఉన్నటువంటి వే బ్రిడ్జి కాటాలో తూకం వేయగా సుమారు 13 కింటాలు రావడం జరిగిందని వాహనంలో నుండి ప్రతి కార్చిన తర్వాత కాళీ వాహనాన్ని తూకం వేయడంతో ఏడు క్వింటాలు వాహనం ఉండటంతో సదరు ఆ వ్యక్తి అయోమయానికి గురయ్యాడు. తన వాహనం 8 క్వింటాలు ఉండాల్సింది ఏడు కింటాలు చూపించడం ఏమిటని వ్యాపారస్తులను అడగటంతో మాకు సంబంధం లేదని బదులు ఇచ్చారు. కాటాలో ఉన్నటువంటి మార్కెట్ సిబ్బందిని అడగగా తూకం సరైనదేనని అసలు వే బ్రిడ్జి గురించి నీకు ఏమి తెలుసు అని సదరు వ్యక్తిపై మాటల యుద్ధానికి దిగారు. ఏమి చేయాలో తెలియని సదరు వ్యక్తి బయట ఉన్నటువంటి వెబ్రిడ్జిలో తూకం వేయగా 8 క్వింటాలు తూకం చూపించినట్లు తెలిపాడు. ఆ స్లిప్పును మార్కెట్లోనే గల వే బ్రిడ్జిలో చూపించటంతో ఏం చెప్పాలో తెలియని అయోమయంలో సిబ్బంది ఉండిపోయారు. వ్యాపారికి ఆ స్లిప్పులు చూసి తనుకు రావలసిన డబ్బులు ఇచ్చాడు. ఇలాంటి తూకాల్లో తేడాలు వస్తే ఖండించాల్సిన సిబ్బందే ఇలా తయారయితే ఎలా అని ఆరుగాలం కష్టపడి పండించిన రైతుల శ్రమను ఇలా తూకంలో దోచుకోవటం సరైనది కాదని రైతులు ఆరోపిస్తున్నారు.



# గ్రామీణ వైద్యుల సంక్షేమం కోసమే సంఘం ఏర్పాటు

**-ఐక్యతతో పని చేస్తేనే సమస్యలు పరిష్కారం..**

**-ఫిబ్రవరి 9న జరిగే జిల్లా మహాసభను జయప్రదం చేయాలి....**

**-హాజరుకానున్న ఎమ్మెల్సీ కోదండరాం,జనవిజ్ఞాన వేదిక నాయకులు రమేష్,సంఘం రాష్ట్ర అధ్యక్షులు శంకర్ ముదిరాజ్,పలువురు ప్రజాప్రతినిధులు.....**

**-గ్రామీణ వైద్యుల సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు పిట్టల....**



**ఖమ్మం (సూర్య బ్యూరో):**

నిత్యం ప్రజలకు అందుబాటులో ఉండి పల్లెలలో ప్రాథమిక వైద్య సేవలు అందిస్తున్న గ్రామీణ వైద్యుల సంక్షేమం కోసమే గ్రామీణ వైద్యుల సంక్షేమ సంఘం ఏర్పాటు చేశామని ఆ సంఘం జిల్లా అధ్యక్షులు పిట్టల నాగేశ్వరరావు అన్నారు. గురువారం ఖమ్మం పట్టణంలోని ప్రమీల హాస్పి టల్ ఆవరణలో గ్రామీణ వైద్యుల సంక్షేమ సంఘం జిల్లా సమావేశం అధ్యక్షులు పిట్టల నాగేశ్వర అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ మాజీ ముఖ్యమంత్రి దివంగత రాజశేఖర్ రెడ్డి గ్రామీణ వైద్యుల విషయంపై పలు నిర్ణయాలు తీసుకొని పారామెడికల్ బోర్డు కింద నిధులు విడుదల చేసి శిక్షణ ఇవ్వడం జరిగిందన్నారు. కాగా ప్రస్తుత ప్రభుత్వం మేనిఫెస్టోలో హామీ ఇచ్చినట్లుగా తెలంగాణలోని ఆర్.ఎం.పి పి.ఎం.పి లందరికి గుర్తింపునిచ్చి నిధులు మంజూరు చేసి శిక్షణ పూర్తి చేయాలన్నారు. ఇటీవల కాలంలో గ్రామీణ వైద్యులపై ఐఎం సి డాక్టర్లు ప్రాథమిక వైద్యం చేసుకుని జీవించే గ్రామీణ వైద్యులను నకిలీ వైద్యులుగా ప్రచారం చేస్తూ దాడులు చేస్తున్నారని ఇది సరైన నిర్ణయం కాదని తనిఖీలను వెంటనే నిలిపివేయాలన్నారు.

**ఫిబ్రవరి 9న జరిగే మహాసభను జయప్రదం చేయాలి**





ఫిబ్రవరి 9వ తేదీన ఖమ్మంలోని కృష్ణ ఫంక్షన్ హాల్ లో జరిగే జిల్లా మహాసభ జరుగుతుందని ఆ మహాసభలో 2025 క్యాలెండర్ ఆవిష్కరణ కూడా చేయడం జరుగుతుంది అన్నారు.ఈ మహాసభకు ఉమ్మడి ఖమ్మం జిల్లాతో పాటు ఉమ్మడి వరంగల్ జిల్లాల గ్రామీణ వైద్యులు కూడా భారీ సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.ఈ సమావేశంలో జిల్లా ప్రధాన కార్యదర్శి అనంతారపు వెంకటాచారి,జిల్లా నాయకులు నారపోగు సుదర్శన్,నెమలి కొండ మణికుమార్,గరిడేపల్లి వెంకటరామయ్య,దొడ్డ పోల్ రాజు,మండల అధ్యక్ష కార్యదర్శులు మురళి వెంకటేశ్వర్లు భాస్కర్ తిరపయ్య రామారావు సురేష్ నాగేందర్ శివాజీ ప్రసాద్ ఉపేందర్ నరసింహారావు సైదులు రవి శ్రీధర్ నారాయణ కొండలరావు సురేందర్ శ్రీశైలం శ్రీనివాసచారి శ్రీనివాస్ పాల్గొన్నారు.

# ఘనంగా మాజీ ఎమ్మెల్యే కందాల జన్మదిన వేడుకలు

**- మిన్నటిని సేవా కార్యక్రమాలు, - కేక్ కట్ చేసి సంబరాలు చేసుకున్న కార్యకర్తలు**

**- బీఆర్ఎస్ కార్యకర్తలు, అభిమానులు కందాలకు కు తమ బెస్ట్ విషెస్ తెలియజేశారు.కందాల నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో జీవించాలని ఆకాంక్షించారు.**



**తిరుమలాయపాలెం, సూర్య మేజర్ న్యూస్ :-**

తిరుమల పాలెం మండల కేంద్రంలోని మాజీ ఎమ్మెల్యే కందాల ఉపేందర్ రెడ్డి ఉపేందర్ రెడ్డి జన్మదిన వేడుకలు బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు భాష బోయిన వీరన్న అధ్యక్షతన ఘనంగా నిర్వహించారు పార్టీ నాయకులు కార్యకర్తలు కేక్ కట్ చేసి సంబరాలు చేసుకున్నారు తమ అభిమాన నేత పుట్టినరోజు పురస్కరించుకొని పలువురు రక్తదానం చేశారు పేదలకు దుస్తులు పంపిణీ వంటి సేవా కార్యక్రమాల్లో మునిగితేలారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ . మచ్చలేని మహా నాయకుడు, మంచితనానికి మారుపేరు, కందాళ ఉపేందర్ రెడ్డి అని, పేద ప్రజలకు కష్టం వస్తే నేనున్నానంటూ ప్రతి ఒక్కరిని ఆదుకున్న ఆపద్బాంధవుడు కందాళ ఉపేందర్ రెడ్డి అన్నారు. అలాంటి మనసున్న మంచి నాయకుడను దూరం చేసుకోవడం పాలేరు ప్రజల దురదృష్టమని వారన్నారు. ఇలాంటి పుట్టినరోజులు మరెన్నో జరుపుకోవాలని రానున్న రోజుల్లో మీ రాక కోసం పాలేరు ప్రజలు ఎదురుచూస్తున్నారని వారు కొనియాడారు. అలాగే రేవంత్ రెడ్డి ఎన్నికల ముందు ఎకరాకు రూ.15 వేలు ఇస్తానని చెప్పి, ఇప్పుడు రూ.12 వేలే అనడం సరికాదని అన్నారు. రైతులను మోసం చేయడం ఒక్క రేవంత్‌రెడ్డికే సాధ్యమని దుయ్యబట్టారు. సీఎం రేవంత్‌రెడ్డి రుణమాఫీ విషయంలో మాట మార్చినట్టుగానే రైతు భరోసా విషయంలోనూ మాటమారుస్తున్నారని మండిపడ్డారు. ఎకరాకు 15వేలు ఇచ్చే వరకూ బీఆర్ఎస్ తరఫున పోరాటం చేస్తామని, రైతులకు అండగా నిలుస్తామని స్పష్టంచేశారు. ఈ కార్యక్రమంలో అన్ని గ్రామాల గ్రామ శాఖ అధ్యక్షులు మాజీ సర్పంచులు అభిమానులు కార్యకర్తలు పాల్గొన్నారు

# కూసుమంచి మండల కేంద్రంలో ఘనంగా మాజీ ఎమ్మెల్యే కందాళ జన్మదిన వేడుకలు...



**కూసుమంచి సూర్య మేజర్ న్యూస్....**

మండల కేంద్రంలో మాజీ ఎమ్మెల్యే కందాళ ఉపేందర్ రెడ్డి జన్మదిన సందర్భంగా కూసుమంచి మండల పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా వేడుక నిర్వహించి కేక్ కట్ చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో కూసుమంచి బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్ష కార్యదర్శులు వేముల వీరయ్య,ఆసిఫ్ పాషా ఆధ్వర్యంలో మాజీ ప్రజా ప్రతినిధులు, మాజీ సర్పంచులు మాజీ జడ్పీటీసీలు , స్థానిక నాయకులు పాల్గొన్నారు...

# అమ్మకు ఘన నివాళి

**- అమ్మా మీ ఋణం ఎలా తీర్చుకోము**



**కల్లూరు సూర్య టౌన్ న్యూస్ జనవరి 9**

: సత్తుపల్లి పట్టణం కీ శే లు మట్టా ఆరోగ్యమ్మ వర్ధంతి సందర్భంగా ఆమె తనయ తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయకుమార్ ఆమె జ్ఞాపకాలు స్మరించుకుంటూ ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.అందులో బాగంగా ఆమె సమాజానికి చేసిన సేవా కార్యక్రమాలు వారు గుర్తు చేసుకున్నారు.ఈ అనంతరం కల్లూరు మండల నాయకులు ఏనుగు సత్యంబాబు, పెద్దబోయిన శ్రీనివాసరావు , తోట సుబ్బారావు, తండ్రు రాములు ఆమె చిత్ర పటానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు ఈ కార్యక్రమం లో దయానంద్ విజయకుమార్ కుటుంబ సభ్యులు ఆత్మీయులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# జాతీయ స్థాయికి త్రివేణి విద్యార్థి ఎంపిక



**ఖమ్మం (సూర్య బ్యూరో):**

జనవరి 7 నుండి జనవరి 9 వరకు మూడు రోజుల పాటు జడ్చర్ల పోలేపల్లి సెజ్ NMIMS స్కూల్ లో జరిగిన రాష్ట్ర స్థాయి బాలల విధ్యా వైజ్ఞానిక ప్రదర్శనలో ఖమ్మం నగరంలోని త్రివేణి పాఠశాల కు చెందిన విద్యార్థి మిల్లెట్స్ ఆవశ్యకత అనే అంశం మీద సెమినార్ లో 9వ తరగతికి చెందిన హరిచందన రాష్ట్ర స్థాయిలో మొదటి బహుమతి గెలుపొంది జాతీయ స్థాయి పోటీలకు ఎంపికైనది. ఈ బహుమతిని జడ్చర్ల ఎంఎల్ఏ జనంపల్లి అనిరుధ్ గారు ప్రదానం చేశారు.ఈ కార్యక్రమం లో జిల్లా సైన్స్ అధికారి శ్రీ జగదీష్, జిల్లా NCSC కోఆర్డినేటర్ వెంకటేశ్వర్లు మరియు త్రివేణి స్కూల్ సెంట్రల్ సైన్స్ ఆఫీసర్ సుబ్బారావు గారు పాల్గొన్నారు. ఈ అంశానికి షరీఫ్ గైడ్ టీచరుగా వ్యవహరించారు. బహుమతి సాధించిన విద్యార్థిని పాఠశాల డైరెక్టర్ డాక్టర్ గొల్లపూడి వీరేంద్ర చౌదరి త్రివేణి కృష్ణవేణి విద్యాసంస్థల డైరెక్టర్ యార్లగడ్డ వెంకటేశ్వరరావు, పాఠశాల సిఆర్ఓ కాట్రగడ్డ మురళీకృష్ణ, పాఠశాల ప్రిన్సిపాల్ రాజేంద్రప్రసాద్ పాఠశాల వైస్ ప్రిన్సిపల్ స్వప్న ముస్తఫా అశోక్ క్యాంపస్ ఇంచార్జ్ చార్లెస్ సందీప్ ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు అభినందించారు.

# నవ్వులు పూయించిన తుమ్మల

**-నాటి రాజకీయ స్థితిగతులు గుర్తు చేసిన లెజెండరీ లీడర్**

**తల్లాడ సూర్య మేజర్ న్యూస్:-**

నందమూరి తారకరామారావు హయం నుండి రేవంత్ రెడ్డి జమాన దాకా తాను నమ్మిన సిద్ధాంతం,ఇచ్చిన మాట కోసం నిజాయితీయే ప్రాణంగా,నిబద్ధతే ఆయుధంగా,రాజకీయం చేస్తున్న అభినవ సిద్ధాంతకర్త ఆయన.అభివృద్ధి నీ అడ్రస్ ఎక్కడ అంటే ఆయన గుండెను చూపెడుతుంది.అవినీతి నీ పయనం ఏటూ అని అడిగితే ఆయన లేని,రాని చోటు ఏదైనా ఉంటే చెప్పమంటుంది.స్వార్థం ఆయన గడప తొక్కాలంటే భయపడుతుంది.అక్రమాలు ఆయన పేరు వింటేనే ఆమడ దూరం నుంచే పరిగెత్తుతాయి.ఆయన పాలనలో కమిషన్లు ఊసు ఉండదు.తను తప్పు చేయడు,తన చుట్టూ ఉండే వారికి ఆ అవకాశం కూడా కల్పించడు.నాలుగు దశాబ్దాల ఆయన రాజకీయ జీవితం ఒక తెరిచిన పుస్తకం.జిల్లాలో తలపండిన కొంతమంది కమ్యూనిస్టు నేతలు సైతం ఆయన సహనానికి సలాం చేస్తారు.రైతులకు ఆయన అంటే ప్రాణం.పార్టీలకతీతంగా ప్రజలు మెచ్చిన ప్రజా నాయకుడు ఆయన.ఒక్క మాటలో చెప్పాలంటే నేటి రాజకీయ వ్యవస్థలో ఆయనొక లెజెండరీ లీడర్.ఆయనే నూతన ఖమ్మం రూపశిల్పి,అపర భగీరథుడు అభివృద్ధి ప్రదాత తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ,సహకార, చేనేత శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు.ఆర్థిక సంబంధాలతో కూడిన నేటి రాజకీయ వ్యవస్థలో అభివృద్ధినే తన ఆయుధంగా చేసుకుని నాలుగు దశబ్దాల ఆయన రాజకీయ జీవితంలో అవినీతి మచ్చ అంటూ మచ్చుకైనా లేకుండా,తనకు రాజకీయ ప్రసాదాన్ని అందించిన పార్టీని ఒంటి చేత్తో మూడు దశాబ్దాల పాటు నడిపించిన రాజకీయ దురంధరుడు తుమ్మల నాగేశ్వరరావు.జనమే తన బలంగా,అభివృద్ధినే తనకు అలంకరణంగా చేసుకొని ముందుకు సాగుతూ కంటి చూపుతో రాష్ట్ర రాజకీయాలను శాసించిన నాయకుడు తుమ్మల నాగేశ్వం రావు.కమ్యూనిస్టు పార్టీలు బలంగా ఉన్న రోజుల్లోనే విప్లవ సంఘాలు వీరవిహారం చేసినా,మంత్రిగా ఉండి కూడా తన రాజ నీతిజ్ఞతతో ఇతర పార్టీ నేతలకు స్వేచ్ఛను ఇచ్చిన నేత తుమ్మల నాగేశ్వరరావు.దశాబ్దాల తరబడి కరువుతో అల్లాడుతు ఎటు చూసినా బీడు బారిన భూములు,ఎండిన చెరువులతో పట్టెడు అన్నం కాదు కదా కనీసం పశు గ్రాసం కూడా కరువైన రోజుల్లో ఎన్నో అవాంతరాలను సైతం ఎదుర్కొని బేతుపల్లి మిగులు జలాలను ఎన్టీఆర్ కెనాల్ ద్వారా సుమారు 56




చెరువులకు నీళ్లు అందించి అన్నదాతలకు ఆకలి తీర్చిన నేత తుమ్మల.మారుమూల గ్రామాలకు సైతం రోడ్లు నిర్మాణం చేసినవాడు,కరెంటు తెచ్చినవాడు,ప్రతి ఊర్లో బడి,పశువులకు దావకాన, రైతుల కోసం గోడౌన్లు కట్టించిన వాడు తుమ్మల నాగేశ్వరరావు.నాటి నుండి నేటి వరకు అభివృద్ధి విషయంలో తుమ్మల పేరు లేని శిలాఫలకం,లేని గ్రామం లేదు.అభివృద్ధి అంటే తుమ్మల.చెరిపితే చెరిగేది కాదు చరిత్ర.తుమ్మల పర్యటన అంటే అధికారులకు కాదు నాయకులకు గుండెల్లో రైళ్లు పరిగెడతాయి.ఎక్కడైనా తప్పు జరుగుతున్నట్లు సమాచారం తమ పని అయిపోయినట్టే అని భావిస్తారు.ఆయనొక పని రాక్షసుడు అని అంటారు. ఆయన పర్యటన ముగిసే వరకు తన సహచరులు సైతం ఒకింత భయంగానే ముందుకు సాగుతారు. కానీ గురువారం తల్లాడ మండలంలో గంగదేవి పాడు ప్రాథమిక సహకార సంఘం నూతన గోడౌన్ ప్రారంభోత్సవ కార్యక్రమములో భిన్నంగా వ్యవహరించారు. నాటి రోజులను గుర్తు చేసుకొని,ఆద్యాంతం నవ్వులు పూయించారు.1983 వ సంవత్సరంలో స్టాండింగ్ కమిటీ ఓటు కోసం ఆయన తల్లాడ మండలంలో మోటార్ సైకిల్ పై తిరిగిన ఘటనలను గుర్తు చేశారు.రాజకీయంగా చివరి శ్వాస వరకు తన వెంట నడిచిన సన్నిహితుడు జక్కంపూడి కృష్ణమూర్తిని గుర్తు చేశారు.పార్టీలను సైతం పక్కనపెట్టి తన వెంట నడిచిన నాయకులను గుర్తు చేశారు.తాను పోటీ చేసిన నియోజకవర్గాలలో తల్లాడ మండలం లేకపోయినా మండలంలో చేసిన అభివృద్ధిని గుర్తు చేశారు.సరదాగా నవ్వారు,నవ్వించారు .సున్ని తంగా సొసైటీ చైర్మన్ ఏర్పాటుచేసిన విందును తిరస్కరించారు.ఏది ఏమైనా తుమ్మల టైగర్.దట్ ఇస్ తుమ్మలనాగేశ్వరరావు.

## జన ఆరోగ్య సమితి కమిటీల ఏర్పాటు

**-క్షేత్రస్థాయిలో ప్రజలకందే వైద్యసేవలపై ఇకనుంచి పర్యవేక్షణ ఉండనుంది.**

**- క్షేత్రస్థాయి వైద్యసేవల పర్యవేక్షణ కోసమే..**

**తిరుమలాయపాలెం, సూర్య మేజర్ న్యూస్ :-**



క్షేత్రస్థాయిలో ప్రజలకందే వైద్యసేవలపై ఇకనుంచి పర్యవేక్షణ ఉండనుంది. అందు కోసం జన ఆరోగ్య సమితి పేరిట కమిటీలను ఏర్పాటు చేశారు. సుబ్లేడ్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో గల కాకరవాయి,జూపెడ,బీరోలు గ్రామాల్లో ఉన్న ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్ పల్లె దవాఖానా, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, ల కోసం ఈ కమిటీలు ఏర్పాటు చేశారు . అక్కడి ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్ జన సమితి సమావేశం విలేజ్ స్పెషల్ ఆఫీసర్ లుగా బాధ్యత వహిస్తున్న ఎమ్మార్వో పి.వి రామకృష్ణ, ఎంపీడీవో సిలార్ సాహెబ్,ఎంపీఓ సూర్యనారాయణ అధ్యక్షతన గురువారం నిర్వహిం చారు. ఆ పల్లె దవాఖానా వైద్యాధికారి కోకమిటీ మెంబర్స్, చైర్మన్ స్థానిక పీహెచ్ సి వైద్యాధికారిణి డాక్టర్ వసుంధర ఉంటారు. ఈ కమిటీలు ఆరోగ్య కేంద్రాల్లో నాణ్యమైన వైద్య సేవలు అందుబాటులో ఉ న్నాయా లేదో పర్యవేక్షిస్తాయి.ఈ కార్యక్రమంలో మనీషా, జోత్స్న, నిరీష ,స్థానిక పంచాయతీ కార్యదర్శులు,ఏఎన్ఎం లు ఆశాలు పాల్గొన్నారు.



## మహిళలు ముగ్గుల పోటీలలో ఉత్సాహంగా పాల్గొనాలి

**-తిరుమలాయపాలెం మండలం యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు దూదిమెట్ల వెంకట్**

**తిరుమలాయపాలెం, సూర్య మేజర్ న్యూస్ :-**



సంక్రాంతి పండుగను పురస్కరించుకొని తెలంగాణ రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి సూచన మేరకు తిరుమలాయపాలెం మండల పరిధిలోని అన్ని గ్రామాల్లోని మహిళలకు పిండిప్రోలు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ముగ్గుల పోటీలు నిర్వహిస్తున్నారు.దీనిలో పాల్గొనే మహిళలు శుక్రవారం సాయంత్రం 4గంటల వరకు ఈ నెంబర్లను సంప్రదించి రిజిస్టర్ చేసుకోవాలని మంత్రి క్యాంపు కార్యాలయ ఇన్చార్జి తుంబూరు దయాకర్ రెడ్డి ఓ ప్రకటనలో పేర్కొన్నారు.మహిళలు ఉత్సాహంగా పాల్గొని విజయవంతం చేయాలని ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులతో పాటు పాల్గొన్న ప్రతి ఒక్కరికి ప్రత్యేక బహుమతులు అందజేయబడతాయని అన్నారు. వీటికి సరిపడ ముగ్గు,కలర్స్ తెచ్చుకోవాలని తిరుమలాయపాలెం యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు దూదిమెట్ల వెంకట్ యాదవ్ కోరారు.

## కొండపల్లి శ్రీధర్రెడ్డి పుట్టిన రోజు వేడుకలు

**-కేక్ కట్ చేసి సంబరాలు చేసిన బిజెపి నాయకులు**

**నేలకొండపల్లి సూర్య మేజర్ న్యూస్**



బీజేపీ కిసాన్ మోర్చా రాష్ట్ర అధ్యక్షుడు కొండపల్లి శ్రీధర్రెడ్డి పుట్టిన రోజు వేడుకలు గురు వారం మండల కేంద్రంలో అంగరంగ వైభవంగా నిర్వహించారు. మండల కమిటి ఆధ్వర్యంలో జన్మదిన కేక్ ను కట్ చేసి వేడుకలు చేశారు.స్వీట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పార్టీ మండలా ధ్యక్షుడు పాగర్తి సుధాకర్ మాట్లాడుతూ...నిరంతరం ప్రజా సేవ కోసం పాటుపడే శ్రీధర్రెడ్డి పుట్టిన రోడు వేడుకలు నూరేళ్లు జరుపుకోవాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు మన్నె కృష్ణారావు,షేక్ షర్ఫుద్దీన్, సయ్యద్ మోహినుద్దీన్, కొండా హర్ష,గెల్లా సాయి, బాజా రామకృష్ణ,ఎలిగేటి నరసింహారావు,మన్నె రాధాకృష్ణ,కందరబోయిన గోపి,మారేపల్లి వెంకటేశ్వర్లు,తంగెళ్ల గణేష్ తదితరులు పాల్గొన్నారు.

## సాంఘిక సంక్షేమ గురుకులంలో సంక్రాంతి సందడి

**-ఆటా,పాటలతో ముందస్తు సంక్రాంతి వేడుకలు**

**నేలకొండపల్లి సూర్య మేజర్ న్యూస్**



స్థానిక సాంఘిక సంక్షేమ గురుకుల బాలికల పాఠశాల లో గురువారం సంకాంత్రి సంబురాలు నిర్వహిం చారు. మండలం లోని సింగారెడ్డి పాలెం. గురుకుల పాఠశాల లో సంక్రాంతి ముందే వచ్చింది. విద్యార్థులు, ఉపాధ్యాయులు ఆటా, పాటలతో సందడి చేశారు. బోగి ను పురష్కరించుకుని విద్యార్థులకు బోగి పండ్లు పోసి దీవించారు. సంక్రాంత్రి పర్వదినం ముగ్గులు వేసి, పొంగళ్లు చేసి...కనుమ రోజున పాడి పశువులకు పూజలు చేసిన తరహా లోనే సంక్రాంతి వేడుకలను నిర్వహించారు.ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ పద్మావతి మాట్లాడుతూ...సంక్రాంతి యెక్క విశిష్టత ను వివరించారు.ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ రమాసుందరీ, సిబ్బంది.పాకనాటి కన్నారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## అంగన్వాడిలో హార్దిక్ అన్న ప్రాసన్న కార్యక్రమం

**-ఆహారాన్ని అందిస్తున్న సూపర్వైజర్ లక్ష్మి కుమారి**

**నేలకొండపల్లి సూర్య మేజర్ న్యూస్**



మండల పరిధిలోని కోనాయిగూడెం గ్రామంలో అంగన్వాడీ కేంద్రంలో టీచర్ వడ్లమూడి.నాగమణి సమక్షంలో బిందె.సాయిరాం - వినీల ముద్దుల కుమారుడు హార్దిక్ అన్న ప్రాసన్న కార్యక్రమంలో బాబుకి ఆహారాన్ని అందిస్తున్న అంగన్వాడి సూపర్వైజర్ లక్ష్మి కుమారి.అనంతరం ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ... అంగన్వాడి కేంద్రంలో అన్న ప్రాసన్న కార్యక్రమం చేసుకోవడం చాలా సంతోషం అన్నారు. ఆటపాటలతో తో అక్షరాలు నేర్పే అంగన్వాడీ కేంద్రంలో పిల్లలను చేర్పించాలని తెలియజేశారు. అంగన్వాడీలో అన్న ప్రాసన్న కార్యక్రమం తల్లిదండ్రులు నిర్వహించటం సంతోషం అన్నారు.30 నెలలు దాటిన పిల్లలను తల్లిదండ్రులు అంగన్వాడీలో చేర్పించాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఆయా సావిత్రి,గోరింట్ల సీతమ్మ,రాసమల్ల మందసాలమ్మ,మందడి అనిత,చెరుకుపల్లి స్వప్న, కస్తాల వెంకట రాములు, బొడ్డు మల్లమ్మ,మేరి మంగమ్మ తదితరులు పాల్గొన్నారు.

# ఉన్నత పాఠశాలలను సందర్శించిన ఎమ్మెల్సీ నర్సిరెడ్డి




**టేకులపల్లి సూర్య (మేజర్ న్యూస్)-** టేకులపల్లి మండలంలోని సులానగర్ జడ్పీహెచ్ఎస్ పాఠశాలను ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అలుగుబెల్లి. నర్సిరెడ్డి గురువారం సందర్శించారు. ముందుగా ప్రార్థన సమయానికి పాఠశాలకు చేరుకునే ,విద్యార్థులు ఉపాధ్యాయులతో పాటు ప్రార్థనలో పాల్గొని విద్యార్థుల ప్రార్థనా తీరును పరిశీలించి ,ఉపాధ్యాయులను అభినందించారు. ఈ సందర్భంగా మాట్లాడారు. విద్యార్థులు భవిష్యత్తులో ఉన్నత శిఖరాలు అధిరోహించాలని ఆకాంక్షించారు. ప్రభుత్వ విద్యా రంగంలో రక్షించడానికి మండలిలో, తన వంతు పాత్రను పోషిస్తున్నానని, ఉపాధ్యాయ సమస్యలతో పాటు జీవో 317 బాధిత ఉపాధ్యాయ సమస్యలు పరిష్కరించడం ,కోసం కృషి చేస్తానని హామీ ఇచ్చినట్లు తెలిపారు. అనంతరం గిరిజన సంక్షేమ శాఖ ఆశ్రమ పాఠశాల కోయగూడెంను సందర్శించి, పదవ తరగతి విద్యార్థులతో మాట్లాడారు. అక్కడి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. గిరిజన సంక్షేమ శాఖలో పండిట్ అప్డేట్ సమస్యను, అతి త్వరలో పరిష్కారం చూపిస్తానని హామీ ఇచ్చినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో టీఎస్ యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి బి. రాజు, జిల్లా ప్రధాన కార్యదర్శి మల్లంపాటి .వెంకటేశ్వర్లు, జిల్లా ఉపాధ్యక్షులు వాసం వరలక్ష్మి, రాష్ట్ర కమిటీ సభ్యులు కిషోర్ సింగ్, టేకులపల్లి మండల అధ్యక్ష ప్రధాన కార్యదర్శి మాన్సింగ్, హరికుమార్, జిల్లా ఆడిట్ కమిటీ సభ్యులు వీరన్న, రవి, గురుప్రసాద్, టి లక్ష్మణ్, జిల్లా క్రీడా కన్వీనర్ బి మంజీలాల్, ఉపాధ్యాయులు సునీత, కృష్ణకుమారి, ముత్తు బాయమ్మ, దీప, వెంకటరెడ్డి, లక్ష్మయ్య, మురళి, ఎం బాలు తదితరులు పాల్గొన్నారు.

# నవోదయ పాఠశాల ఏర్పాట్లకై డిఇఓ. పరిశీలన



**కరకగూడెం సూర్య. (మేజర్ న్యూస్)-** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం భద్రాద్రి కొత్తగూడెం జిల్లాకు మంజూరు చేసిన నవోదయ పాఠశాలను వచ్చే విద్యా సంవత్సరం నుండి ప్రారంభించేందుకు అవసరమైన ఏర్పాట్లను జిల్లా విద్యాశాఖ అధికారి ఎం వెంకటేశ్వరచారి గురువారం పరిశీలించారు. ఈ సందర్భంగా డిఇఓ వెంకటేశ్వర చారి, ఏఎంఓ నాగరాజశేఖర్ నవోదయ పాఠశాలను తాత్కాలికంగా ఏర్పాటు చేస్తే అవసరమైన సదుపాయాల కల్పన కోసం తీసుకోవాల్సిన చర్యను వారు అంచనా వేశారు. జడ్పీ పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎంఈఓ మంజులను పాఠశాల భవనాలు వాటి వివరాలను అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వం వచ్చే విద్యా సంవత్సరం జూన్ నాటికి నవోదయ పాఠశాలను ప్రారంభించేందుకు అవసరమైన ఏర్పాట్లు చేయాలని ఆదేశాలు జారీ అయ్యాయన్నారు. జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ ఆదేశాల మేరకు ప్రాంగణంలో గల భవనాలను గదులను పరిశీలించారు. ఇప్పటివరకు ప్రాంగణంలో గల భవనాలలో కేజీబీవీ పాఠశాల కొనసాగేదని హెచ్ఎం మంజుల తెలిపారు. ఎంఆర్సి భవనాన్ని పాత కేజీబీవీ భవనాలను పరిశీలించి ఉన్నత పాఠశాల తరగతులు మరమాతులు సేయించి ఈ భవనాలలో కొనసాగిస్తే నూతన నవోదయ పాఠశాల ప్రారంభానికి ఎలాంటి ఇబ్బంది ఉండదని ప్రాథమిక అంచనకు వచ్చినట్లు తెలిపారు. పాత కేజీబీవీ ఎంఆర్సి భవనాల మరమ్మత్తులు అవసరం కాగా అవసరమైన ఇంజనీరింగ్ అధికారులు ప్రతిపాదనల మేరకు నివేదికలను జిల్లా కలెక్టర్కు సమర్పించినట్లు డిఇఓ తెలిపారు. హై స్కూల్ ప్రాంగణంలో ప్రాథమిక పాఠశాల తరగతి గదులు ఉన్నత పాఠశాల తరగతి గదులు కిచెన్ షెడ్ టాయిలెట్స్ తదితర అంశాలని నవోదయ పాఠశాల ఏర్పాటుకు అప్పజెప్పాలని వారు అన్నారు.

# సింగరేణి కాంట్రాక్ట్ కార్మికుల సమస్యలను పరిష్కరించాలి

### ఏఐటియుసి ఆధ్వర్యంలో ధర్నా




**కొత్తగూడెం సింగరేణి,సూర్య (మేజర్ న్యూస్)-** సింగరేణి కాంట్రాక్ట్ కార్మికులకు జీవో నెంబర్ 22 ప్రకారం వేతనాలను పెంచాలని,ఈఎస్ఐ ను అమలు చేయాలని, సంక్రాంతి పండుగ నేపథ్యంలో తక్షణమే వేతనాలు చెల్లించాలని తదితర సమస్యల పరిష్కారానికై సింగరేణి కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ ఏఐటియుసి ఆధ్వర్యంలో కొత్తగూడెం కార్పొరేట్ సివిల్ డివైజియం కార్యాలయం వద్ద కాంట్రాక్టు కార్మికులు ఏఐటీయూసీ ఆధ్వర్యంలో ధర్నా చేపట్టారు.ఈ సందర్భంగా సివిల్ డివైజియం పి రాజశేఖర్ కి నాయకులు వినతి పత్రం సమర్పించారు.ఈ ధర్నాను ఉద్దేశించి కొత్తగూడెం రీజియన్ కార్యదర్శి యర్రగాని కృష్ణయ్య ,ఉపాధ్యక్షులు కృష్టా ఫర్ లు మాట్లాడుతూ సింగరేణి యాజమాన్యం తక్షణమే కాంట్రాక్ట్ కార్మికుల సమస్యలను పరిష్కరించాలని, గతంలో 18 రోజుల సమ్మె సందర్భంగా అయిన ఒప్పందంలోని పెండింగ్ అంశాలను అమలు చేయాలని, ఆరు నెలల ఈపీఎఫ్ డబ్బులను తక్షణమే చెల్లించి అందరికీ ఈపీఎఫ్ కార్డులు ఇవ్వాలని, సీఎంపిఎఫ్ పాస్బుక్కులను ఇవ్వాలని డిమాండ్ చేశారు. వేతనాలను ప్రతినెల సకాలంలో చెల్లించాలని కోరారు. ప్రభుత్వం హామీ ఇచ్చిన ప్రకారం వేతనాలను పెంచాలని డిమాండ్ చేశారు. భవిష్యత్తులో ఏఐటియుసి అన్ని విభాగాల కాంట్రాల కార్మికుల సమస్యల పరిష్కారానికై పోరాటాలను చేపడుతుందని,అందుకు కాంట్రాక్ట్ కార్మికులు సిద్ధంగా ఉండాలని పిలుపునిచ్చారు.ఈ ధర్నాలో కాంట్రాక్టు కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేశారు.ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ నాయకులు ఎం చంద్రశేఖర్, నాగయ్య, కే నరసింహారావు, వినోద, సిహెచ్.శ్రీను,సుభద్ర, గుర్రం శ్రీను, జి రాజు, వెంకటస్వామి,లక్ష్మి, అప్పారావు, విజయ్ కృష్ణ, హుస్సేన్, కిషన్ ,మంజు, శంకర్, సలీం,సరిత, సంపత్ తదితరులు పాల్గొన్నారు.

# గడప కొమరమ్మ దశ దినకర్మలకు హాజరైన టీబీజీకేఎస్ నాయకులు

**కొత్తగూడెం సింగరేణి, సూర్య (మేజర్ న్యూస్)-** కొత్తగూడెం టీబీజీకేఎస్ ఏరియా వైస్ ప్రెసిడెంట్ గడప రాజయ్య మాతృమూర్తి దశ దినకర్మలకు టీబీజీకేఎస్ సెంట్రల్ వైస్ ప్రెసిడెంట్, బాబు క్యాంప్ మాజీ ఎంపీటీసీ కూసన వీరభద్రం హాజరైఆమె చిత్రపటానికి పూలమాలవేసి ఘన నివాళి అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆమె సేవలను ఆయన కొనియాడారు. నివాళులర్పించిన వారిలో రాశుల శంకర్, గడప రాజయ్య, చిలక రాజయ్య, సకినాల సమ్మయ్య, గడప కొమురయ్య, గుమ్మడి సాగర్, జాగృతి ప్రసాద్, తదితరులు ఉన్నారు.



# ముస్లిం మహిళాటీచర్ను ఆదర్శంగా తీసుకోవాలి



**టేకులపల్లి, సూర్య (మేజర్ న్యూస్)-** భారతదేశపు తొలి ముస్లిం మహిళ ఉపాధ్యాయురాలు, సంఘ సంస్కర్త ఫాతిమా షేక్ జయంతి కార్యక్రమాన్ని తెలంగాణ ప్రభుత్వం ఆదేశాల మేరకు బొమ్మనపల్లి మండల పరిషత్ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల లో పాఠశాల హెచ్ఎం ఎం జ్యోతిరాణి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఫాతిమా షేక్ చిత్రపటానికి పూలమాల వేసి ఆమె చేసిన సేవలను కొనియాడారు.ఆమె జీవితం నేటి ఉపాధ్యాయులకు ఆదర్శ ప్రాయమని కొనియాడారు. విద్యార్థులకు ఆమె జీవిత చరిత్ర గురించి వివరించారు.ఈ కార్యక్రమంలో బొమ్మనపల్లి జడ్పీహెచ్ఎస్ స్కూల్ కాంప్లెక్స్ హెచ్ఎం మంగీలాల్, టీచర్ జర్పుల పద్మ, ఐఈఆర్పి టీచర్ నీరజా షారోన్, ఏండిఎం నిర్వహకులు సరోజ, పార్వతి,విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ కళాశాలలో షేక్ ఫాతిమా జయంతి వేడుకలు





**టేకులపల్లి సూర్య (మేజర్ న్యూస్)-** జ్యోతిరావు పూలే సావిత్రి భాయి పూలే తో కలిసి విద్యా బోధన చేసిన భారతదేశపు మొట్టమొదటి ముస్లిం మహిళా ఉపాధ్యాయురాలు ఫాతిమా షేక్ అని ప్రభుత్వ కళాశాల ప్రిన్సిపల్ సులోచన రాణి అన్నారు. గురువారం ఫాతిమా షేక్ జయంతిని పురస్కరించుకొని స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఆమె చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్ సులోచన రాణి మాట్లాడుతూ జ్యోతిరావు పూలే సావిత్రిబాయి పూలే స్థాపించిన పాఠశాలలో మొట్టమొదటి ముస్లిం మహిళా ఉపాధ్యాయురాలుగా, సంఘసంస్కర్తగా పని చేయడమే కాకుండా కుల మతాలకతీతంగా స్త్రీ విద్య కోసం కృషిచేసిన భారతదేశ ముస్లిం మహిళా ఉపాధ్యాయురాలని కొనియాడారు. వీరితోపాటు రమాబాయి కూడా సామాజిక రుగ్మతలను దూరం చేయడంలో కృషి చేశారని అన్నారు. బడుగు బలహీన వర్గాలలో, బాలికల విద్య వ్యాప్తి కోసం వారు చేసిన పోరాట ఫలాలను మనం అనుభవిస్తున్నామని, విద్యార్థినిలు అన్ని రంగాలలో ముందుండాలని కోరారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు బసవమ్మ, సత్యవతి, ముంతాజ్ ఆలీ, శంకర్రావు, వేణుగోపాల్, శ్రీనివాసరావు, యాకూబ్ పాషా, వరలక్ష్మి, ప్రమోద్ కుమార్, నాగేశ్వరరావు, బాబురావు, సంజీవరెడ్డి, అధ్యాపకేతర సిబ్బంది రమేష్, బుల్లారావు, సాంబయ్య, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# పారా లీగల్ వాలంటీర్లు తమ కర్తవ్యాన్ని బాధ్యతయుతంగా నిర్వర్తించాలి

### జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి జి. భానుమతి




**కొత్తగూడెం టౌన్,సూర్య (మేజర్ న్యూస్)-** సమాజంలో పారా లీగల్ వాలంటీర్ల బాధ్యత కీలకమని, న్యాయాన్ని మరింత చేరువ చేయడం కోసం తమ వంతు కర్తవ్యాన్ని నిర్వహించాలని జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి జి. భానుమతి పేర్కొన్నారు. గురువారం పారాలీగల్ వాలంటీర్ల రెండు రోజుల శిక్షణ తరగతుల ముగింపు సమావేశంలో న్యాయమూర్తి జి.భానుమతి ముఖ్యఅతిథిగ పాల్గొన్నారు. ఈ సందర్భంగా న్యాయమూర్తి మాట్లాడుతూ కొత్తగూడెం జిల్లా వ్యాప్తంగా ఉన్న వృద్ధాశ్రయం, మానసిక వికాస కేంద్రాలలో క్లినిక్ ను ఏర్పాటు చేసి పారా లీగల్ వాలీంటర్లు అక్కడ సందర్శించి వారికి ఉన్న సమస్యలను తెలుసుకుంటూ సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి సమస్య పరిష్కారం కోసం పాటుపడాలన్నారు. ఏదైనా న్యాయ సంబంధ అంశాలను ఉన్నట్లయితే జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కొత్తగూడెం వారి దృష్టికి తీసుకెళ్లాలని తెలిపారు. కొత్తగూడెం బార్ అసోసియేషన్ అధ్యక్షుడు లక్కినేని సత్యనారాయణ మాట్లాడుతూ ప్రతి పేదవారికి న్యాయం అందలేదని బాధపడకూడదు అని సత్వర న్యాయం కోసం పారా లీగల్ వాలంటీర్స్ ప్రజలకు వారధిగా పని చేయాలని తెలిపారు. ఈ శిక్షణ తరగతులకు వివిధ చట్టాల పట్ల న్యాయ అవగాహన కల్పించిన న్యాయవాదులు చీఫ్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ వి.పురుషోత్తం రావు, డిప్యూటీ కౌన్సిల్ పి నిరంజన్ రావు, న్యాయవాదులు జి. రామచంద్ర రెడ్డి, మరపాక రమేష్ షాజహాన్ పర్వీన్, జి.సునంద, మెండు రాజమల్లు, అసిస్టెంట్ డిఫెన్స్ కౌన్సిల్స్ జి.నాగ స్రవంతి, జ్యోతి విశ్వకర్మ, వర ప్రసాద్,పారా లీగల్ వాలంటీర్లు తదితరులు పాల్గొన్నారు.

## మహిళా టీచర్లకు ఆదర్శప్రాయురాలు ఫాతిమా షేక్



**కొత్తగూడెం అర్బన్,సూర్య (మేజర్ న్యూస్)-** భారత దేశ తొలి ముస్లిం మహిళా టీచర్ గా, సంఘసంస్కర్తగా ఎనలేని సేవలు అందించిన ఫాతిమా షేక్ జీవితం నేటి టీచర్లకు ఆదర్శప్రాయం అని ఇండియన్ స్కౌట్స్ అండ్ గైడ్స్ ఫెలోషిప్(ఎస్ జిఎఫ్ ) తెలంగాణ రాష్ట్ర కోఆర్డినేటర్ మహమ్మద్ ఖాసిం అన్నారు. గురువారం భారతదేశ తొలి ముస్లిం మహిళా టీచర్ ఫాతిమా షేక్ జయంతి కార్యక్రమం సందర్భంగా తెలంగాణ ప్రభుత్వం ఆదేశాల మేరకు కొత్తగూడెం మున్సిపాలిటీ పరిధిలోని సఫాయిబస్తీ ప్రభుత్వ ఉర్దూ స్కూల్ హెచ్.ఎం. రుబినా సుల్తాన కు ఎస్ జిఎఫ్ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ జిఎఫ్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షుడు లోగాని శ్రీనివాస్, మాజీ ఉపసర్పంచ్, వివేకానంద యూత్ అధ్యక్షుడు లగడపాటి రమేష్, ఎస్ జిఎఫ్ ఉమెన్స్ గిల్డ్ ప్రతినిధి ఏం.జ్యోతిరాణి, విజయకుమార్, టీచర్ విజయ లత, విద్యార్థులు, తల్లి దండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## విధ్యే సకల సమస్యలకు పరిష్కారం - షేక్ అబ్దుల్ బాసిత్



**కొత్తగూడెం అర్బన్,సూర్య (మేజర్ న్యూస్) -** విధ్యే సకల సమస్యలకు సరిఅయిన పరిష్కారం అని మోడ్రన్ ఇఖ్రా స్కూల్ కరస్పాండెంట్ షేక్ అబ్దుల్ బాసిత్ అన్నారు. గురువారం భారత దేశ మొదటి ముస్లిం మహిళ ఉపాధ్యాయురాలు ఫాతిమా షేక్ పుట్టిన రోజు సందర్భంగా కొత్త గూడెం మున్సిపాల్టీ 12 వ వార్డు లోని సుభాష్ చంద్రబోస్ నగర్, రామవరం లోని మోడ్రన్ ఇఖ్రా స్కూల్లో ఆడపిల్లల విద్య పై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఒక పురుషుడు విద్యావంతుడు అయితే అది అతని వరకే పరిమితం అని, ఒక మహిళ విద్యావంతురాలు అయితే తరతరాలకు ఉపయోగం కనుక మహిళలు సావిత్రి భాయ్ పూలే, ఫాతిమా షేక్ మార్గంలో నడిచి మహిళలందరిని విద్యావంతులుగా మలచడానికి కృషి చేయాలని కోరారు.ఇస్లాంలో విద్యకు మొదటి ప్రాధాన్యత ఇవ్వడం జరిగింది అని, మానవాళి మార్గదర్శి ఖురాన్ గ్రంథం మొదటి వాక్య అవతరణ “ఇఖ్రా “ అంటే చదువు అనే పధం తో ప్రారంభించిబడిందని, 1450 సంవత్సరాలకు పూర్వమే స్త్రీ పురుషులు ఇరువురు తప్పని సరిగా విద్యను అర్జించాలని ప్రవక్త ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం తెలిపారని అన్నారు.ఈనాడు ఆడపిల్లలు అన్ని రంగాల్లో రాణించడం వెనుక ఉన్న ఆ మహనీయులను స్మరించుకుంటూ గౌరవించాల్సిన అవసరం ఎంతైనా ఉంది అని అన్నారు.ఈ కార్యక్రమంలో ప్రధాన ఉపాధ్యాయురాలు పర్వీన్ సుల్తానా, విజయ లక్ష్మి, సల్మా, అనితా, నుసరత్, లక్ష్మి ప్రసన్న, నీలా, స్వర్ణ లతీఫా, తదితరులు పాల్గొన్నారు.

## అప్రెంటీస్‌లను ఏ ఏరియా వాళ్లని ఆ ఏరియాలో ఇవ్వాలి

### డైరెక్టర్ వెంకటేశ్వర్ రెడ్డి కి మెమొరండం అందజేసిన ఐఎన్టియుసి వైస్ ప్రెసిడెంట్



**కొత్తగూడెం సింగరేణి,సూర్య (మేజర్ న్యూస్)-** సింగరేణి సంస్థ లో అప్రెంటిస్‌లను ఏ ఏరియా వాళ్ళని ఆ ఏరియాలో అప్రెంటిషిప్ ఇవ్వాలని కొత్తగూడెం ఏరియా ఐఎన్టియుసి వైస్ ప్రెసిడెంట్ ఎండి రజాక్ మంగళవారం డైరెక్టర్ వెంకటేశ్వర్ రెడ్డి కి మెమొరండం అందజేసారు.అనంతరం రజాక్ మాట్లాడుతూ సింగరేణి సంస్థలో అప్రెంటిస్ లను 11 ఏరియాలలో తీసుకోవడం జరుగుతుందని, గత ఐదు ఆరు సంవత్సరాల నుండి ఏ ఏరియా వారిని వారి ఏరియాలలోనే తీసుకోవడం జరిగేదన్నారు. కానీ ఇప్పుడు ఎవరి ఏరియాలో వారిని ఇవ్వకుండా ఏరియా మార్చడంతో ఇబ్బంది పడుతున్నారని తెలియజేయడం జరిగిందన్నారు. సింగరేణి కార్మికుల పిల్లలు, సింగరేణి ప్రభావిత గ్రామాలలోని చుట్టు పక్కల వాళ్లు ఉన్నారని ,వారికి వచ్చే వేతనం రూ 8వేలు ఉంటుందని, వారు వసతులు సమకూర్చుకోవడానికి వారికి వచ్చే వేతనం వారికి సరిపోదు కావున అప్రెంటిస్‌లకు ఎవరి ఏరియాలో వారికే అప్రెంషిప్ ఇవ్వాల్సిందిగా సెంట్రల్ వైస్ ప్రెసిడెంట్ త్యాగరాజన్ సూచనతో కార్పొరేట్ వైస్ ప్రెసిడెంట్ పీతంబర్రావు , అభిషేక్, కలవలశ్రీనివాస్, సంజిత్, నక్వి, కృష్ణ ప్రసాద్ ఐఎన్టియుసి నాయకులతో కలిసి డైరెక్టర్ వెంకటేశ్వర్ రెడ్డి కి మెమోరాండం ఇవ్వడం జరిగిందన్నారు.వారు ఈ సమస్యను పరిష్కరిస్తారని తెలియజేశారని తెలిపారు.

## కొత్తగూడెం సొసైటి ద్వారా రూ 3 కొట్ల బోనస్ ను రైతుల ఖాతలో జమ : సొసైటి చైర్మన్ మండె



**చుంచుపల్లి,సూర్య (మేజర్ న్యూస్)-** కొత్తగూడెం సొసైటి ద్వారా ధాన్యం బాపతు బోనస్ సుమారు రూ 3 కొట్ల ను రైతుల ఖాతలో జమ చేసినట్లు సొసైటి చైర్మన్ మండె వీరహనుమంతరావు తెలిపారు. గురువారం మండలపరిధిలోని స్థానిక హౌసింగ్ బోర్డు లోగల కొత్తగూడెం ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం కార్యలయంలో సొసైటి చైర్మన్ మండె అధ్యక్షతన కార్యవర్గ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కొత్తగూడెం సొసైటి ద్వార నాలుగు మండలాలో 12 వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల ద్వార 1120 మంది రైతుల వద్ద నుండి 60,000 క్వింటాళ్ల సన్నరకం ధాన్యం కొనుగోలు చేయటం జరిగిందని తెలిపారు. ఆ ధాన్యానికి సంబంధించి ప్రభుత్వ ప్రకటించిన మద్దతు ధర క్వింటాకు రూ 2320 ల చోప్పున సుమారు రూ 14 కొట్ల ను రైతుల ఖాతలో జమచేయటం జరిగినదని తెలిపారు. అలాగే తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేకంగా సన్నరకం ధాన్యం నకు ఇచ్చే బోనస్ క్వింటాకు రూ 500ల చోప్పున బోనస్ రూ 3 కొట్లను కూడా రైతుల ఖాతలో జమచేయటం జరినదని తెలిపారు. ఈ క్రమంలో రైతులకు బోనస్ ఇస్తున్నందుకు తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రెవంత్ రెడ్డి,ఉపముఖ్యమంత్రిమల్లు భట్టి విక్రమార్క,తెలంగాణ రాష్ట్ర రెవిన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర రావు లకు రైతుల తరుపున, సొసైటి తరుపున ధన్యవాదములు తెలియజేసారు. అలాగే ఇటివల ప్రభుత్వం విడుదల చేసిన రుణ మాఫీ నిధులు కూడా సంఘ రైతుల ఖాతలో జమచేయటం జరిగినదని, ఆ రైతులకు రుణాలు ఇవ్వటం జరుగుతుందని తెలియజేసారు. అనంతరం కొత్తగూడెం సంఘం ను పునర్విభజన చేయుటకు గాను కార్యవర్గం సభ్యులు ఏకగ్రీవంగా తీర్మానము చేసారని తెలిపారు.ఈ కార్యక్రమంలో సొసైటి ఉపాధ్యక్షులు కూచిపూడి జగన్నాధరావు, సొసైటి డైరెక్టర్లు గుగులోతు చందర్, తిట్ల విజయకూమారి, పోటువెంకటేశ్వర రావు, గుగులోతు విజయ, కంటెం సత్యనారాయణ సంఘ సెక్రటరి పండ్ల సారయ్య పాల్గోన్నారు.

## రైతు పండించిన పంటలకు గిట్టుబాటు ధర కల్పించాలి

### రైతు సమస్యలను పరిష్కరించాలి

### నూతన వ్యవసాయక విధానాన్ని కేంద్ర ప్రభుత్వం తక్షణమే విరమించుకోవాలి

### ఏఐయూకేఎస్ డిమాండ్.




**కొత్తగూడెం అర్బన్,సూర్య (మేజర్ న్యూస్) –** అఖిల భారత ఐక్య రైతు సంఘం (ఏఐయూకేఎస్) జాతీయ కమిటీ పిలుపులో భాగంగా గురువారం కలెక్టర్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో అఖిలభారత ఐక్య రైతు సంఘం (ఏఐయూకేఎస్) రాష్ట్ర ఉపాధ్యక్షులు మాజీ ఎమ్మెల్యే గుమ్మడి నరసయ్య సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ జిల్లా కార్యదర్శి ముద్దా బిక్షం లు మాట్లాడుతూ రైతులు కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలు పరిష్కరించాలని ఏఐయుకేఎస్ ఆధ్వర్యంలో డిమాండ్స్ డే నిర్వహించి కలెక్టర్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించినట్లు తెలిపారు. దేశంలో ఉన్న ప్రజలు కార్మికులు రైతులు అన్ని వర్గాల ప్రజలు ప్రజా సమస్యలతో సతమతమవుతున్నారన్నారు. ముఖ్యంగా వ్యవసాయంపై ఆధారపడిన రైతుల పరిస్థితి దీనంగా మారిందని, రైతు పండించిన పంటకు గిట్టుబాటు ధర లేక ఆత్మహత్యలకు పూనుకుంటున్నారని వారన్నారు. మద్దతు ఇవ్వాల్సిన కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రైతులకు పండించిన పంట గిట్టుబాటు ధర ఇవ్వడంలో మోసం చేస్తున్నాయన్నారు.చట్టసభల్లో ఎంఎస్పి చట్టాన్ని తీసుకురావాలని వారు డిమాండ్ చేశారు. వ్యవసాయ రంగంలో సంక్షోభం వలన చాలామంది ఉపాధి కోల్పోయి యువకులు పల్లెలు వదిలి పట్టణాలకు బతుకుదెరువుకై వలస వెళ్తున్నారన్నారు. 4 లక్షల మంది వ్యవసాయం చేసే రైతులు నష్టపోయి ఆత్మహత్యలు చేరుకున్నారని ఆవేదన వ్యక్తం చేసారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో ఇచ్చిన హామీ ప్రకారం రుణమాఫీ రాష్ట్రంలో పూర్తిస్థాయిలో అమలు కాలేదని, ఇంకా 16 లక్షల మంది రైతులకు రూ 2 లక్షల వరకు రుణమాఫీ చేయకుండా పూర్తిస్థాయిలో అమలు అయినట్లుగా ప్రకటించటం సిగ్గుచేటు అని వారన్నారు. కుటుంబానికి రెండు లక్షల వరకు దాటిన పంట రుణం ఉంటే కూడా రెండు లక్షల వరకు రుణమాఫీ చేస్తామని లక్ష వరకు దాటిన పంట రుణాల ఉంటె అమలు చేసినట్లుగా ప్రకటించటడము సరైంది కాదన్నారు. దరఖాస్తుల పేరా రైతులను అయోమయానికి గురి చేయకుండా ఎలాంటి ఆంక్షలు లేకుండా తక్షణమే అమలకు పూలుకోవాలని,2006 అటవీ హక్కుల చట్టంను సమగ్రంగా అమలు చేయాలని ప్రభుత్వాలను డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో సిపిఐ (ఎంఎల్ )మాస్ లైన్. రైతు సంఘం నాయకులు అమర్లపూడి రాము. గోకినపల్లి ప్రభాకర్.కల్లూరి కిషోర్, బానోత్ ధర్మ,బుర్ర వెంకన్న, ఈసం శంకర్, కల్పన. మాచర్ల సత్యం, నూప భాస్కర్ పద్మ, సరోజినీ, వెంకటమ్మ, బి.వెంకన్న, సింగన్న, నగిరి కట్ట నాగేశ్వరరావు, రామారావు, దాసరి సాయి, పాల్గొన్నారు.

## సింగరేణి కాంట్రాక్ట్ కార్మికుల సమస్యలను పరిష్కరించాలి






ఏఐటియుసి ఆధ్వర్యంలో ఏరియా జిఎం ఆఫీస్ వద్ద భారీ ధర్నా

**కొత్తగూడెం సింగరేణి,సూర్య (మేజర్ న్యూస్) –**సింగరేణి కాంట్రాక్ట్ కార్మికులకు జీవో నెంబర్ 22 ప్రకారం వేతనాలను పెంచాలని, ఈఎస్ఐ ను అమలు చేయాలని, సంక్రాంతి పండుగ నేపథ్యంలో తక్షణమే వేతనాలు చెల్లించాలని తదితర సమస్యల పరిష్కారానికై సింగరేణి కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్, ఏఐటియుసి ఆధ్వర్యంలో కొత్తగూడెం ఏరియా జనరల్ మేనేజర్ కార్యాలయం వద్ద రుద్రంపూర్ లో కాంట్రాక్టు కార్మికులు ఏఐటీయూసీ ఆధ్వర్యంలో గురువారం భారీ ధర్నా చేపట్టారు.ఈ సందర్భంగా జియం సాలెం రాజు కి నాయకులు వినతి పత్రం సమర్పించారు. సెంట్రల్ ఆర్గనైజింగ్ సెక్రటరీ జి వీరస్వామి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి కొత్తగూడెం రీజియన్ కార్యదర్శి యర్రగాని కృష్ణయ్య మాట్లాడుతూ సింగరేణి యాజమాన్యం తక్షణమే కాంట్రాక్ట్ కార్మికుల సమస్యలను పరిష్కరించాలని, గతంలో 18 రోజుల సమ్మె సందర్భంగా అయిన ఒప్పందంలోని పెండింగ్ అంశాలను అమలు చేయాలని,ఆరు నెలల ఈపీఎఫ్ డబ్బులను తక్షణమే చెల్లించి అందరికీ ఈపీఎఫ్ కార్డులు ఇవ్వాలని, సీఎంపిఎఫ్ పాస్బుక్కులను ఇవ్వాలని డిమాండ్ చేశారు. వేతనాలను ప్రతినెల సకాలంలో చెల్లించాలని కోరారు.ప్రభుత్వం హామీ ఇచ్చిన ప్రకారం వేతనాలను పెంచాలని డిమాండ్ చేశారు. భవిష్యత్తులో ఏఐటియుసి అన్ని విభాగాల కాంట్రాల కార్మికుల సమస్యల పరిష్కారానికై పోరాటాలను చేపడుతుందని, అందుకు కాంట్రాక్ట్ కార్మికులు సిద్ధంగా ఉండాలని పిలుపునిచ్చారు.ఈ ధర్నాలో కాంట్రాక్టు కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేశారు.ఈ కార్యక్రమంలో సెంట్రల్ ఆర్గనైజింగ్ కార్యదర్శి జి .వీరస్వామి కేజీఎం ఏరియా బ్రాంచ్ కార్యదర్శి. మల్లికార్జున్ కే జి ఎం ఏరియా బ్రాంచ్ వైస్ ప్రెసిడెంట్ కత్తర్ల రాములు, అసిస్టెంట్ బ్రాంచ్ కార్యదర్శి గట్టయ్య, సత్తుపల్లి బ్రాంచ్ కార్యదర్శి ఎస్ సుధాకర్, బ్రాంచ్ ఆఫీస్ బేరర్ సంద బోయిన శ్రీనివాస్, బ్రాంచ్ కార్యవర్గ సభ్యులు బండారి మల్లయ్య, వీకే వర్క్ షాప్ ఫిట్ కార్యదర్శి ఎం మధు కృష్ణ, ఏరియా స్టోర్స్ ఫిట్ కార్యదర్శి శ్రీనివాస్, గౌరీ వరప్రసాద్, రాజేందర్, పాల్గొన్నారు.

# సిఎంపిఎఫ్ పెన్షన్ ఫండ్ దీర్ఘకాలంగా కొనసాగించడానికి బిఎంఎస్ కృషి :పి. మాధవ నాయక్



**కొత్తగూడెం సింగరేణి,సూర్య (మేజర్ న్యూస్) –** సిఎంపిఎఫ్ పెన్షన్ ఫండ్ దీర్ఘకాలంగా కొనసాగించడానికి బిఎంఎస్ కృషి చేస్తుందని ఏబికేఎంఎస్ జాతీయ కార్యదర్శి, బిఎంఎస్ జెబిసిసిఐ మెంబెర్ పి. మాధవ నాయక్ గురువారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ సందర్భంగా అయన మాట్లాడారు. సిఎంపిఎఫ్ సుస్థిరత్వాన్ని అందించేందుకు చేస్తున్న కృషిలో భాగంగా ఈనెల 8వ తేదీన న్యూఢిల్లీ లోని కోల్ భవన్ లో సిఎంపిఎఫ్ ట్రస్ట్ బోర్డు సమావేశం జరిగిందని తెలిపారు. ఈ సమావేశంలో ముందుగా బిఎంఎస్ ప్రతినిది ఆశిష్ మూర్తి పాల్గొన్ని కే.లక్ష్మారెడ్డి ఆదేశాల మేరకు పెన్షన్ ఫండ్‌లో సుస్థిరత్వాన్ని అందించడానికి తగిన ఆధారాలతో సమీక్ష నివేదిక కోరారని తెలిపారు. చాలా కాలంగా పెన్షన్ నిధిపై శ్రద్ధ చూపకపోవడం వల్ల త్వరలో పెన్షన్ కొనసాగింపులో కొరత ఏర్పడే అవకాశాలు ఉన్నాయని సిఎంపిఎఫ్ సంస్థ యాక్చువరీ కె ఎ పండిట్ నివేదిక ద్వారా తెలిపారని వివరించారు. దానికి ఆశిష్ మూర్తి ప్రతిస్పందిస్తూ సిఎంపిఎఫ్ సంస్థ , ఈ పి ఎఫ్ ఓ అర్గనైజేషన్ రెండు సంస్థల యాక్చురీ కే ఏ పండిట్ ఉన్నారని, అందువల్ల, పింఛను నిధిలో స్థిరత్వాన్ని అందించే చర్యలను సూచించాలని పండిట్ ని బిఎంఎస్ ప్రతినిధి ఆశిష్ మూర్తి కోరినట్లు తెలిపారు. ఒకే వ్యక్తి రెండు యాక్చువరీ అనగా సిఎంపిఎఫ్ సంస్థ , ఈ పి ఎఫ్ ఓ అర్గనైజేషన్ సంస్థల ఆదాయ వ్యయాలను పరిశీలిస్తున్నప్పుడు, ఈపీఎఫ్ఓతో పోలిస్తే సిఎంపిఎఫ్ నిధులు క్షీణించడానికి కారణం ఏమిటి అనే ప్రశ్నలు కూడా లేవనెత్తారన్నారు. అంతేకాదు విషయాన్ని క్షుణ్ణంగా పరిశోధించి, వీలైనంత త్వరగా పటిష్టమైన చర్యలు తీసుకోవాలని, తద్వారా పదవీ విరమణ చేస్తున్న ఉద్యోగులు భవిష్యత్తులో ఎలాంటి ఆర్థిక ఇబ్బందులు లేకుండా సజావుగా పెన్షన్ పొందేలా చూడాలని పేర్కొన్నట్లు తెలిపారు.

### సమావేశంలో వాస్తవ విషయాలకు భిన్నంగా సిఐటియు నాయకుడు తప్పుడు ప్రచారం

సిఐటియూ నాయకుడు కోడి గుడ్డుకు – బోడిగుందుకు ముడి పేట్టినట్లు బిఎంఎస్ ప్రతినిధి కే . లక్ష్మారెడ్డి జాతీయ బిఎంఎస్ నాయకులు, సిఐఎల్ డైరెక్టర్ వినయ్ రంజన్ హాజరు కాలేదని ప్రచారం చేయడం అవగాహనరాహిత్యమని వ్యాక్తనించారు. సిఎంపిఎఫ్ ట్రస్ట్ బోర్డు బిఎంఎస్ ప్రథమ స్థానం లో ఉండగా సిఐటియూ ది చివరి స్థానం. పెన్షన్ నిధిని పటిష్టం పరిచేయందుకు జూన్‌లో ఉన్నత స్థాయి కమిటీని ఏర్పాటు చేసిన విషయం విదితమే. ఆ కమిటీలో బీఎంఎస్, హెచ్ఎంఎస్,ఏఐటీయూసీ ప్రతినిధులను సిఐటియు నాయకుడు డిడి రామానందన్ అభ్యర్థన మేరకు కమిటీలో చేర్చారనే పచ్చి బద్ధపు ప్రచారం నిర్లజ్జగా చేయడం సిఐటియూ కె చెల్లిందన్నారు.ఇదిలాఉండగా ... గత దశాబ్దాలపైగా సీఎంపిఎఫ్ ట్రస్టీ బోర్డు సభ్యులుగా కొనసాగుతున్న కార్మిక నాయకులు నిమ్మకు నిర్రెత్తినట్లు బాధ్యతారహితంగా కొనసాగుతూ నేడు సీఎంపిఎఫ్ లో అనేక అవకతవకలు, కుంభకోణాలు, పెన్షన్ కొనసాగించలేని స్థితిలో ఉండడానికి కారకులైయ్యారని అన్నట్లు తెలిపారు. బిఎంఎస్ రాజకీయాలు అతీతంగా, నిస్వార్ధంగా పోరాటం చేస్తున్న బిఎంఎస్ నాయకులపై బురదజల్లడం విచారకారమన్నారు. లక్ష్మారెడ్డి సీఎంపిఎఫ్ ట్రస్ట్ బోర్డ్ సభ్యులైన తరువాత కాగ్ నివేదికను సమీక్ష చేసి సీఎంపిఎఫ్ లో జరుగుతున్న కుంభకోణాలను, అవకతవకలను బయటపెట్టి సంస్థను సంస్కరించే పని చేస్తున్నట్లు తెలిపారని వివరించారు.

# సింగరేణి స్కూళ్లను అత్యాధునిక ప్రమాణాలతో నడపాలి– ఏఐటీయూసీ



**కొత్తగూడెం సింగరేణి,సూర్య (మేజర్ న్యూస్) –** సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్(ఏఐటీయూసీ) సెంట్రల్ సెక్రటరీ వంగ వెంకట్ , కార్పొరేట్ బ్రాంచ్ సెక్రటరీ యస్ వి రమణ మూర్తి గురువారం సింగరేణి ఎడ్యుకేషన్ సెక్రటరీ గుండ శ్రీనివాస్ తో కలసి కొత్తగూడెం లోని సింగరేణి హై స్కూల్ ని సందర్శించి విద్యార్థులతో ముచ్చటించడం జరిగింది. శ్రీనివాస్ పదవి చేపట్టినప్పుడి నుండి తన వంతుగా సింగరేణి స్కూళ్ల అభివృద్ధికి చేస్తున్న కృషి గురించి అధ్యాపకులను అడిగి తెలుసుకోవడం జరిగింది. గతం లో కన్నా సింగరేణి హై స్కూల్ లో మెరుగైన సౌకర్యాలను గుర్తించడం జరిగింది. సింగరేణి యాజమాన్యం అమలు చేయబోతున్న సి బి యస్ సి పాఠశాల పురోగతి గురించి శ్రీనివాస్ ని అడుగగా ఈ అకాడమిక్ సం. లో గోదావరి ఖని లో ప్రవేశపెట్టడానికి అన్ని చర్యలు తీసుకున్నట్టుగా తెలిపారు. సత్తుపల్లి లో పని చేస్తున్న కార్మికుల పిల్లల విద్యావసరాల నిమిత్తం అక్కడ ఒక హై స్కూల్ని ఏర్పాటుకు సూచన చేయడం జరిగింది, దాని గురించి తమ యూనియన్ ద్వారా యాజమాన్యాన్ని కోరతామని తెలపడం జరిగింది. సింగరేణి కార్మికుల పిల్లలు ప్రైవేట్ స్కూల్స్ ని కాలేజీలని ఆకర్షించకుండా సింగరేణి స్కూళ్లలో కాలేజీల్లో చేరేవిధంగా తీర్చిదిద్దాలని ఆయన్ని కోరడం జరిగింది. ఈ స్కూల్ లో పిల్లల భోజనశాలను, స్కూల్ లో గార్డెన్ ని అభివృద్ధి చేయాలని, ఇంకా సిబ్బందిని పెంచి రోజు చెత్తను మురికి కాలువలను శుభ్రం చేయించాలని శ్రీనివాస్ ని కోరడం జరిగింది.

# ముగ్గుల పోటీ సంస్కృతి సాంప్రదాయానికి ప్రతీక




### మహిళల్లో ఉన్న సృజనాత్మకతను వెలికి తీసేది ముగ్గుల పోటీలే!

### జిల్లా ప్రధాన న్యాయమూర్తి పాటిల్ వసంత్

**కొత్తగూడెం టౌన్,సూర్య (మేజర్ న్యూస్)** బీసంక్రాంతి పర్వదినాన్ని పురస్కరించుకొని కొత్తగూడెం బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జరిగిన ముగ్గుల పోటీలకి ముఖ్య అతిథిగా విచ్చేసిన భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రధాన న్యాయమూర్తి ఒక ఫోటో వసంత్ మాట్లాడుతూ భారతదేశ సంస్కృతి సాంప్రదాయాన్ని ప్రతిబింబజేసేది ముగ్గు లేదని మహిళల్లో దాగివున్న సృజనాత్మక శక్తి ముగ్గుల పోటీల ద్వారా వ్యక్తం అవుతాయని అన్నారు. గురువారం కోర్టు ప్రాంగణంలో జరిగిన ముగ్గుల పోటీల్లో ముఖ్య అతిథిగా పాల్గొన్న జిల్లా ప్రధాన న్యాయమూర్తి పాటిల్ వసంత్ మాట్లాడుతూ పొద్దుపొద్దున్నే మహిళలు వాకిలి వుడ్చి ,కలాపు చల్లి, ముగ్గులు వేసి ఆ గృహాన్ని సుందరంగా తీర్చిదిద్దారని అది వారికి వ్యాయామంగా ఉపయోగపడతాయని అన్నారు. గడపలకు పసుపు కుంకుమలతో అలంకరించడం వల్ల ఇంట్లో క్రిమి కీటకాలు రాకుండా ఆ గృహానికి రక్షణ కల్పించబడతాయని అన్నారు. సంక్రాంతి పర్వదినాన రైతుల పంటలు ఇంటికి చేరుకొని ఉంటాయని ,సంక్రాంతి పర్వదినాన ఇంటి ముందు రంగురంగుల ముగ్గులతో అలంకరణ చేసి ఇంట్లో పాలు పొంగించి తీపి వంటకాలు చేసి బంధుమిత్రులతో ఆనందోత్సవాలతో సంక్రాంతి పర్వదినాన్ని మూడు రోజులు జరుపుకుంటారని అని అన్నారు. అనంతరం జిల్లా న్యాయ సేవాధికారి భానుమతి గారు మాట్లాడుతూ ముగ్గులు శాస్త్రీయ దృక్పథాన్ని తెలుపుతాయని 9, ఏడు, చుక్కల ముగ్గులు నవగ్రహాలు సంకేతాన్ని తెలుపుతాయని అన్నారు. అనంతరం ముగ్గుల పోటీల్లో విజేతలుగా నిలిచిన వారి పేర్లను వెల్లడించారు. బార్ అసోసియేషన్ అధ్యక్షులు లక్కినేని సత్యనారాయణ అధ్యక్షతన క్రీడలు సాంస్కృతిక విభాగం కార్యదర్శి ధూళిపాల రవికుమార్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో సబ్ జడ్జి బి రామారావు ఒకటవ రెండవ అదనపు న్యాయమూర్తులు సాయి శ్రీ, ఏ సూచరిత, భారతదేశం ఉపాధ్యక్షులు తోట మల్లేశ్వరరావు

# ఇరుముడి కార్యక్రమంలో పాల్గొన్న టీపీసీసీ సభ్యులు నాగా సీతారాములు



**సుజాతనగర్,సూర్య(మేజర్ న్యూస్)–** మండలం,సింగభూపాలం సీతారామచంద్ర స్వామి ఆలయంలో ఇరుముడి కార్యక్రమాన్ని చెవుల. నర్సింహరావు గురుస్వామి ఆధ్వర్యంలో నిర్వహించారు. టీపీసీసీ సభ్యులు నాగా సీతారాములు అయ్యప్ప స్వాములతో కలిసి పూజలో పాల్గొన్నారు. అనంతరం దేవాలయంలో స్వామి వారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు జరిపారు. స్వామివారి అన్న ప్రసాదాలను స్వీకరించారు.

